ఆదివారం
నవ సాహిత్యంపై వెలుగు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

3-7-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 154 పేజీలు: 12 వెల: 6.50


ముంబయి అల్లర్ల నిందితుడు 31 యేళ్ల తర్వాత చిక్కాడు.. 5లో

కేజ్రీవాల్ అరెస్టుపై సిబిఐకి ఢిల్లీ హైకోర్టు నోటీసులు



## యుపిలో పెను విషాదం
# ప్రాణాలు తీసిన తొక్కిసలాట

### 120 మంది దుర్మరణం

మృతులలో ఎక్కువమంది పిల్లలు, మహిళలే

మరో 150 మందికి తీవ్రగాయాలు

హాత్రాస్ పట్టణంలో 'సత్సంగ్' జరుగుతుండగా ఘటన

మృతుల కుటుంబాలకు రూ.2లక్షలు ఎక్స్‌గ్రేషియా

**లక్నో,జులై 2:** ఒక మతపరమైన కార్యక్రమంలో ఏర్పడిన తొక్కిసలాటలో 120 మంది చనిపోయారు. వారిలో ముగ్గురు చిన్నారులు, మహిళలు కూడా ఉన్నారు. యుపిలోని హాత్రాస్‌లో మంగళవారం జరిగిన ఈ ఘటన ఆప్రాంతంలో అందరినీ కలవరపాడుకు గురిచేసింది. ఈ తొక్కిసలాట ఒక సత్సంగ్ కార్యక్రమంలో జరిగింది. కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌కు చేరిన మృతదేహాలను చూస్తే అందరినీ గగుర్పాటుకు గురిచేసింది. ఇప్పటివరకూ 107మృతదేహాలను స్వాధీనంచేసుకున్నామని, 25 మంది వీరిలో మహిళలున్నారని, ఇద్దరు పురుషులున్నట్లు తెలిపారు.మరికొంత మంది >>2



మంగళవారం హాత్రాస్‌లో జరిగిన తొక్కిసలాటలో క్షతగాత్రులు



సోమవారం లోక్‌సభలో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

## ఎన్నిసార్లు ఓడినా..
# మార్పు రాదా?

విపక్షాలపై లోక్‌సభలో చురకలు వేసిన ప్రధాని మోడీ

99 సీట్లకే కాంగ్రెస్ స్వీట్లు పంచుకోవడమా?

ఆ పార్టీ ఓ పరాన్నజీవి

హిందువులపై రాహుల్ వ్యాఖ్యలను ప్రజలు క్షమించరు

తుప్పుపట్టిన చట్టాలను రద్దు చేశాం

వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో ప్రధాని

**న్యూఢిల్లీ,జులై 2:** లోక్‌సభ ఎన్నికల్లో దేశప్రజలు ఎంతో పరిపక్వతతో తీర్పు చెప్పారని ప్రధాని మోడీ అన్నారు. వరుసగా మూడోసారి అధికారం లోకి రావడంతో కొందరు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారని కాంగ్రెస్‌పార్టీకి చురకలు వేసారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే >>2

'నీట్' లీకేజీపై కఠిన చర్యలు: ప్రధాని 2లో

# త్వరలో కొత్త ఇసుక పాలసీ

రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు

ప్రజాసమస్యల పరిష్కారంలో అలసత్వం రానివ్వొద్దు

ధరల నియంత్రణకు కఠిన చర్యలు

సమీక్షా సమావేశంలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,జులై2,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో ఉన్నారని, ఇందుకు గత ప్రభుత్వ విధానాలు నిదర్శనమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.వాటి పరిష్కారానికి సత్వరచర్యలు తీసుకోవాలన్నారు. భవన నిర్మాణ రంగానికి ఊతం ఇచ్చే విధంగా, ప్రజలపై భారం పడకుండా నూతన ఇసుక విధానం అమలు చేస్తామన్నారు.గ్రామీణ రహదారి వ్యవస్థతో సహా రాష్ట్రంలోని అధ్వాన్నంగా ఉన్న రోడ్లలన్నింటికి యుద్ధప్రతిపాదికన మరమ్మత్తులు చేస్తామన్నారు.నిత్యావసర వస్తువలు ధరలను తగ్గించేందుకు ప్రణాళికయుతంగా చర్యలు తీసుకుంటామన్నారు.మంగళవారం రాష్ట్రంలో ఇసుక లభ్యత, నూతన ఇసుక పాలసీ, దెబ్బతిన్న రోడ్లు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై తన ఛాంబర్‌లో సీఎం చంద్రబాబునాయుడు సమీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా సమీక్షా సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారదిశలో మనం తీసుకునే చర్యలకు సంబంధించి ఒక ప్రణాళిక,క్రమ విధానం ఉండాలన్నారు.రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలన్నారు.సమస్యల తీవ్రత దృష్ట్యా తక్షణమే ఎలాంటి చర్యలు తీసుకోవాలి,. దీర్ఘకాలికంగా ఎటువంటి ప్రణాళికలు అమలు చేయాలనే విషయంపై నిర్దిష్టమైన విధానాలతో అధికారులు పనిచేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఇసుక లభ్యత,నూతన పాలసీపై చంద్రబాబు తొలుత సమీక్షిస్తూ రాష్ట్రంలో 2014 నుంచి 2019 వరకు ఇసుక సరఫరాలో అమలు చేసిన పాలసీలను ,ఆ తరువాత వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం తెచ్చిన విధానాలను అధికారులు వివరించారు.2016లో తెచ్చిన ఉచిత ఇసుక పాలసీ వల్ల వచ్చిన ఫలితాలు, తరువాత వచ్చిన ప్రభుత్వం అనుసరించి ఇసుక విధానం వల్ల జరిగిన నష్టాన్ని సీఎం దృష్టికి తీసుకుని వచ్చారు.గత ప్రభుత్వ విధానాలతో ఇసుక కొరత, ధరల భారంతో నిర్మాణ రంగం సంక్షోభాన్ని ఎదుర్కొందన్నారు. ఇసుక క్వారీల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం, ప్రైవేటు వ్యక్తులు ఏజెన్సీలకుఇసుక క్వారీలను అప్పగించడంతో సరఫరా,అమ్మకాల్లో ఇబ్బందులు వచ్చాయని అధికారులు సీఎం చంద్ర బాబుకు వివరించారరు,సీసీ కెమెరాలు,జీపీఎస్ ట్రాకింగ్, ఆన్‌లైన్ విధానం సరిగ్గా లేకపోవడం వల్ల అక్రమాలు జరిగాయని అధికారులు తెలిపారు. వారిని నుంచి సమాచారాన్ని తెలుసు కున్న ముఖ్యమంత్రి మాట్లాడుతూ తక్షణం నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుకను అందుబాటులోకి తీసుకుని రావడానికిఇ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాష్ట్రంలో నిర్మాణాలకు ఇసుక కొరత లేకుండా చూడాలన్నారు. ప్రస్తుతం స్టాక్ పాయింట్‌ల్లో అందుబాటులో ఉన్న ఇసుకను సరఫరా చేసేందుకు ఉన్న వెసులుబాటును చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.ఇసుక కొరత సమస్యను తీర్చడం,ధరలను నియంత్రించడంపై దృష్టి పెట్టాలన్నారు. ప్రజలకు ఇబ్బంది లేని విధంగా నూతన ఇసుక పాలసీని రూపొందించాలన్నారు. దీని కోసం సమగ్ర సమాచారం, ఆలోచనలతో రావాలని అధికారులను సీఎం ఆదేశించారు.కూటమి ప్రభుత్వంలో ఇసుక విషయంలో ఎటువంటి అక్రమాలు, అవినీతికి అవకాశంలేని, ప్రజలకు ఇబ్బందులు కలిగించని >>2

# ఆగస్టు 5 నుంచి టెట్ పరీక్షలు

**విజయవాడ,జులై2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో టెట్ నోటిఫికేషన్ విడుదలయింది.ఉపాధ్యాయ అర్హత పరీక్షను ఆగస్టు 5నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ నోటిఫికేషన్‌తో పాటు తాజాగా ప్రభుత్వం నిర్వహించే మెగా డీఎస్సీ విడుదలవుతుందని భావించారు.అయితే టెట్ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం గతరాత్రి బాగా పొద్దు పోయిన తరువాత నేరుగా వెబ్‌సైట్‌లోకి అందుబాటులోకి తీసుకుని వచ్చింది పేపర్-1ఏ ఎస్జీటీ టీచర్లకు,పేపర్-1బీ ప్రత్యేక విద్య ఎస్జీటీ టీచర్లకు నిర్వహించనున్నారు. పేపర్-2ఏ స్కూల్ అసిస్టెంట్లకు, పేపర్-2బీ ప్రత్యేక విద్య స్కూల్ అసిస్టెంట్లకు నిర్వహిస్తారు. ట్రైన్ గ్రాడ్యుయేట్, పోస్టుగ్రాడ్యుయేట్ టీచర్లకు ప్రత్యేకంగా ఆంగ్ల భాష నైపుణ్య పరీక్ష ఉంటుంది. సిలబస్, పరీక్ష విధానం తదితర వివరాలను నోటిఫికేషన్‌లో పేర్కొంది. టెట్ దరఖాస్తు రుసుమును ఈ నెల 3 నుంచి 16 వరకు, దరఖాస్తుల సమర్పణకు 4నుంచి 17వరకు అవకాశం కల్పించారు. ఆన్‌లైన్ నమూనా పరీక్షలకు 16 నుంచి >>2

## జైల్లోనే డి.అడిక్షన్ సెంటర్ పెట్టే యోచన

విశాఖ సెంట్రల్ జైలును సందర్శించిన హోంమంత్రి అనిత

**విశాఖ క్రైమ్-ప్రభాతవార్త:** ఐదేళ్ళలో వైసిపి పాలనలో వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టించారని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత గత ప్రభుత్వ పాలకులపై మండిపడ్డారు. ఈ మేరకు ఆమె మంగళవారం మధ్యాహ్నం విశాఖ సెంట్రల్ జైల్‌ను సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విశాఖ సెంట్రల్ జైల్లో సిబ్బందికి ఖైదీలకు కనీస వసతులు లేవని, పట్టుమని 12 ఏళ్ళు నిండని చిన్నారులు గంజాయికేసులో ఖైదీలుగా జైలులో ఉన్నారని తెలిపారు. చిన్నారులు రూ.5-10 వేలకు గంజాయి అమ్ముతూ గంజాయి కేసుల్లో ఇరుక్కుని జైల్లో మగ్గుతున్నారన్నారు. అసలు దొంగలు బయట దర్జాగా తిరుగుతున్నారని, అమాయకులు లోపల జైల్లో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. గంజాయి కేసుల్లో అసలైన దోషులకు శిక్ష తప్పదని పూర్తిస్థాయి విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు పనిచేయడానికి సరైన వసతులు లేవని, మహిళ పోలీసులు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. పోలీస్ క్వార్టర్స్ శిథిలావస్తలో ఉనా న్నయన్నారు. పోలీస్ వెహికల్ ముందు వెళ్తుంటే వెనుక ఉన్న వారు ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. సెంట్రల్ జైల్లో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కేంద్ర కారాగారం 800 మంది కెపాసిటి ఉంటే 3 రెట్లు అధికంగా ఖైదీలు ఉన్నారని తెలిపారు. పెరిగిన నేరాలను బట్టి 2500 మంది ఖైదీలు జైలులో ఉన్నారన్నారు. ఇందులో 1200 మంది గంజాయి ఖైదీలు ఉన్నారని చెప్పారు. జైలు లోపల హృదయ విదారకరం దృశ్యాలు చూసి చలించిపోయానని తెలిపారు. త్వరలో సెంట్రల్ జైల్లో గంజాయి డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ఆమెప్రకటించారు.దీనిపై ఉన్నతాధికారు >>2

# రండి..మాట్లాడుకుందాం

సిఎం చంద్రబాబుకు ప్రత్యుత్తరమిచ్చిన తెలంగాణ సిఎం రేవంత్

6న సాయంత్రం ప్రజాభవన్‌లో భేటీ

చర్చల ప్రతిపాదనను స్వాగతిస్తున్నట్లు వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై2:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లేఖకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రత్యుత్తరం రాశారు. ఈ మేరకు సిఎం రేవంత్ చంద్రబాబుకు మంగళవారం సాయంత్రం రిటర్న్ లేఖ రాశారు. ఏపి సిఎం చంద్రబాబునాయుడు చర్చల ప్రతిపాదనను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. పదేండ్లుగా అపరిష్కృతంగా ఉన్న రాష్ట్ర విభజన అంశాలపై ముఖాముఖీ చర్చిద్దామన్న చంద్రబాబు అభిప్రాయంతో ఏకీభవిస్తున్నానని, ఈమేరకు ఈనెల 6వ తేదీన సాయంత్రం హైదరాబాద్‌లోని మహాత్మాజ్యోతి రావు పూలే ప్రజా భవన్ వేదికగా కలిసి చర్చిద్దామని పేర్కొన్నారు. మీరు పంపిన లేఖ అందింది, దానిని చదివాను, భేటీకి ఆహ్వానిస్తున్నానని రేవంత్ లేఖలో పేర్కొన్నారు. 'విభజన అంశాలపై చర్చల ప్రతిపాదనలకు మీరు చేసిన అభిప్రాయాలతో పూర్తిగా ఏకీభవిస్తున్నా... పెండింగ్‌లోని విభజన సమస్యలను పరిష్కరించుకుందాం. రాష్ట్ర ప్రభుత్వం... తెలంగాణ ప్రజల తరఫున మిమ్మల్నీ (చంద్రబాబు)ను చర్చలకు ఆహ్వానిస్తున్నాం. తెలుగు రాష్ట్రాల పరస్పర సహకారానికి ముఖాముఖీ చర్చలు అవసరం. >>2



ఏపీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కూటమికి శుభాకాంక్షలు' అని రేవంత్‌రెడ్డి లేఖలో పేర్కొన్నారు. కాగా, విభజన అంశాలపై ముఖాముఖి సమావేశమై చర్చిద్దామని సిఎం చంద్రబాబు సోమవారం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన విషయం తెలిసిందే. సోమవారం చంద్రబాబు లేఖకు రేవంత్ రేవంత్ రిప్లై ఇచ్చారు. భేటీకి రేవంత్ చర్చలే పరస్పర సహకారానికి గట్టి పునాది వేస్తాయి. స్వతంత్ర భారతంలో నాలుగోసారి సిఎం గా ప్రమాణ స్వీకారం చేసిన అతికొద్ది మందిలో మీరు ఉన్నారని అంటూ చంద్రబాబు నాయుడును సిఎం రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. సానుకూలంగా స్పందించడంతో... ఈనెల 6న రెండు తెలుగు రాష్ట్రాల సిఎంలు సమావేశం కాబోతున్నారు. రేవంత్,చంద్రబాబు భేటీపై రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

## నేడు హస్తినకు సిఎం చంద్రబాబు

రేపు ప్రధాని మోడీతో భేటీ

**విజయవాడ,జులై2,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి సంబంధించిన ప్రతిపాదనలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 3వ తేదీ బుధవారం సాయంత్రం ఢిల్లీ వెళ్తున్నారు.ఈ నెల 4వ తేదీన ఆయన ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో బేటీ కానున్నారు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత చంద్రబాబు తొలిసారి చేపట్టే ఢిల్లీ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రధాని మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులుతో చర్చలు జరపనున్నట్లు సమాచారం. విభజన హామీల అమలుపైనా చర్చించే అవకాశముంది. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు, తదితర అంశాలపై కేంద్రంలోని ఎన్డీయే నేతలతో చంద్రబాబు చర్చిస్తారని సమాచారం.గత అయిదేళ్ళలో పెండింగ్‌లోఉన్న ప్రాజె >>2

## భారీగా ఐఎఎస్‌ల బదలీలు

**విజయవాడ.జులై2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ సేవల పరిధిలో ఉన్న పలువురు ఐఎఎస్ అధికారులు భారీగా బదిలీ అయ్యారు. వారందరిని ఆయా జిల్లాలకు కలెక్టర్లుగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసారు.శ్రీకాకుళం జిల్లా కలెక్టరుగా స్వప్నిల్ దినకర్‌ను, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌గా శ్యామ్ ప్రసాద్,అనకాపల్లి జిల్లా కలెక్టరుగా కె.విజయ, అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరుగా రావిరాల మహేశ్ కుమార్, కడప జిల్లా కలెక్టరుగా లోతేటి శివశంకర్,పల్నాడు జిల్లా కలెక్టరుగా అరుణ్ బాబును,నెల్లూరుజిల్లా కలెక్టరుగా ఓ. ఆనందను, తిరుపతి జిల్లా కలెక్టర్‌గా డి.వెంకటేశ్వర్, అన్నమయ్యజిల్లా కలెక్టరుగా చామకూరి శ్రీధర్, సత్యసాయి జిల్లా >>2

## విమర్శకు తావులేని
# మెగా డిఎస్సీ: మంత్రి లోకేష్

**అమరావతి, జులై 2, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 'కూటమి' ప్రభుత్వం ఏర్పాటయ్యాక అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా డిఎస్సీని ఎలాంటి విమర్శలకు తానీయకుండా పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. టెట్, మెగా డిఎస్సీ నిర్వహణపై పాఠశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ మంగళవారం రాత్రి సమీక్ష నిర్వహించారు. టెట్ నోటిఫికేషన్ విడుదల, మెగా డిఎస్సీ నేపథ్యంలో అధికారులతో పలు అంశాలపై మంత్రి చర్చించారు. టెట్, మెగాడిఎస్సీ మధ్య ఎక్కువ సమయం ఉండాలని అభ్యర్థుల నుంచి వినతులు వస్తున్నాయని అన్నారు. డిఎస్సీ ఎపుడు నిర్వహించాలనే అంశంపై అభ్యర్థులు, విద్యార్థి,యువజన సంఘాల నుంచి అభిప్రాయ సేకరణ చేయాలని సూచించారు. సిలబస్ విషయంలో సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారంపై మంత్రి ఆరా తీవారు. సిలబస్‌లో ఎలాంటి మార్పులు చేయలేదని, ఫిబ్రవరి 2024లో ఏ సిలబస్ అయితే టెట్ నిర్వహించామో అదే సిలబస్‌తో జూలై 2024లో పరీక్ష నిర్వహించబోతున్నామని అధికారులు మంత్రి లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. సిలబస్ వివరాలను ఎపిటెట్.ఎపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ అందుబాటులో ఉంచామని సిలబస్‌లో ఎలాంటి మార్పులు చేయలేదని పాత సిలబస్‌తో టెట్ నిర్వహణ అంటూ సోషల్‌మీడియాలోన జరుగుతున్న ప్రచారంలో నిజంలేదని అధికారులు తెలిపారు. మెగా డిఎస్సీలో కొన్నిజిల్లాలకుపలు విభాగాల్లో >>2

# భారీ ఎన్‌కౌంటర్

## అబూజ్‌మడ్‌లో 11 మంది మావోయిస్టుల కాల్చివేత

ఉద్ధృతంగా సాగుతున్న కూంబింగ్

**చర్ల, ప్రభాతవార్త :** మావోయిస్టుల కంచుకోటకు బీటలు వాలుతున్నాయి. శత్రు దుర్భేధ్యమైన అబూజ్‌మడ్ ప్రాంతంలో అన్నలను ధీటుగా ఎదుర్కొంటూ భద్రతా బలగాలు దూసుకుపోతున్నాయి. ఈ క్రమంలో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. ఆకురాలే కాలం అన్నలకు కష్టకాలం అని ఇన్నాళ్ళు భావించారు. ఛత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో విస్తారంగా వర్షాలు పడి దండకారణ్యంలో కాలుపెట్టడానికి వీలులేని క్రమంలో మావోలపై పోలీసులు పైచేయ్యి సాధిస్తున్నారనే విషయం స్పష్టమవుతుంది. తాజా ఎన్‌కౌంటర్ బట్టి చూస్తే ఛత్తీస్ >>2

3-7pg2exHMNWJQE.qxd:3-7pg2exHMNWJQE.qxd 1/1/02 6:24 AM Page 1





మంగళవారం పలు శాఖలపై మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించిన సిఎం చంద్రబాబు

# త్వరలో కొత్త ఇసుక పాలసీ

>> పాలసీని తీసుకొస్తామన్నారు. రాష్ట్రంలో రహదా రుల దుస్థితిపై సీఎం చంద్రబాబు మలి సమీక్షను నిర్వహిస్తూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే రోడ్లు దారుణంగా దెబ్బతిన్నా యన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లను బాగుచే యడం ఒక విధానం, అయితే తక్షణం ప్రజల కష్టాలు తీర్చేందుకు రహదారులపై గుంతలు పూడ్చడం,వెంటనే మరమ్మత్తులు చేయాల్సిన రోడ్లపై దృష్టి పెట్టాలన్నారు.ఎన్ని కిలో మీటర్ల మేర రోడ్లు,ఏ మేర దెబ్బతిన్నాయి అనే విషయంలో సత్వరమే నివేదికలు సిద్ధం చేయా లన్నారు. రోడ్ల మరమ్మత్తులకు సంబంధించి సాంకేతికంగా అందుబాటులోకి ఆర్థిక సమస్యలు ఉన్నా, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రోడ్ల మరమ్మత్తులకు ప్రాధాన్యం ఇస్తామని సీఎం చంద్రబాబు తెలి పారు.నిత్యవసర సరుకుల భారం తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు రాష్ట్రంలో ప్రస్తుతం నిత్యావసర సరుకు ధరలపై వ్యవసాయ శాఖ,,మార్కెటింగ్ శాఖ,సివిల్ సప్లయి శాఖ అధికారులు,మంత్రులు సమీక్ష చేసారు. బియ్యం, కందిపప్పు, టమోటా, ఉల్లి ధరల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపైన చివరిగా ముఖ్యమంత్రి సమీక్షించారు. డిమాండ్‌కు సరిపడా సరఫరా లేక కందిపప్పు ధర అంతకంతకు పెరుగుతుందని అధికారులు తెలి పారు.టమోటా,ఉల్లిపాయల దరలు ఒక్కోసారి అనుహ్యంగ పెరగడం వల్ల ప్రజలపై భారం పడుతుందని అధికారులు సీఎంకు వివరించారు. ధరలు నియంత్రణకు చర్యలు తీసుకోవాలనే దానిపై ప్రణాళికతో రావాలని సీఎం చంద్రబాబు సూచించారు.నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు ఆయా సరుకుల దిగుమతుల కోసం అవసరమైన చోట కేంద్రంతో కుడా సంప్ర దింపులు జరుపుదామని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో 122రైతు బజార్లు ఉన్నా యని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరిం చారు.వాటి నిర్వహణ సరిగా లేక వాటి ఏర్పాటు వెనుక ఉద్దేశం నెరవేరడం లేదన్నారు.ఈ మూడు సమీక్షల్లోను మంత్రులు కింజరపు అచ్చె న్నాయుడు,కొల్లు రవీంద్ర,నాదెండ్ల మనోహర్, బీసీ జనార్ధన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌తో పాటు ఆయా శాఖల ఉన్నతాధి కారులు పాల్గొన్నారు.

# ఎన్నిసార్లు ఓడినా.. మార్పు రాదా?

>> తీర్మానం చర్చ సందర్భంగా ప్రధానిమోడీ మంగళవారం లోక్‌సభలో ప్రసంగిస్తూ విప క్షాలపై విరుచుకుపడ్డారు. ఎన్ని అబద్ధాలు చెప్పి నా లోక్‌సభ ఎన్నికల్లో విపక్షాలకు మళ్లీ ఘోర ఓటమి తప్పలేదని, వారి భాధను అర్ధంచేసు కోగలనని ఎద్దేవాచేసారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీపై మోడీ సెటైర్లువేసారు. కాంగ్రెస్‌ప్రతిపక్షంలోనే కూర్చోవాలని ప్రజలు మరోసారి తీర్పునిచ్చారని, వరుసగా మూడు సార్లు ఆపార్టీ 100 సీట్ల మార్కు దాటలే దన్నారు. ఇన్నిసార్లు ఓ డినా వారిలో ఎలాంటి మార్పులరాలేదన్నారు. ప్రజలు ఏంకోరుతున్నారో ప్రతిపక్షాలకు అర్థం కావడంలేదని, 99 సీట్లు వచ్చాయని కాంగ్రెస్‌నేతలు మిఠాయిలు పం చుకుంటున్నారని, కాంగ్రెస్ వందకు 99 సీట్లు కాదని, 543లో 99 సీట్లు వచ్చాయని, వారి స్ట్రైక్‌రేట్ 26శాతం మాత్రమేనని ప్రజా తీర్పును ఇకనైనా ఆనేతలు గౌరవించాలని అన్నారు. సభా గౌరవాన్ని హుందాతనాన్ని కాపాడాల్సిన బాద్యత ఎన్నికైన ఎంపిలుగా మనదేనని పదేళ్లలో అవినీతి రహిత పాలన అందించామని, అదిచూసే ప్రజలు మరోసారి మాకు అవకాశ మిచ్చారని గత పదేళ్లలోప్రపంచ దేశాల్లో దేశప్ర తిష్ట మరింతపెరిగిందని, ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోందని, భారత్‌ప్రథమ్ అనే మా విధాన ఒమరింత ముందుకు తీసుకెళతామని అన్నారు. కొన్ని దశాబ్దాలపాటు దేశంలో బుజ్జగింపు రాజకీయాలు కొనసాగాయని దేశం ఎంతో తీవ్రంగా నష్టపోయిందన్నారు. 2014లో దేశం నిరాశ నిస్పృహలతో కూరుకున్నదని, ప్రజలంతా మార్పుకోరుకున్నారని, అప్పుడు ఏపేపర్‌చూసినా కుంభకోణాల వార్తలే అని గత ప్రభుత్వాల పాలనలో రూపాయిలో 50పైసలు అవినీతిజరిగేదన్నారు. గతంలో గ్యాస్ కెనెక్షన్ల కోసం ఎంపిలచుట్టూ తిరిగేపరిస్థితి ఉందని రేషన్ బియ్యం దొరకడం కష్టంగా ఉండేదని వీటన్నింటితోప్రజలు విసుగెత్తిపోయారన్నారు. మమ్మల్ని ఎన్నుకున్న తర్వాతే ఈ మార్పు వచ్చిందని ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరిగిం దన్నారు.

### పిల్లాడి తీరులో మార్పురాలేదు..రాహుల్‌పై ఛలోక్తులు

ఇండియాకూటమి నేతగా వచ్చినరాహుల్‌పై ప్రధానిమోడీ ఛలోక్తులతోసభలో నవ్వులు కురిపించారు.చిన్నపిల్లాడి మనస్తత్వం ఇంకా పోలేదని, చట్టసభలో ఆలింగనంచేసుకుంటారు. కన్నుగీటి వెళతారని ఎద్దేవాచేసారు. కాంగ్రెస్ పార్టీ ఒక పరాన్నజీవి వంటిదని, ఆపార్టీమిత్ర పక్షాల ఓట్లను సైతం తినేస్తుందని సెటైర్లు వేసారు. రాజకీయంగా యువరాజుకు ఇంకా పరిణతి రాలేదన్నారు. పిల్లాడి తీరు మారాల్సి ఉందని తననికొడుతున్నారంటూ దొంగ ఏడ్పులు ఏడ్చాడని అన్నారు. ఆ పిల్లాడు సభలో కన్ను కొట్టిన తీరును అంతా చూసారన్నారు. కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తిన మోడీ హిందువులను ఉగ్రవాదులుగా చూస్తున్నదని ఆరోపించారు. ఒబిసి వర్గాలను దొంగలుగా చిత్రిస్తోందని, అబద్ధాల రాజకీయాలు ఎంతోకాలం నిలబడవ న్నారు. చివరకు ఈవిఎంలపైనా బురదజల్లా రన్నారు. రాజ్యాంగం రిజర్వేషన్లన రాఫెల్‌పైనా దుష్ప్రచారంచేసారన్నారు.

ఎల్ఐసి బ్యాంకులు, అగ్నివీర్‌లోనూ అబద్ధాలు చెప్పారన్నారు. రైతులకు ఎంఎస్‌పి ఇవ్వడం లేదని అన్నారని ఇలాంటి కల్లబొల్లి కబర్లు ప్రజలు నమ్మలేదన్నారు. ఎస్సీ ఎస్టీలకు కాంగ్రెస్ వ్యతిరేకం అని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చెప్పారని, నెహ్రూ ప్రభుత్వ విధానాలు నచ్చకే ఆయన రాజీనామా చేసారని ప్రధానిమోడీ గుర్తుచేసారు.

# ఆర్థికశాఖ పిఎస్‌గా పీయూష్‌కుమార్ సిఎఫ్ఎస్ఎస్ సిఇఒ గా వినయ్‌చంద్

**విజయవాడ,జులై 2,ప్రభాత వార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శిగా పీయూష్‌కుమార్‌ను నియమించింది. తాజాగా ఆయనకు ప్రణాళికశాఖ ముఖ్యకార్యదర్శితో పాటు, ఏపీ స్టేట్ ప్లానింగ్ సొసైటీ సీఈఓగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతల్ని అప్పగించింది. ఆంధ్రప్రదేశ్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ సిస్టమ్స్ అండ్ సర్వీసెస్ (ఏపీసీఎఫ్ఎస్ఎస్) ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) గా ఉన్న ఐఎఫ్ఎస్ అధికారి సునీల్‌కుమార్ రెడ్డిని బదిలీ చేసింది. ఆయన్ను అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ కార్యాలయానికి రిపోర్టు చేయాలని ఆదేశించింది.

తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఏపీసీఎఫ్ఎస్ఎస్ సీఈఓగా వాద్రేవు వినయ్‌చంద్ వ్యవహరిస్తారని పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# 'నీట్' లీకేజీపై కఠిన చర్యలు: ప్రధాని

**న్యూఢిల్లీ,జులై 2:** నీట్‌యుజి ప్రశ్నాపత్రాల లీక్ అంశం దేశాన్ని కుదిపేస్తోంది. పార్లమెంటులో ప్రధాని నీట్ లీకేజిపై స్పందించారు. ప్రశ్నా పత్రాల లీకేజిల అంశం అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నామని ప్రధానిమోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలుతెలిపే తీర్మానంపై జరిగిన చర్చలోప్రసంగించిన మోడీ నీట్‌ప్రశ్నాపత్రి లీక్ నిందితులను కఠినంగా శిక్షిస్తామన్నారు. విద్యావ్యవస్థను బలోపేతంచేసే చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా లోక్‌సభలోప్రసంగించినమోడీ లీక్‌ఘటనపైవేగంగా దర్యాప్తు జరుగుతున్న దన్నారు. ఇప్పటికే సిబిఐకి దర్యాప్తు అప్పగిం చామని, మూడు రాష్ట్రాల్లో కేసులు నమోదయ్యా యయని, ఆరుగురుకిపైగా అరెస్టు చేసారన్నారు. ప్రతిపక్షాలు భావిస్తున్నట్లు నీట్‌పై ప్రభుత్వం ఎప్పటికీ వెనకడుగు వేయదన్నారు. పరీక్ష నిర్వ హణను మరింతగా పటిష్టం చేస్తున్నట్లు చెప్పారు. నీట్ లీకేజి అంశాన్ని ప్రతిపక్షాలు రాద్ధాంతంచేస్తున్నాయని, రాజకీ యం చేస్తున్నాయని మండిపడ్డారు.



మంగళవారం హత్రాస్ ఘటనలో రోధిస్తున్న బాధితులు

# విమర్శకు తావులేని మెగా డిఎస్సీ: మంత్రి లోకేష్

>> తక్కువ పోస్టులు వచ్చాయంటూ పలువురు అభ్యర్థులు తనని కలిసిన విషయాన్ని మంత్రి లోకేష్ అధికారుల వద్ద ప్రస్తావించి వివరాలు అడిగారు. ప్రకాశం జిల్లాలో ఉపాధ్యాయుల పదోన్నతులపై కొంతమంది కోర్టును ఆశ్రయిం చారని, దీనివల్ల పోస్టులు తగ్గాయని అధికారులు వివరణ ఇచ్చారు. అనంతపురం, శ్రీకాకుళం, నెల్లూరు జిల్లాల్లో పోస్టులకు సంబంధించి న్యాయపరమైన వివాదాలను పరిష్కరించి పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు. స్కూళ్ల మూసివేతకు సంబంధించి గత ప్రభుత్వం తీసు కొచ్చిన జీఓ 117 వల్ల ఎలాంటి నష్టం కలిగిం దన్న విషయమై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. మెగా డిఎస్సీలో వయోపరిమితి సడలింపు అంశాలను అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా, దీనిపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఔట్‌సోర్సింగ్ కింద పనిచేస్తున్న 1633 మంది బోధన సిబ్బంది డిమాండ్లపై అధ్యయనం చేసి వారికి నష్టం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రి లోకేష్ కోరారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతపై అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి లోకేష్ సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా పకడ్బందీగా వ్యవహరించాలని అన్నారు. ఈ సమావేశంలో స్కైల్ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్,కమిషనర్ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

### భారీగా ఐఎఎస్‌లు బదలీలు

>> కలెక్టరుగా టిఎస్ చేతన్, నంద్యాల జిల్లా కలెక్టర్‌గా బి.రాజకుమారి, విశాఖ జిల్లా కలె క్టరుగా హరేందిరా ప్రసాద్‌లు నియమితుల య్యారు.

### నేడు హస్తినకు సిఎం చంద్రబాబు

>> క్టలకు సంబంధించిన వివరాలను అధి కారులు ఇప్పటికే ఆయన సేకరించారు. వివిధంశాలపై ఆయన కీలకంగా సమీక్షలు నిర్వహించారు.రాష్ట్ర ఆర్థిక స్థితి, ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి ఆయన సమగ్ర సమా చారంతో ఉన్నారు.కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి సంబంధించి నిధులు కేటాయింపుకు చంద్ర బాబు ప్రధాని మోడీని, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను అభ్యర్థించే అవకాశం ఉంది.

# భారీ ఎన్‌కౌంటర్

>> ఘడ్‌లో నారాయణపూర్ జిల్లా అబూబ్ మడ్‌లోని కోహ్కామెటా అటవీ ప్రాంతంలో సోమవారం భద్రతా బలగాలకు మావోయిస్టు లకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో 11 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. కోహ్కామెటా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు మావోయిస్టులు సమావేశం అయ్యారన్న సమాచారం మేరకు సమీప అటవీ ప్రాంంలో డీఆర్జీ ఎస్టీఎఫ్ బీఎస్ఎఫ్ ఐటీవీటీ భద్రతా బలగాలు ఉమ్మడి కూంబింగ్ నిర్వహించారు. కూంబింగ్ చేస్తున్న భద్రతా బలగాలకు మావోలు తారసపడడంతో ఇరువురు మధ్య ఎదురుకా ల్పులు జరిగాయి. కాల్పుల్లో 11 మంది మావో యిస్టులు మృతిచెందగా మరికొంత మంది గాయపడినట్లు ఛత్తీస్‌ఘడ్ పోలీసు ఉన్నతా ధికారులు తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. మృతిచెందిన మావో యిస్టుల మృతదేహాలను అటవీ ప్రాంతం నుంచి తరలించేందుకు పోలీసు అధికారులు కృషి చేస్తున్నారు.

### ఆగస్టు 5 నుంచి టెట్ పరీక్షలు

>> ప్రశ్నపత్రాలను అందుబాటులో ఉంచు తారు. ఈ నెల 25 నుంచి హాల్‌టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. టెట్ పరీక్షలు ఆగస్టు 5 నుంచి 20 వరకు ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. పరీక్షల అనంతరం ప్రాథమిక 'కీ'ని ఆగస్టు 10న, తుది కీని 24న విడుదల చేస్తారు. ఆగ స్టు 30 టెట్ ఫలితాలు ప్రకటిస్తారు. టెట్‌కు సం బంధించిన పూర్తి వివరాలు సంబంధిత వెబ్‌సైట్‌లో సమగ్రంగా వివరించారు.

# ప్రాణాలు తీసిన తొక్కిసలాట

>> తీవ్రంగా గాయపడినట్లు తేలింది. వారం దరినీ సమీపంలోని ఆసుపత్రులకు తీసుకు పోయారు. ఒక ప్రార్థనా కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటకారణంగా ఇదంతా జరిగిందని ఈటా చీఫ్‌మెడికల్ అధికారి డా.ఉమేష్ కుమార్‌త్రిపాఠి అన్నారు. ఈటా ఎస్ఎస్‌పి రాజేష్‌కుమార్ మాట్లాడుతూ చనిపోయినవారిలో ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నారన్నారు. సికిందర్‌రావు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ తొక్కి సలాట జరిగిందనిఅ అన్నరు. ఇప్పటివరకూ 107 మృతదేహాలను గుర్తించామని, వారిలో 23 మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు న్నారన్నారు. ఇదిలా ఉంటే గాయపడినవారిలో 100 మందికిపైగా ఉన్నట్లు తేలింది. హత్రాస్‌లోని మానవ్ మంగళ్‌మిలన్ సద్భావనా సమాగమం కమిటీ ఆధ్వర్యంలో ఈ ప్రార్థనా కార్యక్రమం జరిగింది. అకస్మాత్తుగా జరిగిన తొక్కిసలాటలోనే ఈ ఘోరం జరిగిందని అధి కారులు చెపుతున్నారు. కార్యక్రమం ముగిసిన తర్వాత అందరూ ఒక్కసారిగా బయటకు వచ్చారని, డ్రెయిన్‌పై రోడ్డునిర్మాణం జరిగిందని, అందరూ అందులోపడి నలిగిపోయారని కలెక్టర్ ఆశిష్‌కుమార్‌మాట్లాడుతూ మొత్తంగా 107 మందివరకూచనిపోయినట్లు అధికారులు గుర్తిం చారన్నారు. సికందరరావు పోలీస్‌స్టేషన్‌పరిధిలోని ఫుల్రాయ్ గ్రామంలోజరిగిన సత్సంగ్‌లో ఈఘోరం జరిగింది. ఈ కార్యక్రమానికి సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ అనుమతులిచ్చారని, అధికారులు కూడా భద్రతా ఏర్పాట్లుచేసారని, ఇతర ఏర్పాట్లు అన్నీ నిర్వాహకులే చేసుకున్నారని కుమార్ చెప్పారు. మృతుల కుటుంబాలకు రెండేసి లక్షలచొప్పున పరిహారం ప్రకటించారు. తీవ్రంగా గాయపడినవారికి 50 వేల రూపాయలపరిహారం అందిస్తున్నట్లు కలెక్టర్‌తెలిపారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బాధితులకు సత్వరమే చికిత్సలు అందించాలని కోరారు. ఘోరప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోడీ, యూపి సీఎం ఆదిత్యనాథ్ తదితరులు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. యుపిలోని ఇద్దరు మంత్రులు లక్ష్మీనారాయణ్‌చౌదరి, సందీప్‌సింగ్‌లను గ్రామానికి పంపించామన్నారు. ప్రధాన కార్యదర్శి, డిజిపిలను కూడా ఆప్రాంతానికి వెళ్లి పర్యవేక్షణచేయాలని ఆదేశించామని తెలిపారు. సంఘటనపై విచారణజరిపేందుకు ఒక కమిటీని ఏర్పాటుచేసామన్నారు. ఆగ్రా అదనపు డిజి ఆలిఘర్ కమిషనర్‌ల నేతృత్వంలోనికమిటీ సంఘటనపై సమగ్ర దర్యాప్తుజరిపి నివేదిక ఇస్తుందన్నారు. లోక్‌సభలో ఇండియా కూటమి నేత రాహుల్ గాంధీ కూడా ఈఘోర సంఘటనపై సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు. అంతేకాకుండా ఇండియా కూటమిలోని పార్టీల కార్యకర్తలు సహాయక చర్యల్లో పాల్గొనాలని ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేసారు.



మంగళవారం విశాఖ జైలు వద్ద మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్రహోంమంత్రి వంగలపూడి అనిత

# జైల్లోనే డి.అడిక్షన్ సెంటర్ పెట్టే యోచన

>> లతో సమీక్ష నిర్వహించి జైలుసిబ్బంది సంక్షేమం చూస్తామని హామీ ఇచ్చారు. అధేవిధంగా ఖైదీలకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి వారి ఆరోగ్యానికి పెద్దపీట వేస్తాం అని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించి ఉక్కుపాదంమోపుతాం అన్నారు. త్వరలో ఆరిలోవ నూతన పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుందని ఆమె వెల్లడించారు. అసలు దిశ చట్టం చేయలేదని, ఇక దిశ చట్టం ఎక్కడ ఉంటుందని, అందచేతనే దిశ పోలీస్‌స్టేషన్ పేరు మారుస్తున్నట్టు ప్రకటించారు. సిఎస్ఆర్ నిధులతో 76 టెస్టుఉ నిర్వహించే ఒక ల్యాబ్ ప్రారంభించామన్నారు. క్షమాభిక్షలకు కూడా ఐదేళ్ళ నుంచి నిలిపివే శారన్నారు. లోపల అనేక వస్తువులు తయారు చేస్తున్నారని, వాటిని అమ్మకాలు చేసేందుకు కూడా తాము ఆలోచన చేస్తామని చెప్పారు. గంజాయిని అరికట్టేందుకే మంత్రుల సబ్‌కమిటి కూడా ఏర్పాటు చేసామన్నారు. వాస్తవ పరిస్థితులు తెల్సుకునేందుకు జైల్లో పర్యటించామన్నారు. కనీసం బెయిల్ మంజూరు చేసుకోలేక అనేక మంది జైల్లో మగ్గుతున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. గంజాయి కేసుల్లో ఇరుక్కున్న రిమాండ్ ఖైదీలతో మాట్లాడారు. ఘటనలకు సంబంధించిన వివరాలను అడిగి తెల్సుకున్నారు. జైలు సందర్శనలో భాగంగా శ్రామికవనంలో ఖైదీలు తయారు చేస్తున్న వివిధ వస్తువులను పరిశీలించారు. ప్రింటింగ్ ప్రెస్, బుక్ బైండింగ్, చేనేత మగ్గం, శానిటైజర్, దర్రీ యూనిట్, స్టీల్ యూనిట్, పెయింటింగ్ కేంద్రాలను తనిఖీ చేసారు. అక్కడ తయారవుతున్న నోటు పుస్తకాలు, బైండింగ్ పుస్తకాలు, చేనేత వస్త్రాలు, కుర్చీలు, శానిటైజర్ కిట్లు, ఇతర వస్తువులను పరిశీలించారు. అక్కడ నైపుణ్యంతో పనిచేస్తున్న ఖైదీలతో ఆమె మాట్లాడారు. జైలు సందర్శనలో భాగంగా రాష్ట్ర హోం మంత్రి గంజాయికేసులోని రిమాండ్ ఖైదీలతో మాట్లాడారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 02/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:02/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 585208
2nd Prize Rs.7000/- 38282
3rd Prize Rs.3500/-
11446 19701 19826 37117 41036
43563 58683 75333 78341 85188
4th Prize Rs.200/-
0105 0346 0713 1164 4062
4157 4517 7522 7787 9703
5th Prize Rs.100/-
0974 3747 4458 4667 4858
5841 5905 5982 8644 9494
6th Prize Rs.50/-
087 119 245 316 491
565 642 735 899 953

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 232323
2nd Prize Rs.7000/- 41859
3rd Prize Rs.3500/-
05209 06113 17551 18193 19081
37209 49862 52037 81201 83046
4th Prize Rs.200/-
0108 0608 0616 3014 3239
4527 5283 8411 9312 9836
5th Prize Rs.100/-
0654 1464 2019 2099 2796
3341 4129 5358 8053 9063
6th Prize Rs.50/-
051 154 270 367 424
569 660 702 803 983

DrawDate on:02/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 149311
2nd Prize Rs.7000/- 35733
3rd Prize Rs.3500/-
23391 30103 32233 42602 48791
58827 80890 86776 88453 89055
4th Prize Rs.200/-
1832 2146 2814 3508 3597
3637 5713 7261 8299 9876
5th Prize Rs.100/-
0574 0763 0992 2976 3619
3894 8389 8415 8777 9218
6th Prize Rs.50/-
063 104 259 355 469
571 677 730 874 908

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 663803
2nd Prize Rs.7000/- 45910
3rd Prize Rs.3500/-
03909 06566 10213 25378 37441
40771 48214 49652 96259 97657
4th Prize Rs.200/-
0021 0903 1059 1996 2682
3462 4210 4327 5487 8751
5th Prize Rs.100/-
1047 1790 2893 2961 5078
6124 6358 6371 9408 9972
6th Prize Rs.50/-
050 117 298 372 473
548 603 718 850 962

DrawDate on:02/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 532110
2nd Prize Rs.7000/- 65635
3rd Prize Rs.3500/-
19103 21284 32918 43415 54159
65299 65882 76359 87243 98286
4th Prize Rs.200/-
0124 2055 4256 4441 4820
7323 7811 8137 8893 9908
5th Prize Rs.100/-
1153 1644 1797 3796 4416
4654 6470 6861 7089 9257
6th Prize Rs.50/-
006 154 221 305 485
553 683 777 846 943

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 153443
2nd Prize Rs.7000/- 86103
3rd Prize Rs.3500/-
18187 29103 31370 42931 53729
64270 64936 75187 75716 97600
4th Prize Rs.200/-
2295 3536 4601 5341 6060
7191 7323 8533 9139 9936
5th Prize Rs.100/-
1570 2274 2451 3557 3958
4055 4771 6673 7613 7667
6th Prize Rs.50/-
026 172 264 377 499
584 643 701 885 950

THE GOVERNMENT OF BODOLAND
Results of 02/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:02/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- NB 687734
2nd Prize Rs.1000000/- 211769
3rd Prize Rs.7000/- 91015
4th Prize Rs.3500/-
03604 19071 32798 56361 57802
67745 68907 69808 79456 89372
5th Prize Rs.200/-
1330 1526 4003 4727 5530
5735 6551 6599 7040 9017
6th Prize Rs.100/-
1245 1371 1807 6523 7294
7458 7526 8319 8725 9691
7th Prize Rs.50/-
023 156 218 323 425
535 646 733 815 916
8st Prize Rs.100000/- 687734
9st Prize Rs. 50000/- 87734
10st Prize Rs. 30000/- 7734
11st Prize Rs. 1000/- 734
12st Prize Rs. 100/- 34
13st Prize Rs. 10/- 4

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SE 485263
2nd Prize Rs.1000000/- 789223
3rd Prize Rs.7000/- 22360
4th Prize Rs.3500/-
04304 04513 16496 28016 28470
31674 55844 68552 73387 87254
5th Prize Rs.200/-
1794 2060 2478 3049 4421
5588 5641 7783 8546 9854
6th Prize Rs.100/-
0855 1036 4263 4839 5074
6632 6768 7240 7876 9729
7th Prize Rs.50/-
085 130 250 342 469
564 654 741 814 964
8st Prize Rs.100000/- 485263
9st Prize Rs. 50000/- 85263
10st Prize Rs. 30000/- 5263
11st Prize Rs. 1000/- 263
12st Prize Rs. 100/- 63
13st Prize Rs. 10/- 3

DrawDate on:02/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- LB 638728
2nd Prize Rs.1000000/- 157534
3rd Prize Rs.7000/- 40326
4th Prize Rs.3500/-
02947 12947 19831 22854 27089
68116 75666 84433 85832 92325
5th Prize Rs.200/-
0466 0536 0681 5017 5433
6872 6928 8393 9121 9986
6th Prize Rs.100/-
0491 3036 4207 4349 4790
5872 6274 6427 7689 7986
7th Prize Rs.50/-
071 112 292 346 487
529 678 750 800 948
8st Prize Rs.100000/- 638728
9st Prize Rs. 50000/- 38728
10st Prize Rs. 30000/- 8728
11st Prize Rs. 1000/- 728
12st Prize Rs. 100/- 28
13st Prize Rs. 10/- 8

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- SG 931689
2nd Prize Rs.1000000/- 393586
3rd Prize Rs.7000/- 05816
4th Prize Rs.3500/-
00320 08649 09491 09732 21301
38636 44192 75885 79699 98140
5th Prize Rs.200/-
0763 3190 3234 4215 4274
4694 4876 5302 7883 9481
6th Prize Rs.100/-
1264 1315 3194 3394 4422
6724 6899 7401 7457 8466
7th Prize Rs.50/-
007 196 241 384 487
582 698 757 803 973
8st Prize Rs.100000/- 931689
9st Prize Rs. 50000/- 31689
10st Prize Rs. 30000/- 1689
11st Prize Rs. 1000/- 689
12st Prize Rs. 100/- 89
13st Prize Rs. 10/- 9

DrawDate on:02/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- BK 216076
2nd Prize Rs.1000000/- 647391
3rd Prize Rs.7000/- 74741
4th Prize Rs.3500/-
05741 18327 28734 35325 38908
44638 49529 81891 81901 92888
5th Prize Rs.200/-
1650 2032 3595 5007 5008
5231 6332 8318 8804 9258
6th Prize Rs.100/-
1456 1463 3554 3601 4452
4911 7042 7222 7987 9250
7th Prize Rs.50/-
038 198 243 339 449
586 696 765 866 917
8st Prize Rs.100000/- 216076
9st Prize Rs. 50000/- 16076
10st Prize Rs. 30000/- 6076
11st Prize Rs. 1000/- 076
12st Prize Rs. 100/- 76
13st Prize Rs. 10/- 6

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- DH 249610
2nd Prize Rs.1000000/- 863607
3rd Prize Rs.7000/- 53398
4th Prize Rs.3500/-
01197 03482 36328 38995 42869
44783 45514 58323 64691 84046
5th Prize Rs.200/-
1224 2674 4384 5160 6381
7077 7250 8239 8892 8935
6th Prize Rs.100/-
1858 2742 2800 3042 3633
3861 5647 7210 8115 8767
7th Prize Rs.50/-
063 100 247 385 495
569 605 714 816 924
8st Prize Rs.100000/- 249610
9st Prize Rs. 50000/- 49610
10st Prize Rs. 30000/- 9610
11st Prize Rs. 1000/- 610
12st Prize Rs. 100/- 10
13st Prize Rs. 10/- 0


## వారం - వర్జ్యం

తేది : 03-07-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి ఉ.7.11
రోహిణి తె.4.07
వర్జ్యం రా.8.17-9.51
దు.మ.11.53-12.46
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం :** కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. సోదరుల నుండి ధనలాభం.

**మిథునం:** రుణాలను కొంతవరకు తీరుస్తారు. చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.

**కర్కాటకం:** శ్రమాధికం. పనులలో జాప్యం పెరిగిన చివరికి పూర్తి చేస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**సింహం :** వృత్తి వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**కన్య :** సోదరులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. ధనలాభం.

**తుల :** నూతన మిత్రులు పరిచయమై కొత్త పనులకు శ్రీకారం చుడతారు. వాహన, భూయోగాలు పొందుతారు.

**వృశ్చికం:** దూర ప్రయాణాలు లాభిస్తాయి. మిత్రులను కలిసి కష్టసుఖాలు పంచుకుంటారు.

**ధనుస్సు:** పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మకరం:**సంతానం నాకు నూతన ఉద్యోగవకాశాలు పొందుతారు. విద్యా, వివాహ యత్నాలు అనుకూలిస్తాయి.

**కుంభం :** ప్రయాణాలలో తొందర పాటు వద్దు. వివాదాలకు కోపతాపాలకు దూరంగా వుండండి.

**మీనం :** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



తిరుపతి రుయాలో చికిత్సలో ఉన్న లబ్ధిదారుకు పింఛన్ అందిస్తున్న సచివాలయ సిబ్బంది

## ఐసియులో అందిన ఎన్టీఆర్ భరోసా పింఛన్

### - కమిషనర్ చొరవను అభినందించిన పార్టీలు

**పుంగనూరు,జూలై 2 ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన మహిళ తీవ్రఅనారోగ్యానికి గురై తిరుపతి రూయా వైద్యశాలలో అత్యవసర చికిత్స లో ఉండగా, కమీషనర్ నర్సింహప్రసాద్ ఆదేశాల మేరకు ఆమె పింఛన్‌ను వైద్యశాలకు వెళ్ళి అందచేసి సెహబాష్ అనిపించారు, సచివాలయ ఉద్యోగులు. వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని నక్కబండకు చెందిన లబ్దిదారు రాణీ పద్మావతమ్మకు హఠాత్తుగా ఆరోగ్యం వికటించడంతో తిరుపతి రూయా వైద్యశాలలో అత్యవసర చికిత్స పొందుతూ కోలుకుంటున్నారు. జూలై ఒకటవ తేదీన పట్టణంలో 5560 మంది లబ్దిదారులకు గానూ 96శాతం పింఛన్లు అందచేసిన మున్సిపల్ కమీషనర్‌కు రూయాలో రాణీపద్మావతమ్మ చికిత్సలో ఉన్న విషయం తెలిసింది. దీంతో మంగళవారం తెల్లవారుజామునే సచివాలయ అడ్మిన్ ఆనంద,సాయకుడు రాజూనాయక్‌ను తిరుపతికి పంపారు. ఉదయానికల్లా తిరుపతి రూయలో చికిత్సలో ఉన్న ఆమెకు రూ.7వేలు ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను అందచేశారు.

ఆర్థిక,ఆరోగ్య ఇబ్బందుల్లో ఉన్న రాణీపద్మావతమ్మ కుటుంబానికి ప్రభుత్వం అందించిన పింఛన్ సకాలంలో ఆదుకున్నట్లయింది. కమీషనర్ నరిసింహప్రసాద్, సిబ్బందిని దేశం నాయకులు సివి రెడ్డి,గిరి, శ్రీకాంత్,దినేష్,జనసేన నాయకులు రమణ, బిజెపి నాయకులు మదన్,విజయ్‌శంకర్,ప్రసాద్ తదితరులు అభినందించారు.

## స్కూల్ బస్సు ప్రమాద ఘటనలో చిన్నారులకు మెరుగైన వైద్యం: మంత్రి లోకేష్ ఆదేశం

**అమరావతి, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** కావలి సమీపంలో మంగళవారం పాఠశాల బస్సును ఢీకొన్న ఘటన తనను తీవ్ర ఆందోళనకు గురిచేసిందని రాష్ట్ర ఐటి, విద్యశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రమాదంలో క్లీనర్ మృతి బాధాకరమని అన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. స్కూలు యాజమాన్యాలు తమ బస్సులన్నింటినీ కండిషన్‌లో ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. బస్సుల ఫిట్నెస్ విషయంలో అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

**ప్రైవేటు పాఠశాల పైకప్పు కూలి విద్యార్థులకు గాయాలు:**

కడప జిల్లా అక్కాయపల్లిలోని ఒక ప్రైవేటు పాఠశాలలో పైకప్పు కూలి ఆరుగురు విద్యార్థులు గాయపడిన ఘటన బాధాకరమని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. సంబంధిత విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా జిల్లా అధికారులను ఆదేశించారు.

నిబంధనలు పాటించకుండా స్కూలును నడుపుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వటమైందని మంత్రి లోకేష్ తెలిపారు.

## విద్యుత్తు బిల్లులు డిస్కంల యాప్‌ల్లోకి వెళ్లి కట్టాల్సిందే!

**విజయవాడ,జూలై2,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్తు బిల్లుల చెల్లింపుకు సంబంధించి ఇంధన శాఖ నూతన విధానాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది. ఇకపై ఫోన్‌పే, గూగుల్‌పే, పేటిఎం తదితర యూపీఐ యాప్‌ల ద్వారా ఇప్పటి వరకు విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్న వినియోగదారులకు ఆ సదుపాయం అందుబాటులో ఉండదు. జూలై నెల నుంచి వాటి ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించే సేవలు నిలిచిపోయాయి. ఇప్పటికే క్రెడిట్ కార్డు బిల్లుల చెల్లింపు సేవలను ఆ యాప్‌లు నిలిపేశాయి. గూగుల్ ప్లే స్టోర్ నుంచి సంబంధిత విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కం) వినియోగదారులు మొబైల్ ఫోన్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని బిల్లులు చెల్లించాలని సూచించాయి. ఆర్‌బీఐ మార్గదర్శకాలను అనుసరించి ఆయా చెల్లింపు సంస్థలు జులై ఒకటో తేదీ నుంచి బిల్లుల చెల్లింపు సేవలు నిలిపేశాయి. దీంతో విద్యుత్ వినియోగదారులు ప్రతినెలా బిల్లు చెల్లింపు కోసం ఆయా డిస్కం వెబ్‌సైట్, మొబైల్ యాప్‌ను వినియోగించక తప్పని పరిస్థితి ఏర్పడింది. డిస్కంల యాప్/వెబ్‌సైట్ లోకి వెళ్లిన తర్వాత ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం, ఇతర యూపీఐ యాప్‌లను ఉపయోగించి బిల్లులు చెల్లించవచ్చు. అలాగే డెబిట్, క్రెడిట్ కార్డు, నెట్ బ్యాంకింగ్, వాలెట్స్, క్యాష్ కార్డ్స్ ద్వారా బిల్లులు చెల్లించే అవకాశం ఉంది. ఏపీసీపీడీసీఎల్: ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోని వినియోగదారులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి సెంట్రల్ పవర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. డిస్కం వెబ్‌సైట్ ద్వారా ఇక మీదట విద్యుత్ బిల్లులు చెల్లించాలి. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలు, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల పరిధిలోని వినియోగదారులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఎస్టర్న్ పవర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. డిస్కం వెబ్‌సైట్ ద్వారా బిల్లులు చెల్లించాలి. ఉమ్మడి చిత్తూరు, అనంత పురం, కర్నూలు, వైఎస్సార్ నెల్లూరు జిల్లాల పరి ధిలో వినియోగదారులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి సౌత ర్న్ యాప్/వెబ్‌సైట్ ద్వారా బిల్లులు చెల్లించాలి.



ప్రధాని మోడీని కలిసిన జనసేన పార్టీ ఎంపీలు

## రాష్ట్ర అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టులకు సహకరించండి

### - ప్రధాని మోడీకి 'జనసేన' ఎంపిల వినతి

**అమరావతి,జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాన మోడీని జనసేన పార్టీ ఎంపీలు వల్లభనేని బాలశౌరి, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. పార్ల మెంట్‌లోని ప్రధాని కార్యా లయంలో వీరు సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు ఆంధ్రప్రదేశ్‌కు ఉండాలని, రాష్ట్ర అభివృద్ధిని ముందుండి నడిపించాలని కోరారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు, రాష్ట్ర విభజన అంశాలు, కేంద్ర నుంచి రావాల్సిన గ్రాంట్లు అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. కాకినాడ పార్లమెంట్ పరిధిలో టూరిజం అభివృద్ధికి, జాతీయ విద్యాసంస్థను నెల కొల్పటానికి సహకరించాలని జనసేన పార్టీ ఎంపీలు విజ్ఞప్తి చేశారు.

## డిప్యూటి సిఎం పవన్ కీలకాదేశాలతో విజయవాడలో అదృశ్యమైన యువతి కేసు ఛేదించిన పోలీసులు

### - జమ్మూలో యువతి ఆచూకి లభ్యం

**విజయవాడ,జూలై2,ప్రభాతవార్తప్రతినిధి:** డిప్యూటి సీఎం పవన్ కల్యాణ్ కీలకాదేశాలతో విజయవాడలో అదృశ్యమైన యువతి కేసును పోలీసులు ఛేధించారు. భీమవరం పట్టణానికి చెందిన శివకుమారి అనే మహిళ తన కుమార్తె 9నెలల కితం కన్పించకుండా పోయినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఇటీవల విజయవాడ కలిసి ఫిర్యాదు చేసింది. విజయవాడకు చదువుకునేందుకు వచ్చిన తన కుమార్తెను కొందరు కిడ్నాప్ చేసారని,ఆమె ఆచూకీ తెలియకుండా చేసారని ఆరోపించారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసిన స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేసారు. దాంతో విజయవాడలో ఈ ఘటన చోటు చేసుకున్న పరిధిలో పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ పవన్ కల్యాణ్ స్వయంగా ఫోన్ చేసి కేసును పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో కదిలిన ఆ స్టేషన్ పోలీసు యంత్రాంగం. కేసుపై సీరియస్‌గా దృష్టిపెట్టింది. స్వయంగా విజయవాడ నగర పోలీసు కమిషనర్ రామకృష్ణ ఈ కేసుకు సంబంధించి సిబ్బందికి మార్గదర్శకాలు జారీ చేసారు. ఈ క్రమంలో ఈ ఘటనపై పోలీసులు తీసిన ఆరాలో లభించిన క్లూస్ ఆధారంగా ఆమె ఎక్కడ ఉందో కనిపెట్టారు. ఆమెను విజయవాడ రామవరప్పాడుకు చెందిన యువకుడు జమ్ము తీసుకుని వెళ్ళి అక్కడ ఉంటున్నట్లు గుర్తించారు. ఇన్‌స్ట్రాగ్రామ్ మేసేజ్‌లను ట్రాక్ చేయడం ద్వారా పోలీసులు విషయాన్ని తెలుసుకోగలిగారు. పోలీసు కమీషనర్ మిస్సయిన యువతి ఆచూకీ తెలియడంతో ప్రత్యేక బృందాన్ని జమ్మూకు పంపారు. యువతి,ఆమెను అక్కడికి తీసుకుని వెళ్ళిన యువతితో సహా పోలీసులు జమ్మూ నుంచి విజయవాడకు రానున్నారు.

## మాజీ సిఎం జగన్ నివాసం వెనుక రోడ్డులో అడ్డంకుల తొలగింపు

**విజయవాడ, జూలై 2, ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో తాడేపల్లిలోని మాజీ సీఎం జగన్ నివాసం ప్రాంగణం చుట్టూ పలు అడ్డంకులు ఉండేవి. వీటి వల్ల సామాన్య ప్రజలు అటుగా వెళ్లడానికి అవకాశం ఉండేది. అధికారుల ఆంక్షలతో ప్రజలు ఆ సమీపంలోని తమ ఇళ్ళకు వెళ్ళాలన్నా చుట్టు తిరిగే పరిస్థితి ఉండేది, నూతనంగా అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం క్రమంగా ఈ దారిలో అడ్డంకులను తొలిగిస్తుంది. బ్బందులకు గురిచేశారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక ఆ మార్గంలోని అడ్డంకులను ఒక్కొక్కటిగా తొలగిస్తున్నారు సోమవారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత జగన్ నివాసానికి వెళ్లే నాలుగు లైన్ల రహదారిలో రాకపోకలు మరింత సుళువుగా మారే విధంగా చర్యలు చేపట్టారు. వాహనాలను నిలిపివేయకుండా వెళ్తే కట్టడి చేసే టైర్ కిల్లర్లు, హైడ్రాలిక్ బుల్లెట్లను క్రేన్ సాయంతో తీసివేశారు.

ఇవన్నీ విద్యుత్‌తో పనిచేస్తాయి. వీటితో పాటు రోడ్డుపై వేసిన రెయిన్ ప్రూఫ్ టెంట్లు, ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం వైపున ఉన్న పోలీసు చెక్‌పోస్టును సైతం ఎత్తివేశారు. తొలగించిన సామగ్రిని లారీలో తరలించారు.

## రాష్ట్ర వ్యాప్తంగా 6వ తేదీన పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రాబిస్ టీకాలు

**విజయవాడ.జూలై2,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ జూన్‌సిస్ దినోత్సవం సందర్భంగా జులై 6న పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలు వేస్తారు. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సంచాలకులు విడుదల చేసిన ప్రకటనను అనుసరించి అన్ని ప్రాంతీయ పశు వైద్య శాలలు, వెటర్నరీ పోలి క్లినిక్స్, సూపర్ స్పెషాల్టి హాస్పిటల్స్ వద్ద టీకాలు వేయడానికి ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని 5 లక్షల యాంజీ రేబీస్ టీకాలు పశు సంవర్థక శాఖ సిద్ధం చేసింది. రాష్ట్రంలోని అన్ని పశు వైద్యశాలల వద్ద సమగ్ర సమాచారాన్ని అందిస్తారు. మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్ 1962ను సంప్రదించవచ్చునన్నారు.

## మీ సేవలు స్ఫూర్తి దాయకం

## పదవి విరమణచేసిన రైల్వే సిబ్బందికి బకాయిలు చెల్లిస్తున్న డిఆర్ఎం వినీత్ సింగ్



**గుంతకల్లు రైల్వే, జులై 02 ప్రభాతవార్త:** రైల్వే అభివృద్ధిలో కార్మికుల సేవలు స్ఫూర్తిదాయకమని డిఆర్ఎం వినీత్ సింగ్ పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతంలోని గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో జూన్ మ ఆసంలో పదవి విరమణ గావించిన సిబ్బందికి బకాయిల చెల్లింపు కార్యక్రమం స్థానిక రైల్వే ఇన్స్టిట్యూట్‌లో జరిగింది. ఈ సందర్భంగా పదవి విరమణ గావించిన 60 మంది రైల్వే కార్మికులకు రూ.21కోట్ల 20 లక్షల 28వేల 506 రూపాయల బకాయిలను డిఆర్ఎం వినీత్ సింగ్ చెల్లించారు. ప్రతి ఉద్యోగి కూడా ఏదో ఒక రోజు పదవి విరమణ గావించవలసిందే అని చెబుతూ.. రైల్వే అభివృద్ధిలో ముఖ్యంగా కోవిడ్-19 విపత్కర పరిస్థితుల్లో దేశ వ్యాప్తంగా లాక్‌డౌన్ ఉన్న సమయంలో సైతం రైల్వే సిబ్బంది రేయింబవళ్లూ అహర్నిశలు కష్టపడి రైల్వే ఆర్థిక వ్యవస్థ పట్టాలు తప్పకుండా కాపాడుకోవడం వృత్తి పట్ల తమ సిబ్బందికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. ప్రస్తుతం రైల్వే చెల్లిస్తున్న ఈ బకాయిల డబ్బును అధిక వడ్డీ, చీటీలు, ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చి నష్టపోకుండా ప్రభుత్వ జాతీయ బ్యాంకులలో జుమా చేసి అతి జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు డిఆర్ఎం సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్, సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్ బాబు, సీనియర్ డిఇఇ( టిఆర్ఎస్ఓ) సి.వీరయ్య, డిసిఎం పోమశేఖర నాయుడు, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధజకారులు, పదవీ విరమణ గా వించిన సిబ్బంది, వారివారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వలంటీర్ల వంకతో ఎండలో వృద్ధులను తిప్పి, వారి ప్రాణాలు తీసిన జగన్

### 18 రోజుల్లోనే పెన్షన్లు అందించి మాట నిలబెట్టుకున్న ఎన్డీఎ ప్రభుత్వం: మాజీ మంత్రి కెఎస్ జవహార్



**అమరావతి, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇచ్చిన హామీని 18 రోజుల్లోనే అమలు చేసి, దేశ చరిత్రలో నిలిచిపోయేలా పింఛనప్ల పండుగకు 'కూటమి' ప్రభుత్వం శ్రీకారంచుట్టిందని మాజీ మంత్రి కెఎస్ జవహర్ అన్నారు. మంగళవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డికి రూ. వెయ్యి పెంచటానికి ఐదేళ్లు పడితే, చంద్రబాబు అధికారం చేపట్టిన 18 రోజుల్లోనే పెంచిన రూ.వెయ్యితోపాటు ఇస్తానన్న బకాయిలతో ఇంటివద్దకే రూ.7వేలు తెచ్చిఇచ్చి పండుటాకులకు పండుగ తెచ్చారన్నారు. నాడు వలంటీర్ల వంతో జగన్‌రెడ్డి పింఛన్‌దారులకు పింఛన్ ఇవ్వకుండా ఎండల్లో తిప్పి 60 మంది ప్రాణాలు తీశారని మండిపడ్డారు. ఆ శాపమే జగన్‌రరెడ్డిని వెంటాడిందని పేర్కొన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ జనం, ఉద్యోగులు మోసపోయి అధికారం ఇచ్చారని, అధికారం ఇచ్చిన ప్రజలకు జగన్‌రెడ్డి వాత పెడితే వారు మళ్లీ చంద్రబాబు పాలనను కోరుకుని అఖండ మెజార్టీని అందించారని అన్నారు. జగన్‌రెడ్డి వలంటీర్లు లేకుండా పింఛన్‌లు ఇవ్వలేనని చెప్పిన అసమర్థుడు అని అన్నారు. నేడు సచివాలయ ఉద్యోగులు, ఇతర ఉద్యోగులతో ఒక్క రోజే99.5శాతం పింఛన్ల పంపిణీ చేశారన్నారు.

BAJAJ FINSERV

# బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

## బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ అక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-07-24) గూడూర్; P5N7SGL7060673, 7498738, 7500155, 7499009, 7499615, 7499752, 7499399, 7498111, 7499214, 7499957, 7566989, 7576432, 7576654. హిందూపూర్ - ధన లక్ష్మీ రోడ్; PEG4SGL7688038, 7682612, 7748984. మార్కాపూర్; PW03SGL7268576, 7438097. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; P4J5SGL7437354, 7438343, 7437179, 7495785, 7495597, 7578276, 7575532, 7600706, 7628273, 7655432, 7687986, 7700825, 7720214, 7719678, 7718341. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; P6F5SGL7434300, 7497147, 7518591, 7635828. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL7203478, 7636759, 7658553, 7681313. వైజాగ్ - డాబాగార్డెన్స్; PI55SGL7628574, 7675121, 7720071, 7729690. (12-07-24) కర్నూల్ - గాంధీ నగర్; P482SGL7427172, 7427642, 7485025, 7510341, 7510704, 7537520, 7537168, 7548768, 7577669, 7576756, 7594717, 7595056, 7626665, 7627338, 7653789, 7701590. విజయవాడ - భవానీపురం; PMB1SGL7460965, 7498899, 7535381, 7582497, 7590915, 7590413, 7592015, 7615502, 7658926, 7659323, 7658722, 7666225. విజయవాడ - ఎలూరు రోడ్; PMB2SGL7576780, 7702364, 7720768, 7721037, 7720532, 7719242, 7721337, 7744124. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL7427069, 7510522, 7537033, 7563046, 7574769, 7606237, 7630902, 7631177, 7630294, 7675097. (13-07-24) కాశీబుగ్గ - కేటీ రోడ్; P6X9SGL7561139, 7722535. నెల్లూరు; P468SGL7459013, 7507138, 7562263, 7635667, 7673897, 7674303, 7674016, 7673761, 7673590. నెల్లూరు - నవాబ్‌పేట్; PXB4SGL7192148, 7376390, 7390338, 7511437, 7554775, 7576206, 7596144, 7588950, 7604490. శ్రీకాకుళం - రామలక్ష్మణ జంక్షన్; P525SGL7511315, 7510315, 7565773, 7629327, 7643558, 7656436, 7707545, 7707312. శృంగవరపు - కోట; P25WSGL7633834. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL7436748, 7486624, 7510881, 7510642, 7511121, 7533498, 7563854, 7577356, 7684826, 7704034, 7721699, 7730445, 7749225. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL7466537, 7483073, 7484292, 7491485, 7505281, 7511240, 7549239, 7596391, 7607754, 7615426, 7633907, 7626787, 7645628, 7654126, 7654312, 7653792, 7669800, 7731355, 7729489, 7730084, 7735977, 7732794, 7743054. (16-07-24) అనకపల్లి - భార్గవి ప్లాజా; P570SGL7481029, 7509864, 7518864, 7552443, 7576448, 7577073, 7661254, 7729057, 7730929, 7744112. చీరాల - సంత బజార్; P6R9SGL7423940, 7482817, 7483078, 7493393, 7491969, 7493153, 7604660, 7670293, 7716865, 7716414, 7730635, 7730019, 7743904. గుంటూర్ - అరుండేల్‌పేట్; P443SGL7535169, 7547563. గుంటూర్ - కొత్తపేట; P73FSGL7454824, 7482015, 7547604, 7701179, 7728243, 7749681, 7749444. తెనాలి - గాంధి చౌక్; P5L0SGL7702568. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL7425465, 7468260, 7541824, 7607402, 7642586, 7662295, 7745271, 7743548, 7745492. విజయవాడ - రామవరపాడు; PMB5SGL7498147, 7510112, 7600998, 7634118, 7736194. వైజాగ్ - మర్రిపాలెం; PI94SGL7553228, 7564922, 7564642, 7565334, 7564448, 7565026, 7565184, 7564802, 7565486, 7574812, 7592554, 7601924, 7672011, 7720382, 7714523, 7714740, 7749316, 7742944. విజయనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; P470SGL7287983, 7437215, 7459174, 7457343, 7481442, 7479150, 7495813, 7496529, 7494619, 7494752, 7494936, 7494334, 7495663, 7495348, 7542742, 7549207, 7565608, 7592304, 7592811, 7604586, 7602975, 7630600, 7638329, 7647209, 7645660, 7647494, 7673485, 7667466, 7700334, 7700214, 7703955, 7716893, 7736457, 7735951, 7736361, 7741932, 7745684, 7745381. (17-07-24) ఏలూరు - వసంత మహల్ స్ట్రీట్; P566SGL7425189, 7425106, 7425291, 7500075, 7542769, 7554186, 7641867. గుడివాడ; P563SGL6282590, 7484312, 7496317, 7496193, 7535936, 7577552, 7746129. నరసారావుపేట - అరుండేల్‌పేట్; P6W7SGL7193670, 7287492, 7384429, 7411331, 7452989, 7454158, 7457460, 7456324, 7472409, 7472775, 7478582, 7484642, 7494828, 7595431, 7608196, 7718558, 7717678, 7718404, 7717260, 7717914, 7743711. నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19ISGL7423148, 7442396, 7442044, 7442231, 7470243, 7484736, 7497585, 7496854, 7506907, 7534569, 7554806, 7565663, 7577805, 7577600, 7576880, 7577368, 7662507, 7668854, 7734982. పీలేరు - కడప రోడ్; P6U9SGL7456035, 7554383, 7564754, 7697890, 7716635, 7742520. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL7521004, 7554761, 7674628, 7698349. తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL7060568, 7228040, 7251712, 7321063, 7424380, 7673930, 7670107, 7673770, 7670856, 7670504, 7673608, 7673296, 7687971. తుని - సినిమా రోడ్; P6I3SGL7499417, 7552883, 7630925, 7635952, 7635298, 7643706, 7702327, 7716556, 7721490, 7749154. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL7442110, 7435201, 7682265, 7682439, 7681421, 7682551. విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; P409SGL7481686, 7481550, 7481802, 7564855, 7696841, 7735097. విజయవాడ - సత్యనారాయణపురం; PMB4SGL7483057, 7495550, 7496108, 7495961, 7495775, 7577460. (18-07-24) కాకినాడ - జగన్నాయిక్‌పూర్; P469SGL7101162, 7333212, 7425996, 7494420, 7494559, 7494062, 7494265, 7508047, 7509108, 7554591, 7561112, 7561700, 7576268, 7730304, 7748496, 7743579, 7743762. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL7459302, 7459023, 7493504, 7493275, 7492955, 7492775, 7605549, 7606339, 7605972, 7605263, 7636097, 7635587, 7636613, 7637034, 7635805, 7631040, 7636368, 7636841, 7636230, 7642629, 7642492, 7642776, 7699047, 7715108, 7743736. ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7458820, 7459252, 7552924, 7547360, 7552706, 7604531, 7604823, 7628268, 7627700, 7628114, 7628381, 7628515, 7627909. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PW04SGL7427028, 7468553, 7563365, 7606332, 7640351, 7689667, 7682957, 7718637. సూళ్లూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PT47SGL7436801, 7470231, 7594264, 7627854, 7653452, 7733961, 7736909, 7746081. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL7049713, 7442738, 7473820, 7473504, 7509693, 7510045, 7504983, 7535298, 7589251, 7661047, 7701031, 7718398. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL7428037, 7494425, 7568045, 7576770, 7577185, 7576906, 7590095, 7590272, 7589648, 7591753, 7591551, 7590789, 7590485, 7720011, 7746910. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58SGL7671632, 7687265, 7686137, 7686843, 7687045, 7735609. వైజాగ్ - మధురవాడ; PI93SGL7480840, 7491556, 7523941, 7540417, 7642486, 7660235, 7670566, 7680122, 7704666, 7731530. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL7442980, 7478342, 7520022, 7519717, 7519848, 7540541, 7561524, 7593268, 7593521, 7630256, 7629982, 7642010, 7653779, 7719278, 7727992, 7727915, 7729958, 7732724, 7749273. వైజాగ్ - పెద్దవాల్తైర్; PI56SGL7541762, 7540785, 7746818, 7746297, 7743375. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL7440619, 7500327, 7493183, 7521744, 7588460, 7600579, 7697705, 7712562, 7712714. (19-07-24) అమలాపురం - మైన్ రోడ్; P5T2SGL7458686, 7498197, 7542164, 7550169, 7730170. భీమవరం - ప్రకాష్ చౌక్; P519SGL7471983, 7591284, 7670138, 7684015, 7719218, 7742901. కడప - భాగ్యనగర్ కాలనీ; P583SGL7440559, 7721130. జంగారెడ్డిగూడెం - ఏలూరు మైన్ రోడ్; PU29SGL7424146, 7440571, 7479874, 7479705, 7494506, 7537270, 7535577, 7535795, 7580383, 7634794, 7641303, 7641838, 7683918, 7684557, 7683688, 7715334, 7749769. రాజమండ్రి - దేవీ చౌక్; P467SGL7046177, 7456175, 7574509, 7688009, 7698444, 7736199. రాయచోటి - బంగ్లో రోడ్; P6Y3SGL7455854, 7494817, 7493717, 7495997, 7496322, 7509024, 7510476, 7520358, 7535029, 7542464, 7576143, 7609375, 7685304, 7684911, 7699050, 7741736, 7746325. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PX96SGL7143851, 7498297, 7507502, 7554969, 7564207, 7565798, 7589980, 7595254, 7607650, 7627662, 7631367, 7660772, 7746587. విజయవాడ - గురునానక్ కాలోనీ; PA76SGL7661317, 7722800. వైజాగ్; P408SGL7428117, 7423346, 7439662, 7438424, 7453111, 7461061, 7464798, 7468376, 7479778, 7523032, 7534430, 7535124, 7536020, 7534103, 7534981, 7534262, 7534573, 7534743, 7552738, 7552958, 7552370, 7564954, 7565958, 7565766, 7565641, 7560472, 7565437, 7567555, 7565226, 7594995, 7605262, 7604232, 7606782, 7604775, 7606031, 7632274, 7661255, 7656988, 7661461, 7657217, 7660506, 7661033, 7669101, 7673566, 7667622, 7684996, 7706527, 7704455, 7699461, 7718047, 7732566, 7733036, 7750815, 7750544, 7750931, 7750712. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL7156803, 7435859, 7436331, 7436001, 7436141, 7464497, 7485833, 7510469, 7520099, 7519466, 7534836, 7536288, 7535963, 7536478, 7535662, 7536852, 7536615, 7563313, 7566991, 7560194, 7634307, 7644825, 7649308, 7671680, 7671974, 7734326, 7743500. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL7483545, 7483882, 7505806, 7523274, 7523131, 7522945, 7518806, 7536033, 7554042, 7549569, 7662002, 7656384, 7667580, 7667732, 7670962, 7682465, 7685155, 7701274, 7697848, 7722043, 7721750, 7727880, 7749156, 7743681, 7750236, 7749694, 7749310. (20-07-24) మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; P6Q8SGL6752944, 7095179, 7117197, 7132074, 7147283, 7459415, 7459670, 7465663, 7485109, 7495478, 7551462, 7581610, 7581981, 7595094, 7600856, 7601007, 7606016, 7615744, 7714796, 7744719, 7744878. తణుకు; P6I4SGL7437631, 7456569, 7459054, 7469813, 7485057, 7497740, 7498769, 7509653, 7698654, 7730996, 7734928, 7727829, 7735279. తిరుపతి; P442GOL5790638, 7454495, 7454174, 7454699, 7454341, 7455081, 7497552, 7538571, 7579812, 7581131, 7581816, 7580373, 7582017, 7580672, 7581473, 7589481, 7643316, 7653249, 7734768. విజయవాడ - అజీత్ సింహ్ నగర్; PLB9SGL7425225, 7470153, 7496012, 7496621, 7496182, 7496362, 7551256, 7562012, 7654653, 7653289, 7657430, 7657542, 7672000, 7668170, 7671818, 7668307, 7680433, 7706664, 7705867, 7723257. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL7435938, 7520066, 7520215, 7519597, 7519806, 7551600, 7606763, 7603177, 7602865, 7630078, 7683089, 7681301, 7717060, 7742907. వైజాగ్ - పెందుర్తి; PI92GOL7434358, 7435127, 7493225, 7491494, 7505524, 7519583, 7604235, 7636083, 7646954, 7646492, 7649354, 7645709, 7649490, 7654834, 7705439, 7700106, 7700685, 7706212, 7719243, 7714521, 7729384.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

మన జీవితానికి ఒక ఉద్దేశ్యం, ఒక లక్ష్యం ఉంటేగాని అది జీవితం అనిపించుకోదు.

-రాఛెల్

# కొత్త చట్టాలతో 'న్యాయం' జరిగేనా?

భారత న్యాయవ్యవస్థలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. మనదేశంలో బ్రిటిష్ పాలన నుంచి కొనసాగుతున్న భారత శిక్షాస్మృతి(ఐపిసి), నేరశిక్షాస్మృతి (సిఆర్‌పిసి), భారత సాక్ష్యాధార చట్టాలు కనుమరుగు కాబోతున్నాయి. వాటి స్థానంలో గత యేడాది పార్లమెంటులో ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత(బిఎన్ఎస్), భారత్ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్యా అధినియమం బిఎస్ఎ), చట్టాలు ఆదివారం అర్థరాత్రినుంచి అమలులోకివచ్చాయి. అయితే ఈ చట్టాలవల్ల జరిగే ప్రయోజనాలు, నష్టాల గూర్చి సమగ్రచర్చ జరగకపోవడం పట్లవిమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారపక్షం ఈ చట్టాలను పూర్తిగా సమర్థిస్తుండగా కొందరు మేధావులతోపాటు విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. భారత నేర న్యాయవ్యవస్థ నేరాల దర్యాప్తు విచారణ ప్రక్రియలో ఈ కొత్తచట్టాలు వేగం తీసుకువచ్చి, ఆధునిక న్యాయవ్యవస్థను అందించబోతున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. బ్రిటిష్ పాలననాటి చట్టాలు శిక్షలకు ప్రాధాన్యతఇస్తే తాము తెచ్చిన చట్టాలు న్యాయానికి పెద్దపీట వేస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. ఈ కొత్తచట్టాల ప్రకారం క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన నలభైఐదు రోజుల్లోగా తీర్పు వెలువడాలి. అంతేకాదు తొలివిచారణ జరిగిన అరవై రోజుల లోపల చార్జిషీట్‌దాఖలు చేయాల్సి ఉంటుంది. వ్యవస్థీకృత నేరాలను, ఉగ్రచర్యలను కొత్త చట్టాల్లో స్పష్టంగా నిర్వచించారు. అయితే రాజద్రోహం అనే పదాన్ని తొలగించి దేశ సౌభ్రాతృత్వం, సమగ్రతకు భంగం కలిగించేచర్యలను శిక్షార్హం చేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కోసం పటిష్టమైన కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఈ చట్టంప్రకారం చిన్నారులపై అత్యాచారానికి పాల్పడితే మరణశిక్ష, లేదా యావజ్జీవ కారాగారశిక్ష పడుతుంది. బాధిత మహిళలను పిల్లలను ఆస్పత్రుల్లో చేర్చగానేవారికి మొదట ఉచితంగా వైద్యం అందించాల్సి ఉంటుంది. అలాగే మూకదాడిని హత్యతో సమానంగా పరిగణించి విచారిస్తారు. శిక్ష అమలులో భాగంగా నిందితులతో సామాజిక సేవలు చేయించడం అనే కొత్తనిబంధనను ప్రవేశపెట్టారు. ప్రస్తుతమున్న సిఆర్‌పిసి ప్రకారం తొలుత ఎఫ్ఐఆర్ దాఖలు చేసిన తర్వాతనే విచారణప్రారంభించాలి. వివాహ సంబంధిత వివాదాలు, వ్యాపార గొడవలు వంటి కొన్నింటిలో తొలుత విచారణ జరిపి ఆ తర్వాత అవసరమైతే ఎఫ్ఐఆర్ దాఖలు చేస్తారు. కానీ కొత్త చట్టం ప్రకారం పోలీసులు ఏ కేసుల్లోనైనా తొలుత ప్రాథమిక విచారణ జరిపి అవసరమైతేనే ఎఫ్ఐఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. అన్నింటికంటే ముఖ్యంగా పోలీసుస్టేషన్ పరిధిలో సంబంధం లేకుండా సంఘటనఎక్కడ జరిగినా ఏ పోలీసు స్టేషన్‌లోనైనా ఎఫ్ఐఆర్‌దాఖలు చేసే వెసులుబాటు కల్పించారు. దీనిని జీరో ఎఫ్ఐఆర్‌గా వ్యవహరిస్తారు. పోలీసు స్టేషన్‌కు వెళ్లకుండానే ఏదైనా సంఘటనపై ఫోన్ తదితర సమాచారం ద్వారా ఫిర్యాదుచేయవచ్చు. అరెస్టు చేసిన వ్యక్తుల వివరాలను పోలీసు స్టేషన్‌లో అందరికీ కన్పించేలా ప్రదర్శించాలి. దాంతో ఆ వ్యక్తికి సంబంధించిన బంధుమిత్రులు న్యాయపరమైన చర్యలు తీసుకోవడానికి అవకాశాలు ఉంటాయి. ప్రస్తుతం నిందితుల ఆస్తులను జప్తుచేసే అధికారం ఇడికి ఉన్నట్లే ఆస్తులను జప్తు చేసే అధికారం ఈ కొత్త చట్టప్రకారం దర్యాప్తు అధికారులకు ఉంటుంది. ఈ చట్టంపై భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. చట్టాన్ని లోక్ సభలో ప్రవేశపెట్టినప్పుడే విపక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తంచేశారు. దేశంలో కొందరు ముఖ్యమంత్రులు కూడా ఈ చట్టంపట్ల సానుకూలత వ్యక్తంచేయడం లేదు. ప్రజాస్వామ్యం వర్ధిల్లుతున్న భారతదేశంలో ప్రజలు తమ సమస్యలను పరిష్కారం కొరకు ఆందోళనలు, నిరసనలు లాంటి కార్యక్రమాలు చేపట్టడం సహజం. ఈ చట్టంవల్ల కొన్ని ఇబ్బందులు ఎదురుకావచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రధానంగా బిఎన్ఎస్ చట్టంలోని 226 ప్రకారం ఎవరైనా ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకొంటానని బెదిరించడం ద్వారా అవతలి వ్యక్తితో పని చేయించుకోవాలని ప్రయత్నిస్తే పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకొనే అవకాశాలున్నాయి. నేర స్వభావం కల్గిన వ్యక్తుల విషయంలో పర్వాలేదు కానీ విద్యార్థులు, కార్మికులు, ఎందరో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కొరకుఆత్మార్పణకు ప్రయత్నాలు చేస్తారు. అలాంటి వారిపై ఈచట్టం ప్రకారం కేసులు నమోదయ్యే అవకాశాలున్నట్లు సామాజిక ఉద్యమకారులు ఆందోళన చెందుతున్నారు. ఏదిఏమైనా ఈ నూతన చట్టాలపై విభిన్న అభిప్రాయలు వ్యక్తమౌతున్నాయి. మరింత లోతుగా అధ్యయనంచేసి ప్రజలకు అవగాహనకల్పించి అమలుకు శ్రీకారం చుట్టి ఉంటే బాగుండేదేమో. ఇక ఈ చట్టాలను అమలుచేసే విషయంలో పాలకులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. అవి దుర్వినియోగంకాకుండా చూడాల్సిన బాధ్యతపాలకులపై ఉంది. అదే సమయంలో నేరస్తులు చట్టాల నుండి తప్పించుకోకుండా చూడాలి. అందుకు ఈచట్టాలను అమలుచేసే అధికార యంత్రాంగానిదే కీలక బాధ్యత. గతంలో ఎన్నోచట్టాలు చేశారు. అమలులో త్రికరణశుద్ధి లోపం కారణంగా నేరస్తుల్లో భయభక్తులు లేకుండా పోయాయి. అందుకు నిర్భయ చట్టాన్ని ఉదహరించవచ్చు. ఆ చట్టంతో మహిళలపై జరుగనున్న నేరాలుపూర్తిగా కనుమరుగవుతాయని ఎవరూ ఆశించలేదు కానీ తగ్గుముఖం పడతాయని అందరూ ఊహించారు. కానీ ఆ తరువాత బాగా పెరిగిపోయాయి. ముఖ్యంగా మారిన పరిస్థితులకు అనుగుణంగా పోలీసు శాఖలో కూడా సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉంది.

సంస్కారం, సభ్యత అనేవి ఎక్కడికి వెళ్లినా గౌరవం లభింపచేసే పాస్‌పోర్టులు.



జాన్సన్

సక్రమ మార్గంలో చేసిన పని ఏదైనా సత్ఫలితాలను ఇవ్వకుండా ఉండదు.



సర్‌జె రొనాల్డ్స్

# ప్రజావాక్కు



### కొత్త ప్రభుత్వం ముందు సవాళ్లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాత సీసాలో కొలువైన కొత్త బ్రాండెడ్ సారాయిలా తనని తానే గొప్పగా ప్రమోట్ చేసుకోగలిగిన పరిచయం అక్కరలేని పార్టీ, ఆ పార్టీ సీనియర్‌నేత ఆధ్వర్యంలో బోలెడన్ని సవాళ్లను ముందుపెట్టుకుని కొత్తప్రభుత్వం కొలువుదీరింది. గెలిచినోళ్లకు మాండ్యేటు, ఓడినోళ్లకు మ్యానిపులేటు. ఈ సందేహాలన్నీ పక్కన పెడితే తిరుగులేని పూర్తిస్థాయి మెజారిటీ సాధించుకున్న కూటమికి గత ప్రభుత్వంతో పోలిస్తే ఇప్పుడు బోలెడన్ని సానుకూలాంశాలు ఏర్పడ్డాయి. ముందుగా చెప్పుకోవాల్సింది. ఒకప్పుడు దేశ, రాష్ట్ర ఆర్థికపరిస్థితులను కృంగదీసిన కరోనాలాంటి వైరస్ ప్రభుత్వంలేదు. శాసనసభలో పూర్తిమెజారిటీతో నిర్ణయాధికారానికి అవకాశముంది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### ఎవరూ తక్కువ కాదు

రెండు పర్యాయాలు ఘోర పరాజయం పాలై లోక్‌సభలో కనీసం ప్రతిపక్ష హోదా దక్కించుకోలేకపోయిన కాంగ్రెస్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో పుంజుకుని లోక్‌సభ స్థానాలను గణనీయంగా పెంచుకోగలిగింది. అలాగేపది సంవత్సరాలపాటు ప్రతిపక్షంలో ఉండి తెలంగాణలోను అధికారంలోకి రాగలిగింది. ఎపిలో ఐదు సంవత్సరాలు ప్రతిపక్ష పార్టీగా ఉన్న తెలుగుదేశం 2024 శాసనసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించి అధికార పీఠాన్ని అధిష్టించగలిగింది. రాష్ట్రంలోనూ దేశంలోనూ ఇలా ఎన్నోసార్లు జరిగింది. ప్రతిపక్షంగా ఉన్న పార్టీలు అధికార పక్ష పార్టీలుగా మారిన సందర్భాలు ఉన్నాయి. రాజకీయాల్లో జరుగుతున్న ఈ పరిణామాలను గమనిస్తూకూడా తెలంగాణకు చెందినబిజెపి నాయకులు మూర్ఖంగా మాట్లాడుతున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### సంపదను వెలికి తీయాలి

మనదేశంలో రాజులకాలంలో, బ్రిటిష్ వారికాలంలో నిధులు, నిక్షేపాలు భూగర్భంలో నిక్షిప్తం చేశారు. అదంతా వెలికి తీస్తే మనదేశంలో పేదరికం పోతుంది. అలాగే భూగర్భంలో ఉంటే ప్రయోజనం ఏముంది. కావునా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఈ విషయంపై ఫోకస్ పెట్టాలి. అలాగే మనదేశంలో బంగారం, వెండి, వజ్రాల గనుల అన్వేషణ ప్రభుత్వమే చేపట్టాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### కొత్త చట్టాలపై అవగాహన ఏది?

కొత్త న్యాయ, నేర చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయసాక్షా అధినియమ్ అమలు ప్రారంభమైంది. స్వదేశీ న్యాయవ్యవస్థ ఉండాలనే ఉద్దేశ్యంతో బ్రిటిష్ కాలంనాటి చట్టాలకు స్వస్తిపలికి కేంద్రం వీటిని అమల్లోకి తెచ్చింది. ఇదివరకే ఉన్న జీరో ఎఫ్ఐఆర్ మరింత పక్కాగా కొనసాగించడంతోపాటు పోలీసు స్టేషన్‌కు వెళ్లకుండానే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయడం పౌరులకు ఎంతో ఉపయోగకరం. ఎలక్ట్రానిక్ మాధ్యమాలతో సమన్లుజారీ లాంటి అత్యాధునిక పద్ధతులు కొత్త చట్టాలతో న్యాయవ్యవస్థ పరిధిలోకి రావడంపై సానుకూల స్పందన ఉంది. కొత్త చట్టాలలో సెక్షన్ల కుదింపు వల్ల గందరగోళ పరిస్థితికి తెరదించారు. త్వరితగతిన కేసులు పరిష్కారానికి నూతన చట్టాలు దోహదపడనున్నాయి. కొత్త చట్టాలపై పోలీసులకే కాక సాధారణ ప్రజలకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### మళ్లీ సంకీర్ణ ప్రభుత్వం

అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి ఐదు సంవత్సరాల సమయం ఉన్నా అధికార పీఠంఎక్కిన రెండు రోజులకే ఒక గ్యారంటీని అమలు చేసింది. కాంగ్రెస్ ఆ తరువాత ఏమాత్రం ఆలస్యం చేయకుండా మిగిలిన గ్యారంటీలను అమలు చేసే ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకుంది ప్రభుత్వం. అయితే ఈ గ్యారంటీలను బిజెపి మొదటి నుంచి అవహేళన చేస్తూ ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని అసలవి గ్యారంటీల కావని గారడీలు అంటు విమర్శిస్తూ వచ్చింది. లోక్‌సభ ఎన్నికల ప్రచార సభల్లో కూడా కాంగ్రెస్ గ్యారంటీలపై విష ప్రచారం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో తాను పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు.

-మిథునం, హైదరాబాద్

### కఠిన చర్యలు తీసుకోవాలి

పొగాకును సమాజం నుంచి దూరం చేయగలిగితే 40 శాతం క్యాన్సర్ కేసులను నివారించవచ్చని వైద్యనిపుణులు చెబుతున్నారు. కాబట్టి రైతులు పొగాకుసాగు మానుకొని, ఆహార ఉత్పత్తులవైపు దృష్టి మళ్లించాలి. పాలకులు కూడా పొగాకుని సమాజం నుంచి దూరం చేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ప్లాస్టిక్ సంచుల నిషేధం అమలయ్యేదెన్నడు?

ప్లాస్టిక్ వ్యర్థాలు సరిగ్గా నిర్వ హించబడనప్పుడు తరచుగాసముద్రాలలో చేరుతాయి. అక్కడ అది సముద్ర కాలుష్యాన్ని పెంచుతుంది. సముద్ర జీవులు, పర్యావరణ వ్యవస్థలపై భారీనష్టాన్ని కలిగిస్తుంది. ప్లాస్టిక్ కాలుష్యం ప్రత్యక్ష ప్రభావాలవల్ల ప్రతి సంవత్సరం కనీసం మూడు లక్షల సముద్ర జంతువులు మరణిస్తున్నాయని అంచనా. ప్లాస్టిక్ ఉత్పత్తి, పారవేయడం, మందించడం వలన గ్రీన్‌హౌస్ వాయువులు విడుదలవుతాయి. ఇది గ్లోబల్ వార్మింగ్‌కు దోహదం చేస్తుంది. ప్లాస్టిక్ ఉత్పత్తిని అరికట్టేందుకు ప్రపంచ దేశాలు ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరైన వ్యూహాలను అను సరించడం ద్వారా మన భూమిని ప్లాస్టిక్ రహితం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.



డి.జె.మోహనరావు

ప్రపంచవ్యాప్తంగా ప్రతి నిమిషానికి పది లక్షలకుపైగా ప్లాస్టిక్ సంచులు వినియోగించబడుతున్నాయి. ఇదే వినియోగ విధానాలు వ్యర్థ పదార్థాల నిర్వహణ పద్ధతులు కొనసాగితే 2050 నాటికి పర్యావరణంలో దాదాపు పన్నెండువందల కోట్ల టన్నులకుపైగా ప్లాస్టిక్ చెత్త ఉంటుంది అని ఐక్యరాజ్యసమితి నివేదికలు చెపుతున్నాయి. 2021 నుండి ప్లాస్టిక్ వ్యర్థాలు 7.11 శాతం పెరిగాయి. 2024లో 220 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఏర్పడతాయని ప్లాస్టిక్ ఓవర్‌షూట్ డే 2024 నివేదిక తెలిపింది. ప్లాస్టిక్ ఓవర్‌షూట్ డే అనేది పర్యావరణ కాలుష్యానికి దారితీసే ప్రపంచాన్ని నిర్వహించగల సామర్థ్యాన్ని మించి ఉత్పత్తి చేయబడిన ప్లాస్టిక్ వ్యర్థాల మొత్తాన్ని సూచించింది. చైనా, భారతదేశం, యునైటెడ్ స్టేట్స్, జపాన్ దేశాలు 51 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి చేస్తాయని ఈ నివేదిక తెలిపింది. భారతదేశం 3,91,879 టన్నుల మైక్రోప్లాస్టిక్‌లను విడుదల చేస్తుందని ప్రపంచంలో చైనా (787,069 టన్నులు) తర్వాత జలవనరుల కాలుష్యంలో రెండవ అగ్రగామిగా నిలుస్తుందని స్విస్ ఎర్త్ యాక్షన్ విశ్లేషణలో తేలింది. 2008లో కేవలం ప్లాస్టిక్ బ్యాగ్‌లు, ప్లాస్టిక్ ప్యాకేజింగ్ నిషేధం ద్వారా ప్లాస్టిక్ రహిత దేశంగా ప్రపంచంలోనే మొట్టమొదటి దేశంగా రువాండా నిలిచింది. 1930 ప్రారంభంలో ఇంగ్లాండ్‌లోని నార్త్‌విచ్‌లోని ఒక రసాయన కర్మాగారంలో అనుకోకుండా పాలిథిన్‌ను సృష్టించినప్పుడు సాధారణంగా ఉపయోగించే ప్లాస్టిక్ ఆవిర్భవించింది. మొదటిసారిగా దీనిని రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో బ్రిటిష్ సైన్యం వారి చేతి తొడుగుల కోసం రహస్యంగా ఉపయోగించారు. 1965 నాటికి పాలిథిన్ షాపింగ్ సంచులపై స్వీడిష్ కంపెనీ సెల్లోప్లాస్ట్ పేటెంట్ పొందింది. ఇంజినీర్ స్టెన్ గుస్టాఫ్ తులిన్ రూపొందించిన ప్లాస్టిక్ బ్యాక్ యూరోప్‌లో వస్త్రం, ప్లాస్టిక్‌ను భర్తీ చేసింది. ఐరోపాలో 80 శాతం బ్యాగ్ మార్కెట్‌ను నియంత్రించిన తర్వాత ప్లాస్టిక్ సంచులు విదేశాలకు ఎగుమతి చేయబడ్డాయి. 1979 సంవత్సరం వచ్చే సరికి యునైటెడ్ స్టేట్స్‌లో విరివిగా ఉపయోగించబడ్డాయి. ప్లాస్టిక్ కంపెనీలు సంచులను కాగితం, పునర్వినియోగ సంచుల కంటే అధికంగా విక్రయించడం ప్రారంభించాయి. 1997లో సముద్ర పరిశోధకుడు చార్లెస్ మూర్ 1.6 మిలియన్ చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో తేలియాడే ప్లాస్టిక్ చెత్త గ్రేట్ పసిఫిక్ గార్బేజ్ ప్యాచ్ కనుగొన్నారు. 2019 నాటికి ప్లాస్టిక్ భూగోళం అంతటా వ్యాపించింది. మరియానా ట్రెంచ్‌లో సముద్రపు ఉపరితలం నుంచి 35,849 అడుగుల దిగువన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కణాలు కనిపించాయి. ఒక్కసారి మాత్రమే ఉపయోగించిన తర్వాత పారవేసే ప్లాస్టిక్ వస్తువులను సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అంటారు. ఇవి 50 మైక్రాన్ల కంటే తక్కువమందం కలిగి ఉంటాయి. వాటిని డిస్పోజబుల్ ప్లాస్టిక్స్ అని కూడా పిలుస్తారు. సాధారణంగా వీటిని ప్యాకేజింగ్‌లో ఉపయోగిస్తారు.



వీటిలో కిరాణా సంచులు, ఆహార ప్యాకేజింగ్, సీసాలు, స్ట్రాస్, కంటైనర్లు, కప్పులు, కత్తిపీట లాంటివి ఉన్నాయి. చాలా ప్లాస్టిక్‌లు నేలలో కలవవు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ భూమిలో కలిసిపోయి క్షీణించడానికి సుమారు 700 నుండి వెయ్యి సంవత్సరాలు పడుతుంది. నెమ్మది నెమ్మదిగా మైక్రోప్లాస్టిక్స్ అని పిలువబడే చిన్న ముక్కలుగా విచ్ఛిన్నమవుతాయి. యేటా మిగిలిపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాల్లో కేవలం తొమ్మిది శాతం మాత్రమే రీసైకిల్ చేస్తుండగా మరో 12 శాతం వ్యర్థాలను కాల్చివేస్తున్నారు. మిగిలిన 78శాతం వ్యర్థాలు భూమ్మీద, సముద్రంలోనూ యేటేటా మేటలుగా పేరుకుపోతున్నాయి. సముద్ర పర్యావరణంతోసహా భూసంబంధమైన, జల జీవావరణ వ్యవస్థలపై చెత్తతో నిండిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల ప్లాస్టిక్‌వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడ్డాయి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులవల్ల వచ్చే కాలుష్యాన్ని పరిష్కరించడం అన్ని దేశాలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన పర్యావరణ సవాలుగా మారింది. 2002లో వినాశకరమైన వరదల సమయంలో డ్రైనేజీలకు ప్లాస్టిక్ సంచులు అడ్డుకుంటున్నాయని సన్నని ప్లాస్టిక్ సంచులపై నిషేధాన్ని అమలు చేసిన మొట్టమొదటి దేశంగా బంగ్లాదేశ్ ప్రపంచంలో నిలిచింది. అప్పటి నుండి చైనా, ఇజ్రాయెల్, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్, మొరాకో, కెన్యా, రువాండా, మౌరిటానియా, శ్రీలంక, పాపువా, న్యూగినియా, వనాటు, అల్బేనియా, జార్జియా దేశాలు క్రమక్రమంగా ప్లాస్టిక్ సంచులను నిషేధించాయి. 1979లో హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రం ప్లాస్టిక్ షాపింగ్ బ్యాగ్‌లను నిషేధించిన మొదటి రాష్ట్రంగా ఆవిర్భవించింది. అప్పటి నుండి కొన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను నిషేధించడానికి భారతదేశంలో ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. 2017లో దేశ రాజధాని నగరం ఢిల్లీలో బ్యాగ్‌లు, కత్తులు, కప్పులు, ప్లేట్‌లతో కూడిన నిషేధాన్ని ఆమోదించింది. మనదేశంలో 1 జులై 2022 నుండి దేశవ్యాప్తంగా తక్కువ వినియోగం, అధిక చెత్తను పోసే అవకాశం ఉన్న గుర్తించబడిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల తయారీ, దిగుమతి, నిల్వ, పంపిణీ, అమ్మకం, వినియోగాన్ని నిషేధించింది. నిషేధిత వస్తువుల జాబితాలో ప్లాస్టిక్ కర్రలతో కూడిన ఇయర్‌బడ్స్, బెలూన్‌లకు ప్లాస్టిక్ కర్రలు, ప్లాస్టిక్ జెండాలు, క్యాండి స్టిక్స్, ఐస్‌క్రీమ్‌స్టిక్స్, అలంకరణ కోసం పాలిస్టైరిన్ (థర్మోకోల్) ప్లాస్టిక్ ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, ఫోర్కులు, స్పూన్లు, కత్తులు, స్ట్రా, ట్రేలు, స్వీట్ బాక్సుల చుట్టూచుట్టడం లేదా ప్యాకింగ్ ఫిల్ములు, ఆహ్వాన కార్డులు, సిగరెట్ ప్యాకెట్లు, వంద మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ లేదా పివిసి బ్యానర్‌లు, స్టిరర్లు ఉన్నాయి. ప్లాస్టిక్ ఉత్పత్తుల నుండి వెలువడే విష రసాయనాలు మానవులు, జంతువులలో అనేక ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు సరిగ్గా నిర్వహించబడనప్పుడు తరచుగాసముద్రాలలో చేరుతాయి. అక్కడ అది సముద్ర కాలుష్యాన్ని పెంచుతుంది. సముద్ర జీవులు, పర్యావరణ వ్యవస్థలపై భారీనష్టాన్ని కలిగిస్తుంది. ప్లాస్టిక్ కాలుష్యం ప్రత్యక్ష ప్రభావాలవల్ల ప్రతి సంవత్సరం కనీసం మూడు లక్షల సముద్ర జంతువులు మరణిస్తున్నాయని అంచనా. ప్లాస్టిక్ ఉత్పత్తి, పారవేయడం, మందించడం వలన గ్రీన్‌హౌస్ వాయువులు విడుదలవుతాయి. ఇది గ్లోబల్ వార్మింగ్‌కు దోహదం చేస్తుంది. ప్లాస్టిక్ ఉత్పత్తిని అరికట్టేందుకు ప్రపంచ దేశాలు ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరైన వ్యూహాలను అనుసరించడం ద్వారా మన భూమిని ప్లాస్టిక్ రహితం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. •

# చేనేత రంగానికి చేయూతను అందివ్వాలి

మోటె చిరంజీవి

మానవాళికి వస్త్రాన్ని అందించి నాగరికతను నేర్పిన చేనేత రంగం రోజురోజుకు కష్టాల పాలవుతుంది. ఆర్డర్లు లేక నేతన్నలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దేశంలో వ్యవసాయరంగం తర్వాత రెండవ స్థానాన్ని ఆక్రమించినటువంటి చేనేత రంగంలో కనీస వేతనాలు లేక నేతన్నలు ఇబ్బంది పడుతూ, కార్మికుల కష్టాలను కూడా తీర్చలేకపోతుంది. అగ్గిపెట్టలో ఇమిడే చీరను నేసి ప్రపంచానికి చేనేత కళావైభవాన్ని చాటిచెప్పిన నేతన్నలు అర్థాకలితో అలమటిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో చేనేత వస్త్ర శాఖ పూర్తిగా ఆగిపోయింది. నేతన్నల నుంచివస్త్రాలను సేకరించి ప్రభుత్వం సంస్థలకు అందచేసేందుకు ఏర్పాటు చేసినటువంటి పథకాలన్నీ కూడానిలిచిపోయాయి. ఒక్కస్కూల్‌పిల్లల యూనిఫార్మ్స్ తప్ప ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఆర్డర్లన్నీ ఆగిపోయాయి. దీంతో చేతినిండా పనిలేక వస్త్ర శాఖలోని ఉద్యోగులకు, నేతన్నలకు పని లేకుండాపోయింది. గత ప్రభుత్వంలో అవసరమైనటువంటి వస్త్రాలను నేతన్నల ద్వారానే తయారు చేసేవారు. ఈ విధంగా ప్రతి యేటా రూ.600 కోట్లవరకు విలువైన బట్టల తయారీకి నేతన్నలకు ప్రభుత్వం ఆర్డర్లను ఇచ్చేది. ఫలితంగా రాష్ట్రంలోని సుమారు 35వేల పైచీలుకు నేతన్నలకు ప్రతినెల రూ. 15వేల నుండి రూ.20వేలవరకు ఆదాయంలభించేది. గత ప్రభుత్వంలో నేతన్నలకు ఇబ్బంది లేకుండా వారి జీవనం సాగిందని చెప్పొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినప్పటికీ కేవలం స్కూల్ యూనిఫార్మ్స్ మినహా ఇతర ఆర్డర్లు వారికిఇవ్వలేదు. పాఠశాలలు కూడా తెరుచుకున్నాయి. పనులు లేక నేతన్నలంతా ఖాళీగా ఉన్నారు. తమ జీవనం సాగించడానికి కూలి పనులకు వెళ్లే దుస్థితి దాపురించింది. కాలానికి అనుకూలంగా మన చేనేత కళా కారులు తమ కళను, నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటూ, అంతర్జాతీయంగా ఖ్యాతినిగడిచింది. వివిధ రకాల డిజైన్లను తయారు చేయడంలో నేతన్నలు నైపుణ్యం సాధించారు. పోచంపల్లి వస్త్రాలు అమెరికా, స్విడ్జర్లాండ్, సింగాపూర్, లండన్, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఇవేకాకుండా కాటన్ బెడ్‌షీట్స్, డ్రెస్ మెటీరియల్స్‌కు కూడా అంతర్జాతీయంగా డిమాండ్ ఉంది. రాష్ట్రంలో యూన్సిలరీ వర్కర్లు సహా చేనేత కార్మికులు 40,533 మంది ఉండగా, పవర్‌లూమ్‌పై ఆధారపడి జీవిస్తున్నటువంటి కార్మికులు 35,762 మంది. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్నటువంటి చేనేత సహకార సంఘాలు 336 కాగా రాష్ట్రంలో చేనేత సహకార గ్రూపులు 615, ఇందులో పవర్ లూమ్ సహకార సంఘాలు, 157, గార్మెంట్ సొసైటీలు 122గా ఉన్నాయి. అలాంటి నేతన్నల బతుకు ఆధునిక యంత్రాలతో పోటీపడలేక ఛిద్రమైంది. కళపై ఉన్నటు వంటి మక్కువతో మగ్గం మీద నేసినటువంటి వాటికి గిట్టుబాటు ధర లేక దళారుల దోపిడీకి గురై, మరమగ్గానికి దూరం కావలసినటువంటి పరిస్థితి దాపురించింది. గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టినటువంటి కొన్ని సంక్షేమ పథకాలు కూడా నిలిచిపోయాయి. తెలంగాణ వీవర్స్ ఫండ్ సేవింగ్ అండ్ సెక్యూరిటీ స్కీం కింద నేతన్నలు పొదుపు చేసుకున్న సొమ్ముకు మరో రెండింతలు ప్రభుత్వం కలిపి వారిబ్యాంకు ఖాతాల్లో జమ చేసేది. బట్టల తయారీకి సంబంధించి యార్న్, డైస్, కెమికల్స్, తదితర ముడిసరుకుపై ప్రభుత్వం 40శాతం సబ్సిడీ ఇచ్చేది. రైతు బీమా తరహాలో నేతన్న బీమా స్కీం కింద గత ప్రభుత్వం ఏదైనా కారణం చేత నేతన్నలు చనిపోతే రూ. ఐదు లక్షల బీమాను కుటుంబ సభ్యులకు అందచేసేది. అంతేకాకుండా పావలా వడ్డీ, మార్కెటింగ్ సపోర్ట్, క్యాష్ క్రెడిట్ సపోర్ట్ స్కీం తదితర పథకాలు అన్నీ కూడా ప్రస్తుత ప్రభుత్వంలో నిలిచిపోయాయి. వీటిని తక్షణమే అమలు పరచాలి. గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు ఉపాధి లేమితో రాష్ట్రవ్యాప్తంగా కొంత మంది నేతన్నలు ఆత్మహత్య చేసుకున్నారు. మానవీయ కోణంలో ఆలోచించి ఇప్పటి ప్రభుత్వం నేతన్నలకు అండగా ఉండాలి. వారికి కావలసిన వనరులను సబ్సిడీ కింద సమకూర్చాలి. గతంలో ఉన్న పథకాలన్నీ ఇప్పుడు కూడా వర్తింప చేయాలి. •

# పాఠ్యపుస్తక ప్రణాళికలో సమాజ అవసరాలు



గిరిజ పైడిమర్రి

నేడు ప్రధానంగా చర్చ జరుగుతున్న అంశాలలో విద్యావిధానం ముఖ్యమైంది. పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయం స్థాయి వరకు ఈ విషయమై మేధావులు, విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులలో వారి వారి స్థాయిని బట్టి చర్చ కొనసాగుతున్నది. ఏ పని అయినా విజయవంతంగా చేయడానికి ప్రణాళిక చాలా అవసరం. విద్య కేవలం సర్టిఫికేట్స్ కొరకుకాకుండా సమాజాన్ని అర్థం చేసుకొని, సమాజ ప్రగతికి, వ్యక్తి అభివృద్ధికి తోడ్పడే విధంగా విద్యావిధానం ఉండాలి. అంటే ఆయా సమాజాల అవసరాలు, సమస్యలు దృష్టిలో పెట్టుకొని వాటిని సాధించడానికి వీలుగా పాఠ్యపుస్తకాల ప్రణాళిక ఉండాలి. సమాజ అవసరాలు మారితే పాఠ్యపుస్తకాల ప్రణాళికలో కూడా మార్పులు రావాలి. విద్యాప్రణాళిక రచనలలో సమానత్వం, గుణాత్మకత, నిబద్ధత ఉండాలని కొఠారి కమిషన్ నొక్కి చెప్పింది. 1986నాటి జాతీయ నూతన విద్యా విధానాన్ని అనుసరించి ప్రణాళికలో కొన్ని మౌలిక అంశాలు చేర్చాలి. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర, రాజ్యాంగ బాధ్యతలు, ఏకత్వభావన, జాతీయ సార్వజనీన వారసత్వం-సంస్కృతి, సమసమాజం, ప్రజాస్వామ్యం, లౌకిక చట్టాలు, స్త్రీపురుష సమానత్వం, స్త్రీలను గౌరవించడం, వాతావరణ పరిరక్షణ, పర్యావరణ భావన, సామాజిక రుగ్మతలు, అవరోధాలు, మూఢాచారాల నిర్మూలన చిన్నకుటుంబ భావన, శాస్త్రీయ దృక్పథం ఉండాలి. రాష్ట్ర విద్యాపరిశోధనా సంస్థ ఈ ప్రణాళికను రాష్ట్రమంతటా ప్రచారం చేస్తూ అమలు చేస్తుంది. రాష్ట్రస్థాయిలో వివిధ బోధనాంశాలకు పాఠ్య ప్రణాళికా నిర్మాణ సంఘాలను రాష్ట్రప్రభుత్వం నియమిస్తుంది. ఈ సంఘాలలో ప్రాథమిక స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయివరకు ఆయా విషయాలను బోధించే ఉపాధ్యాయులు, విషయనిపుణులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు మొదలైన వారు సభ్యులుగా ఉంటారు. విస్తృత చర్చల తర్వాత పాఠ్యపుస్తకాలు రూపుదిద్దుకుంటాయి. అవి నాలుగైదేళ్లు అమలులో ఉండి, తిరిగి ఆనాటి అవసరాల మేరకు మళ్లీ కొత్తగా రూపొందించబడతాయి. విద్యావిధానంలో పాఠ్యపుస్తకం ఒక ఆయుధం లాంటిది. దీనిని సమర్థవంతంగా రూపొందించి, ఉపయోగిస్తేనే సామాజికాభివృద్ధి సాధ్యమవుతుంది. దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపొందించబడుతుంది కాబట్టి, పాఠ్యపుస్తకాల ప్రణాళిక సూత్రాలు విద్యార్థులకు అందాలంటే పాఠ్యపుస్తకం రచన చాలా జాగరూకతతో సాగాలి. ముఖ్యంగా పాఠ్యపుస్తకాలను విద్యార్థుల స్థాయిని బట్టి రచించాలి. 29 జులై 2020న కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానాన్ని ప్రకటించింది. మే ఒకటో తేదీన ప్రధాన మంత్రి దీనిని సమీక్షిస్తూ మన విద్యావిధానానికి ఆన్‌లైన్ విద్యాబోధన గుండెకాయలా ఉండబోతుందని ప్రకటించారు. ప్రపంచ స్థాయిని అందుకోవడానికి ఇది దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. కొంత వరకు ఇది నిజమే కావొచ్చు. కానీ ఆన్‌లైన్ బోధనవల్ల విద్యాప్రమాణాలు పెరిగినట్టు ఎక్కడా సాక్ష్యాలు లేవు. ఉపాధ్యాయునికి విద్యార్థికి ఉన్న ప్రత్యక్ష సంబంధాన్ని ఇది



దూరం చేసింది. నూతన విద్యా విధానంలో పేర్కొన్న మరి కొన్ని అంశాలను పరిశీలిస్తే తరగతి గదిలో రూపు దిద్దుకునే దేశ భవిష్యత్తు ఎటుదారి తీస్తుందో తెలికగానే అర్థంచేసుకోవచ్చు. ప్రైమరీ స్థాయిలోనే వృత్తివిద్యాకోర్సులను ప్రవేశపెట్టడం అందులో ఒకటి. డిగ్రీలో మూడేళ్లలో ఎప్పుడైనా విద్యార్థి చదువు మానేసి సర్టిఫికేట్ పొంది వృత్తులను ఎంపిక చేసుకునే విధంగా అవకాశం ఇవ్వడం రెండోది. దీనివల్ల ఏంజరుగుతుంది? పేదల చదువులకు ధనికుల చదువులకుమధ్య అగాధం ఏర్పడుతుంది. చాలావరకు పేద పిల్లలు మాత్రమే మధ్యలో చదువు మానేస్తారు. పేద పిల్లలు వృత్తి నైపుణ్యాల వైపు, ధనికుల పిల్లలు ఉన్నత విద్య, పరిశోధన, పాలనారంగాలవైపు వెళ్లేందుకు మార్గం పడుతుంది. దీనితో దేశంలో పేదరికం మరింత పెరిగే అవకాశంఉంది. ప్రతిభను ప్రాతిపదికను ముందుకు తేవడం మూడోది. దీనివల్ల కింది స్థాయి పిల్లలు అవకాశాలు దోచుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. అంతేకాదు అంబేద్కర్ పుణ్యమా అని ఇప్పటి వరకూ అమలవుతున్న రిజర్వేషన్లు కూడా కోల్పోయే ప్రమాదం పొంచిఉంది. ఇటీవల పాఠ్య పుస్తకాలలో తొలగించిన పాఠ్యాంశాలను గమనిస్తే నేటి యువతరానికి అంతంత మాత్రంగా ఉన్న సైన్సు టెంపర్మెంటు కాస్తాపోతుంది. ఎందుకంటే శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించే ఆవర్తన పట్టిక, శక్తివనరులు మొదలైన పాఠ్యాంశాలను తీసివేశారు. పదవ తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకంలోని ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యానికి సవాళ్లు అనే పాఠాలను తొలగించారు. దీనితో భారతదేశంలో సెక్యులరిజం అంతరించే ప్రమాదం ఉంది. కరోనా వలన విద్యార్థులస్థాయి వెనుకబడి విద్యార్థుల మీద ఒత్తిడి పెరిగిందని అందువలన కొన్ని పాఠ్యాంశాలను తొలగించాలని ఎన్‌సిఇఆర్‌టి అధికారులు వెల్లడించారు. మన విద్యావిధానం అంతర్జాతీయ స్థాయిని అందుకోవాలంటే శాస్త్ర సాంకేతిక జ్ఞానాన్ని అందిపుచ్చు కుంటూ పేద, ధనిక, కులమతాల తారతమ్యాలులేకుండా సమసమాజంవైపు అడుగులువేస్తూ విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుకునేలా పాఠ్యపుస్తకాల రూపకల్పన జరగాలి. విద్యావిధానంలో ఊహలు, కల్పితాలు, రెచ్చగొట్టే విధానాలు చొరబడకుండా చూడాలి. ముఖ్యంగా ఎలాంటి రాజకీయశక్తులు తలదూర్చడం సరికాదు. ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ పాఠ్యపుస్తకాలు అమలులోఉన్నాయి. రాష్ట్రప్రభుత్వ విద్యావిధానంలోనియత, అనియత అని రెండు పద్ధతులున్నాయి. సార్వత్రిక పాఠశాలలు మరో కోవకు చెందుతాయి. ఒకటినుంచి ఐదో తరగతి వరకు ఆయా పాఠ్యపుస్తకాల రచయితలు రాసిన పాఠాలు ఎక్కువగా ఉన్నాయి. ఆరు, ఏడు తరగతులలో కొన్ని ఆయా రచయితలు రాసినవి, మరికొన్ని ఇతర రచయితల రచనల నుంచి తీసుకున్నవి ఉన్నాయి. ఎనిమిదినుంచి పదో తరగతి వరకు ఇతర రచయితల రచనల నుంచి తీసుకొనివాటికి అభ్యాసాలు మాత్రం పాఠ్యపుస్తక రచయితలు రాశారు. ఇవి విద్యార్థుల స్థాయిని బట్టిఉన్నాయా? అన్నది వివాదాంశం. ఆరో తరగతి నుంచి పదో తరగతివరకు పద్యభాగం, గద్యభాగం విడివిడిగా ఉండేవి. ప్రస్తుతం ఉన్న పాఠ్యపుస్తకాలలో పద్య, గద్యభాగా లు రెండూ కలిసే ఉన్నాయి. ఇంతకు మునుపు ఎనిమిదో తరగతిలో ఉన్న ఛందస్సు, సంస్కృత సంధులనుప్రస్తుతం ఆరవ తరగతిలోనే పరిచయం చేశారు. అన్నప్రాసన నాడే ఆవకాయ అన్నం తినిపించినట్టు ఉంది. ఇది పాఠ్యపుస్తకాల రచయితలకు తరగతి గది అనుభవం కంటే ఎస్‌సిఇఆర్‌టి ఆఫీసు అనుభవమే ఎక్కువగా ఉండడం దీనికి కారణం కావచ్చు. ఇకపోతే అన్ని తరగతుల పాఠ్యాంశాలకు సంబం ధించి ఇచ్చిన దాదాపు అన్ని ప్రాజెక్టులు వారి వారి స్థాయిని మించి ఉన్నాయి. ఇది కూడా విద్యార్థులతో వారికి ప్రత్యక్ష సంబంధం లేదనడానికి సాక్ష్యం. తరగతి గది బోధన, విద్యార్థులతో నిరంతరం ప్రత్యక్ష సంబంధం కలిగి ఉన్న ఉపాధ్యాయులు పాఠ్యపుస్తక రచయితలుగా ఉంటే ఇలాం టివి పునరావృతం కాకుండా ఉంటాయి. •

# నీట్ అవకతవకలపై పార్లమెంటులో చర్చించాల్సిందే

## ప్రధాని మోడీకి లేఖ రాసిన రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ,జూలై 2:** నీట్ యుజి పరీక్షల్లో జరిగిన అవకతవకలపై చర్చలు జరపాలని ఇండియా కూటమి నేత రాహుల్‌గాంధీ ప్రధాని మోడీకి లేఖరాసారు. ఓపక్క సిబిఐ నీట్ యుజి అవకతవకలపై దర్యాప్తును ముమ్మరం చేసింది. దర్యాప్తు సంస్థ ఇప్పటివరకూ ఆరుగురిని అరెస్టు చేసింది. బీహార్ పోలీసులు ఈసందర్భంగా తన కుమారుడి విజయంకోసం ఒక బీహార్ వైద్యుడు నాలుగు లక్షల రూపాయలు పరీక్ష జవాబుపత్రం తయారీదారుకు చెల్లించినట్లు గుర్తించారు. భారీ ఎత్తున జరిగిన అవకతవకలపై మూడో తేదీనే చర్చించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. 24 లక్షలమంది నీట్ అభ్యర్థుల ఆకాంక్షల మేరకు తాము చర్చను కోరుతున్నామని, వీరందరికీ ఎన్డీయే ప్రభుత్వం జవాబుదారీ అని ఆయన అన్నారు. మీనేతృత్వంలోనే చర్చ జరగాలన్నది అభ్యర్థుల అభిమతమని అన్నారు. 18వ లోక్‌సభ మొదటి సెషన్ జరుగుతోందని, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరుగుతున్న చర్చ వెనువెంటనే నీట్ యుజి అవకతవకలపై చర్చలు జరిపించాలని కోరారు. ఇప్పటికే ఇండియా కూటమి తరపున తాము అనేక సార్లు నీట్ యుజిపై చర్చ జరగాలని పట్టుబడుతున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వం తమ తప్పును తెలుసుకుని చర్చకు రావాలని కోరారు. ఇదిలా ఉంటే నీట్ పరీక్షలో వెల్లువెత్తిన అవకతవకలపై సిబిఐ తన దర్యాప్తు ముమ్మరంచేసింది. ఐదు రాష్ట్రాల్లో కేసులునమోదు చేసారు. బీహార్, రాజస్తాన్, గుజరాత్‌లలో కూడా కేసులు నమోదయ్యాయి. సిబిఐ మొత్తం ఐదురాష్ట్రాల్లోని కేసులను స్వాధీనంచేసుకుని తన సొంత ఎఫ్ఐఆర్‌ను నమోదుచేసింది. మొత్తం ఆరుకేసులు నీట్‌పరీక్షకు సంబంధించి నమోదయ్యాయి. విద్యాశాఖ సిబిఐకు లేఖరాసిని తర్వాతనే ఏజెన్సీ దర్యాప్తు చేపట్టింది. ఇప్పటి వరకూ ఆరుగురిని అరెస్టుచేసింది. జార్ఖండ్‌లోని హజారిబాగ్‌లోని ఒయాసిస్ స్కూలులో ప్రిన్సిపల్, వైస్‌ప్రిన్సిపల్ ఇద్దరిని సిబిఐ అరెస్టు చేసింది. గుజరాత్‌లోని జెజలరామ్ స్కూలు యజమాని, ఒక జర్నలిస్టును కూడా అరెస్టు చేసారు. పరీక్షల్లో పాస్ చేయించేందుకు జలరామ్ స్కూలు యజమాని పది లక్షలు వొప్పున అభ్యర్థుల నుంచి డిమాండ్ చేసారు. అలాగే ప్రయాగ రాజ్ నైనీ ప్రాంతంలో ఒక వైద్యుడు తన కుమారుడిని గట్టెక్కించేందుకు నాలుగు లక్షల రూపాయలు చెల్లించినట్లు అంగీకరించాడు. ప్రస్తుతం వీరిద్దరూ కూడా పరారీలో ఉన్నారు.



# ఆరు పైసలు క్షీణించిన రూపాయి

## డాలర్ వర్సెస్ రూపాయి 83.50

**ముంబయి,జూలై 2:**డాలరుతో రూపాయి మారకం విలువలు ఆరుపైసలు క్షీణించాయి. మంగళవారం రూపాయి విలువలు 83.50గా కొనసాగాయి. విదేశీ మార్కెట్‌లో డాలర్ కొంతమేర పటిష్టంకావడంతో రూపాయి విలువలు క్షీణించాయి. అంతేకాకుండా ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలపైనా ప్రభావంచూపించాయి. దేశీయ ఈక్విటీలు, విదేశీ ఫండ్ సంస్థలనుంచి పెట్టుబడులు వెనక్కిమళ్లడం, ఇన్వెస్టర్ సెంటిమెంట్లు, విదేశీ ట్రేడింగ్‌కూడా డాలర్‌పైనే ఎక్కువ జరగడంతో రూపాయి విలువలపై ప్రభావం చూపించినట్లు తేలింది. ఇంటర్ బ్యాంకు విదేశీ కరెన్సీ మార్పిడి మార్కెట్‌లో స్థానిక రూపాయి డాలరుకు 83.51వద్ద ప్రారంభం అయింది. ఇంట్రాడేలో 83.47గా నమోదయింది. ఆ తర్వాత 83.56వద్దస్థిరపడింది. చివరకు ట్రేడింగ్‌ముగిసేసమయానికి ఆరుపైసలు క్షీణించి 83.50గా నడిచింది. సోమవారం కూడా రూపాయి 83.44 వద్ద ముగిసింది. అంటే పది పైసలు క్షీణించినట్లు ఫోరెక్స్‌ట్రేడర్లు చెప్పారు. ముడిచమురుధరలపరంగా డాలర్ మరింత పటిష్టం కావడంతో రూపాయి క్షీణత మరింత ఉంటుందని అంచనావేసారు. విదేశీ పెట్టుబడులు ఈక్విటీఫండ్ మార్కెట్లలోకి వస్తే కొంత మేర రూపాయి పటిష్టం అవుతుందని, రానున్న రోజుల్లో డాలరుతో రూపాయి మారకం విలువలు 83.20నుంచి 83.75 మధ్యలోట్రేడ్ కావచ్చని బిఎన్పీ పరిభాస్ ఫోరెక్స్ విశ్లేషకుడు అనూజ్ చౌదరి అన్నారు. ఆరు విదేశీ కరెన్సీలతో పోలిస్తే డాలరు కొంతమేర 0.09శాతం పెరిగింది. ఇక బ్రెంట్ ముడిచమురు ఫ్యూచర్లు 0.76 శాతం పెరిగి బ్యారెల్‌కు 87.26 డాలర్లుగా నడిచింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు క్యాపిటల్ మార్కెట్లలో ఎక్కువ అమ్మకాలకే మొగ్గుచూపించారు. 426.03కోట్ల విలువైన షేర్లను అమ్ముకున్నారు.

# కుష్వాహాకు రాజ్యసభ ఆఫర్..

## ఆర్ఎల్ఎఫ్ నేతకు ఎన్డీయే పక్షాల బంపరాఫర్

**పాట్నా,జూలై 2:** జెడియుమాజీ సీనియర్ నేత ప్రస్తుత రాష్ట్రీయలోకమోర్చా అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహాకు ఎన్డీయే రాజ్యసభ సభ్యునిగా ఎంపికచేస్తోంది. వచ్చే 2025 అసెంబ్లీ ఎన్నికల కోసం రాజకీయ పార్టీలన్నీ కూడా బీహార్‌లో అత్యధికంగా ఉన్న కుష్వాహా ఓటు బ్యాంకును చేజిక్కించుకునేందుకు ఇపుడు ఉపేంద్ర కుష్వాహకు ఎన్డీయే గ్యాలం వేస్తోందని తెలుస్తోంది. వాస్తవానికి ముందు ఆర్జేడీ ఎమ్మెల్సీపై అనర్హత వేటు పడిన తర్వాత ఆస్థానం ఆర్ఎల్ఎఫ్‌కు కేటాయిస్తారని భావించారు. అయితే కేంద్ర మంత్రిగాపనిచేసిన అనుభవం ఉండటంతో కుష్వాహాను రాజ్యసభకు ఎంపికచేస్తున్నట్లు తేలింది. ఇదిలా ఉంటే మరో జెడియుసీనియర్ నాయకుడు భగవాన్‌సింగ్ కుష్వాహ మంగళ వారం ఎమ్మెల్సీ ఎన్నిక కోసం తన నామినేషన్ పత్రాలను దాఖలుచేసారు. ఉప ముఖ్య మంత్రులు సామ్రాట్‌చౌదరి, విజయ్‌కుమార్ సిన్హాలు కూడా ఎమ్మెల్సీ అభ్యర్థి వెంట ఉన్నారు. గడచిన లోక్‌సభ ఎన్నికల్లో బిజెపితో జరిగిన సీట్ల పంపకంలో కుష్వాహా పోటీచేసినా ఓటమి పాలయ్యారు. అయితే ఆర్ఎల్ఎం చీఫ్ మీడియాతో మాట్లాడుతూ తనను రాజ్యసభకు పంపిస్తున్నట్లు ఎన్డీయే భాగస్వాములు చెప్పారని వెల్లడించారు. బిజెపి, నితీష్‌జీ, మాంఝిజీ, చిరాగ్‌పాశ్వాన్‌జీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గడచిన ఏడాదిగా



ఆయన జెడియు నుంచి వైదొలగడమే కాకుండా ఎమ్మెల్సీ స్థానానికి కూడా రాజీనామా చేసారు. ఇపుడు మీసా భారతి లోక్‌సభకు రావడంతోను, వివేక్‌ఠాకూర్ కూడా బిజెపినుంచి లోక్‌సభకు రావడంతో ఉప ఎన్నికలు అనివార్యం అవుతున్నాయి. అందు వల్లనే ఇపుడు కుష్వాహ తనకు రాజ్యసభ ఖాయం అన్న ధీమాతో ఉన్నారు. ఇదిలా ఉంటే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, రాంబలిసింగ్ చంద్ర వంశిపై అనర్హత వేటు వేసారు. అదటుంచితే ఈసారి ఎన్నికలకు ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి ఆర్జేడి ఎవ్వరినీ పోటీ పెట్టకపోవడం విశేషం. మంగళవారం ఎమ్మెల్సీ నామినేషన్ల దాఖలుకు చివరిరోజుకాగా ఉపసంహరణ కూడా శుక్రవారం చివరిరోజు. ఓటింగ్ ఈనెల 12వ తేదీ జరుగుతుంది.

# నెదర్లాండ్స్ ప్రధానిగా మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్

## డిక్ స్కూఫ్ ప్రధానిగా ప్రమాణ స్వీకారం

**హేగ్(నెదర్లాండ్స్), జులై 2:** డచ్ నిఘా వ్యవస్థ మాజీ చీఫ్ డిక్ స్కూఫ్ నెదర్లాండ్స్ ప్రధాన మంత్రిగా మంగళవారం ప్రమాణస్వీకారం చేసారు. గతంలో ఎన్నడూలేనంతగా కఠినమైన ఇమ్మిగ్రేషన్; శరణార్థి విధానాలను అమలు చేస్తామని ప్రకటించారు. 67 ఏళ్ల డిక్ స్కూఫ్ ప్రస్తుత ప్రధాని మార్క్ రూట్ట్‌పై గెలిచారు. అంతేకాకుండా మార్క్‌రూట్ట్ నాటోకు తదుపరి సెక్రటరీ జనరల్‌గా వెళుతున్నారు. 14 ఏళ్ల తర్వాత నాటో సెక్రటరీ జనరల్‌పదవి నెదర్లాండ్స్‌కు వచ్చింది. ప్రధాన కార్యాలయం కూడా హేగ్‌లోనే ఉంది. మొట్టమొదటిసారిగా రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఏఒక్క రాజకీయ పార్టీకి చెందని మాజీ అధికారి డచ్ దేశం ప్రధానమంత్రిగా ప్రమాణం చేసారు. స్కూఫ్ గతంలో కౌంటర్ టెర్రర్‌చీఫ్‌గా పనిచేసారు. అలాగే ఆదేశ ఇమ్మిగ్రేషన్ క్రమబద్ధీకరణ విభాగం చీఫ్‌గా కూడా కొనసాగారు. డచ్ రాజు కింగ్ విల్లెమ్ అలెగ్జాండర్ దేశ కొత్తప్రభుత్వం చేత ప్రమాణంచేయించారు. ఇస్లాం వ్యతిరేక పార్టీ ఏడునెలల క్రితం జరిగిన ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచింది. కొత్తప్రధాని డిక్ స్కూఫ్‌తోపాటు



మరో 15 మంది మంత్రులు కూడా ప్రమాణం చేసారు. గీర్ట్‌వైల్డర్స్ పార్టీ భారీ ఎత్తున మెజార్టీ స్థానాలు గెలిచినా ప్రభుత్వం ఏర్పాటుకు 223 రోజులు పట్టింది. కొన్ని అంశాలకు సంబంధించి డిక్‌స్కూఫ్ ఒక అడుగు వెనక్కివేయడంతో ప్రధాని పదవి ఖరారు అయింది. ఇస్లామిక్ పాఠశాలలు, మసీదులు, ఖురాన్‌పై నిషేధం ఉపసంహరణకు కలిసి రావాలని తేల్చింది. తన సంకీర్ణ భాగస్వాములను సంతృప్తిపరిచేందుకు యూరోపహజనిర్ణయాలను కొంత సడలించుకోవాల్సి వచ్చింది. దీనితో సంకీర్ణంలోని ఫేమర్స్ పార్టీ బిబిబి, లిబరల్ కన్సర్వేటివ్ వివిడి, కొత్త అవినీతి వ్యతిరేక ఎన్ఎస్‌సి పార్టీలు ప్రధాని రేసునుంచి తప్పుకుంటామని హామీ ఇచ్చాయి. వాస్తవానికి ప్రధాని రేసులో స్కూఫ్ ఐదో వ్యక్తిగా నిలిచారు. వైల్డర్స్ పార్టీమొదటి ఛాయిస్ రొనాల్డ్ ప్లాస్టర్క్ కాగా ఆయన మెడికల్‌పేషెంట్ మోసం కేసు ఒకటి ఎదుర్కొంటుండటంతో వెనక్కి తగ్గారు. మంత్రుల్లో ఫెంకే వీర్‌స్మా వ్యవసాయ శాఖబాధ్యతలు స్వీకరిస్తూ తన మాతృభాష ఫ్రిసియన్‌లో డిక్లరేషన్ ఇచ్చారు. ప్రమాణ స్వీకారం అనంతరం స్కూఫ్ మాట్లాడుతూ తాను నెదర్లాండ్స్ ప్రజలందరి తరపున ప్రధానిగా ఉండాలని అభిలషిస్తున్నట్లు తెలిపారు. కేవలం ఒక్క వైల్డర్స్ అభ్యర్థిగా మాత్రమే కొనసాగనని స్పష్టంచేసారు. దేశంలో కఠినతరమైన ఇమ్మిగ్రేషన్; శరణార్థుల కట్టడి విదానం అమలు చేస్తామని వెల్లడించారు.

# పూరీ జగన్నాథ రథయాత్రకు రెండురోజుల సెలవులు

## ఒడిశా సీఎం మోహన్‌చరణ్ మాఝీ వెల్లడి



**పూరి,జులై 2:** ఒడిశాలో అత్యంత వైభవంగా జరిగే పూరీ జగన్నాథ రథయాత్రకు సంబంధించి రెండురోజుల శెలవులు ప్రకటించారు. ఈనెల 7,8 తేదీల్లో పూరీ జగన్నాథ రథయాత్రకు 53 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేకించి రెండురోజుల శెలవులు ప్రకటించారు. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ఈ ప్రకటనచేసారు. జగన్నాథుడు ఆయన సోదరిలు యాత్రకు అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. రెండురోజులపాటు జరిగే ఈ యాత్రలో 1971లో మాత్రమే నిర్వహించారు. రథయాత్ర రెండురోజులపాటు జరుగుతుందని, అధికారులందరినీ కూడా ప్రభుత్వ శెలవు దినాలుగా ప్రకటించాలని సూచించినట్లు చెప్పారు. ఈ వేడుక సజావుగా ఎలాంటి సమస్యలు రాకుండా నిర్వహించాలని, ఒడిశా, పూరీ రెండుప్రాంతాలకు కూడా ప్రతిష్టాత్మకమని మాఝీ వెల్లడించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రథయాత్ర వేడుకల్లో పాల్గొనేందుకు వస్తారని, ఈనెల 6వతేదీ పూరికి వస్తారని జగన్నాథ రథ యాత్రలో పాల్గొంటారని అన్నారు. నబాఝూ ఐ బానా దర్శన్; నేత్ర ఉత్సవ, గుండీచా యాత్రలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగేందుకు అన్ని ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఇద్దరు డిప్యూటి సిఎంలు కెవి సింగ్‌దేవ్, ప్రవతి పరీదాలతోపాటు అనేక మంది మంత్రులు, సీనియర్ అధికారులు రథయాత్ర సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# మాకు 80 సీట్లు వచ్చినా ఇవిఎంలను విశ్వసించం

## ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్

**న్యూఢిల్లీ, జులై 2:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరుగుతోన్న చర్చల్లో విపక్ష నేతలు మోడీ సర్కార్‌పై విరుచుకుపడుతున్నారు. తాజాగా ఎస్పీ అధినేత, ఎంపి అఖిలేష్‌యాదవ్ పేపర్‌లీక్, ఇవిఎంలు, అయోధ్య ఎన్నికల ఫలితాలు, ఉత్తరప్రదేశ్‌లో అవినీతి గురించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో 400 సీట్లు అంటు వారు ప్రచారం చేశారు. కానీ ప్రజలు మాకు నైతిక విజయం కట్టబెట్టారు. ప్రస్తుత ప్రభుత్వం ఎక్కువకాలం ఉండదని అంతా చెబుతున్నారు. వ్యక్తిగత లక్ష్యాల ఆధారంగా దేశాన్ని నడిపించలేరు అని



బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఉత్తరప్రదేశ్‌లో జరుగుతోన్న అవినీతి గురించి మాట్లాడుతూ అభివృద్ధి పేరిట దోపిడీ జరుగుతోందన్నారు. ఒకప్పుడు తాము నిర్మించిన రోడ్లపై విమానాలు దిగాయని, కానీ ఇప్పుడు ప్రధాన నగరంలో పడవలు తిరుగుతున్నాయని ఎద్దేవా చేశారు. ఇదేం స్మార్ట్ సిటీనో అంటూ ప్రభుత్వ పథకాలపై విమర్శలు గుప్పించారు. నీట్ అవకతవకలపై మాట్లాడుతూ అసలు పేపర్ లీక్‌లు ఎందుకు జరుగుతున్నాయి? యువతకు ఉద్యోగాలు ఇవ్వొద్దనే ఉద్దేశంతో ప్రభుత్వమే ఇలాంటి చర్యలకు ఒడిగడుతోంది అని మండిపడ్డారు. ఇవిఎంలపై నాకు ఎప్పుడూ నమ్మకం లేదు. మాకు 80కి 80 సీట్లు వచ్చినా ఆ నమ్మకం కుదరదు. ఇవిఎంల సమస్య ఇంకా అలాగే ఉంది అని ఆందోళన వ్యక్తం చేశారు. అయోధ్యలో బిజెపి ఓటమి పరిణితి సాధించిన ఓటరు విజయమని వ్యాఖ్యానించారు. కులగణనకు మేం అనుకూలం. అలాగే అగ్నివీర్ స్కీమ్‌ను మేం ఎప్పటికీ అంగీకరించం. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దానిని రద్దు చేస్తాం. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించలేదు. ఉద్యానవన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలి అని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. లోక్‌సభలో తాను చేసిన ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందించారు. మోడీ ప్రపంచంలో నిజాలను చెరిపేస్తారు. కానీ వాస్తవ ప్రపంచంలో అది సాధ్యం కాదు. నేను చెప్పాలనుకున్న నిజం చెప్పాను. వారు కావాలంటే అంతా తొలగించుకోనీ. నిజం ఎప్పటికీ నిజమే అని రాహుల్ స్పష్టం చేశారు. తన ప్రసంగంలోకి కొన్ని మాటలను తొలగించడంపై స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. దాని గురించి తెలిసి దిగ్భ్రాంతికి గురైనట్లు తెలిపారు. ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు.

# రాహుల్ వ్యాఖ్యలు రికార్డుల నుంచి తొలగింపు

## స్పీకర్‌కు ప్రతిపక్ష నేతలేఖ!


**న్యూఢిల్లీ, జులై 2:** రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్‌సభలో జరిగిన చర్చలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మోడీ సర్కారుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. అయితే రాహుల్ ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించారు. ఈ మేరకు లోక్‌సభ సెక్రటేరియట్ తాజాగా వెల్లడించింది. స్పీకర్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. హిందువులు, ప్రధాని మోడీ,బీజేపీ, ఆర్ఎస్ఎస్, అగ్నివీర్, నీట్ పరీక్షల్లో అక్రమాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలను తొలగించినట్లు వివరించింది. తన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించడంపై రాహుల్ గాంధీ విస్మయం వ్యక్తం చేశారు. తన స్పీచ్ నుంచి తొలగించిన భాగాలు, వ్యాఖ్యలకు సంబంధించి లోక్‌సభలో విపక్షనేత,కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు.తన ప్రసంగంలో తొలగించిన వ్యాఖ్యలను పునరుద్ధరించాలని స్పీకర్‌కు రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు. తన ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను రికార్డుల



నుంచి తొలగించిన తీరు తనకు దిగ్భ్రాంతి కలిగించిందని, ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి విరుద్ధమని లేఖలో రాహుల్ పేర్కొన్నారు. కాగా, లోక్‌సభ ప్రసంగంలో రాహుల్ వ్యాఖ్యలపై పాలకపక్ష నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.రాహుల్ గాంధీ పార్లమెంట్ వేదికగా తప్పుడు సమాచారం అందించారని బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ మండిపడ్డారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం, ప్రజలను తప్పు దారి పట్టించేందుకు పార్లమెంట్ వేదిక కారాదని బయటపెట్టారని మనోజ్ తివారీ పేర్కొన్నారు. సభా వేదికపై అసత్యాలు మాట్లాడితే వాటిని రికార్డుల నుంచి తొలగించడం సభా సంప్రదాయాల్లో భాగమని బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ స్పష్టం చేశారు.

# 31యేళ్ల తర్వాత చిక్కిన ముంబయి అల్లర్ల నిందితుడు..

**ముంబయి, జులై 2:** మూడు దశాబ్దాల క్రితం నాటి ముంబయి అల్లర్ల కేసులో తప్పించుకు తిరుగుతున్న ఓ నిందితుడు ఎట్టకేలకు చిక్కాడు. గుట్టుచప్పుడు కాకుండా ఇంటికి వెళుతుండగా పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 1993లో ముంబయిలో అల్లర్లు చెలరేగాయి. ఆ సమయంలో నగరంలో చట్టవిరుద్ధంగా జనాలను పోగు చేసిన కేసుతో పాటు ఓ హత్య ఘటనలో సయ్యద్ నాదిర్ షా అబ్బాస్ ఖాన్ (65) అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం బెయిల్‌పై విడు



దలైన అతడు అప్పటి నుంచి కనిపించకుండా పోయాడు. దీంతో కోర్టు అతడిని పరారీలో ఉన్న నిందితుడిగా ప్రకటించి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. సెంట్రల్ ముంబయి సేవ్రీలోని నిందితుడి ఇంటికి పోలీసులు అనేకసార్లు వెళ్లినా ఆచూకీ గుర్తించలేకపోయారు. చివరకు బంధువుల ఫోన్ల రికార్డులను పరిశీలించగా ఎట్టకేలకు ఆచూకీ లభ్యమైంది. జూన్ 29న తన ఇంటికి వెళుతున్నట్లు సమాచారం అందింది. దీంతో ప్రణాళిక ప్రకారం వ్యవహరించిన పోలీసులు వలపన్ని అతడిని అరెస్టు చేశారు. 1993 కేసులో నిందితుడిని మళ్లీ అరెస్టు చేశామని, తదుపరి విచారణ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# అమెరికాలో బిలియన్ డాలర్ల స్కామ్‌లో భారతీయులకు జైలు

**న్యూయార్క్, జులై 2:** అమెరికాలో భారత సంతతి వ్యాపారవేత్తలు బిలియన్ డాలర్ల స్కామ్‌కు పాల్పడినట్లు తేలడంతో జైలుశిక్ష విధించారు. ఒకప్పుడు చికాగోలోనే అత్యంత వేగంగా ఎదిగిన స్టార్టప్ మోసాలకు పాల్పడినట్లు ఈ సందర్భంగా న్యాయస్థానం పేర్కొంది. ఔట్‌కమ్ హెల్త్ పేరిట రిషి షా, శ్రద్ధా అగర్వాల్ ఓ హెల్త్ మీడియా సంస్థను 2006లో ఏర్పాటు చేశారు. ఈ కంపెనీ డాక్టర్ల వద్ద స్క్రీన్‌లు, టాబ్లెట్లను ఏర్పాటు చేసింది. వీటిల్లో పేషెంట్లను టార్గెట్ చేసుకొని వివిధ కంపెనీల మెడికల్ అడ్వర్టైజింగ్ ప్రకటనలు ప్రసారం చేసేది. ఈ సృజనాత్మక ఆలోచనకు అమెరికాలో మంచి స్పందన లభించింది. దేశవ్యాప్తంగా కంపెనీకి కాంట్రాక్టులు లభించాయి. 2010లో ఆ దేశ టెక్, హెల్త్‌కేర్ ఇన్వెస్ట్‌మెంట్లలో ఉన్నత స్థానానికి చేరింది. దీంతో భారీ పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించింది. గోల్డ్‌మన్ సాక్స్, ఆల్ఫాబెట్, జెబి ప్యాట్రిక్స్ వెంచర్



క్యాపిటల్స్ వంటి సంస్థలు భారీగా ఇన్వెస్ట్‌మెంట్లు చేశాయి. చికాగో కార్పొరేట్ సర్కిల్స్‌లో షా అప్పట్లో ఓ స్టార్ అయిపోయాడు. కానీ, రిషి, శ్రద్ధా, సిఎఫ్ఓ బ్రాడ్ పార్డీలు కంపెనీ ఆపరేషనల్, ఫైనాన్షియల్ కార్యకలాపాలను పెంచి చూపిస్తున్నట్లు గుర్తించారు. కంపెనీ డెలివరీ చేయగలిగిన స్థాయి కంటే ఎక్కువగా వాణిజ్య ప్రకటనల ఇన్వెంటరీని విక్రయిస్తున్నట్లు తేలింది. ఫార్మా జెయింట్ నోవో నార్డిస్క్, మరికొన్ని కంపెనీలు ఈ అంశాన్ని గుర్తించాయి. మరోవైపు షా విలాసవంతమైన జీవనశైలి ఇన్వెస్టర్లలో అనుమానాలు పెంచింది. అతడు 10 మిలియన్ డాలర్లు వెచ్చించి ఇల్లు కొనుగోలు చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై వాల్‌స్ట్రీట్ జర్నల్ 2017లో కథనం ప్రచురించింది. ఆ తర్వాత గోల్డ్‌మన్ సాక్స్, ఆల్ఫాబెట్ వంటి ఇన్వెస్టర్లు కోర్టులో కేసు ఫైల్ చేశారు. షాపై 2023 ఏప్రిల్‌లో డజను కౌంట్స్‌కుపైగా మనీ లాండరింగ్ కేసు నమోదైంది. మిగిలిన ఇద్దరిని కూడా దీనిలో భాగస్వాములను చేశారు. ఈ కేసు విచారణ జరిపిన న్యాయస్థానం జూన్ 26 నుంచి షాకు ఏడేళ్ల ఆరు నెలలు, జూన్ 30 నుంచి శ్రద్ధాకు మూడేళ్ల హాఫ్‌వే హౌస్‌లో ఉండేలా, పార్డీకి రెండేళ్ల మూడు నెలల జైలు శిక్ష విధించింది. మరోవైపు తాను చేసిన పనికి సిగ్గుపడుతున్నట్లు షా తన నేరం అంగీకారంలో వెల్లడించారు.

# కేజ్రీవాల్ అరెస్టుపై సీబీఐకి ఢిల్లీ హైకోర్టు నోటీసులు!



**న్యూఢిల్లీ, జులై 2 :** ఎక్సైజ్ పాలసీ కేసులో సీబీఐ అరెస్టును వ్యతిరేకిస్తూ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు తాజాగా దర్యాప్తు సంస్థకు ఆదేశాలు జారీ చేసింది. కేజ్రీవాల్ అరెస్టుపై సమగ్రమైన సమాధానం ఇవ్వాలంటూ సీబీఐకి హైకోర్టు మంగళవారం నోటీసులు ఇచ్చింది. రిజాయిండర్ ఏదైనా ఉంటే రెండ్రోజుల్లోను, సమగ్రసమాధానం 7రోజుల్లోనూ తమకు సమర్పించాలని జస్టిస్ నీనా బన్సాల్ కృష్ణతో కూడిన హైకోర్టు బెంచ్ ఆదేశించింది. తదుపరి విచారణను జులై 17వ తేదీకి వాయిదా వేసింది. కాగా, విచారణ సందర్భంగా అరవింద్ కేజ్రీవాల్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి తన వాదనను వినిపిస్తూ, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ ను సీబీఐ అరెస్టు చేయాల్సిన అవసరమేమి లేదని అన్నారు. సీబీఐ 2022 ఆగస్టులో ఎఫ్ఐఆర్ నమోదు చేసిందని, 2023 ఏప్రిల్‌లో సమన్లు పంపి 9గం.ల సేపు ప్రశ్నించిందని, అప్పట్నించీ సీబీఐ చేసిందేమీ లేదని,ఎప్పుడో ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఇప్పుడు అరెస్టు చేసిందన్నారు. అరెస్టు మెమో అంటే కనీసం కొన్ని కారణాలైన ఉండాలని, ఏ కారణంతో చర్యతీసు కుంటున్నారనేది ఉండాలని వాదించారు. నిందితుడు ఉగ్రవాది అయినా, పరారయ్యే అవకాశం ఉన్నా అరెస్టు చేయవచ్చని అన్నారు. ఎక్సైజ్ పాలసీ కేసులో తనక్లయింట్ జ్యూడిషియల్ కస్టడీలో ఉన్నందున ఆయనను అరెస్టు చేయాల్సిన అవసరం లేదని సింఘ్వి వాదించారు. అరెస్టు మెమో సైతం కేవలం ఒక పేరాలో, అది కూడా నాలుగు లైన్లలో ఉందని కోర్టు దృష్టికి తెచ్చారు.

# అప్పడే హెచ్చరికలు.. అంతలోనే బాంబుల మోత..

## ఖాన్‌యూనిస్‌లో విధ్వంసం: 9 మంది మృత్యువాత, 50మందికి పైగా గాయాలు

**ఖాన్‌యూనిస్, జులై 2:** దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్ నగరం మరోసారి బాంబులతో దద్దరిల్లింది. హమాస్ ఉగ్రవాదులే లక్ష్యంగా ఇజ్రాయెల్ సేనలు మెరుపుదాడికి దిగాయి. స్థానిక ప్రజలను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని ఆదేశించిన గంటల వ్యవధిలోనే ఐడిఎఫ్ తుపాకుల మోత మోగించింది. ఈ కాల్పుల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయినట్లు పాలస్తీనా ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు, ఇద్దరు మహిళలు ఉన్నట్లు తెలిపారు. 50 మందికిపైగా సామాన్య ప్రజలకు గాయాలైనట్లు పేర్కొన్నారు. ఖాన్ యూనిస్ నగరాన్ని ఖాళీ చేయాలంటూ స్థానిక పాలస్తీనియన్లను ఇజ్రాయెల్ సోమవారమే ఆదేశించింది. అంతలోనే దాడులకు పాల్పడటం గమనార్హం. ఖాన్ యూనిస్ నుంచి ఇజ్రాయెల్ సరిహద్దు ప్రాంతాలపై హమాస్ ఉగ్రవాదులు రాకెట్లతో దాడులకు దిగారని, అందుకే ప్రతిదాడులు చేయాల్సి వచ్చిందని టెల్‌అవీవ్ సమర్థించుకుంటోంది. ఖాన్ యూనిస్‌లోని నిస్సార్ ఆస్పత్రిలో ఉగ్రవాదులు ఉన్నారని పసిగట్టిన ఇజ్రాయెల్ సేనలు సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత అక్కడికి చేరుకున్నాయి. ఖాళీ చేయాలని ముందే హెచ్చరించినందున కాల్పులకు దిగాయి. అప్పటికే చాలావరకు రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించామని, ఈ ప్రక్రియ చివరి దశలో ఉండగానే సైన్యం బాంబుదాడులు చేసిందని నిస్సార్ ఆస్పత్రి డైరెక్టర్ తెలిపారు. దీనివల్లే 9 మంది ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. మరోవైపు అక్కడికి దగ్గర్లోని యూరోపియన్ ఆస్పత్రి చుట్టుపక్కల భవనాలపైనా ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. ఆ భవనాలన్నీ నేలమట్టమయ్యాయి. అయితే, ఈ దాడుల్లో ఇప్పటివరకు ఎంతమంది ప్రాణాలు కోల్పోయారన్న దానిపై స్పష్టత లేదు. ఖాన్ యూనిస్ జనాభా 14 లక్షలు. గాజా జనాభాలో సగం ఇక్కడే ఉండేది. హమాస్ అంతమే లక్ష్యం గా గత యేడాది అక్టోబర్ 7న యుద్ధం మొదలు పెట్టిన ఇజ్రాయెల్.. డిసెంబరులో ఈ నగరంపైకి సేన లను పంపించింది. హమాస్ ఉగ్రవాదులకు కీలక స్థావరంగా ఉన్న ఈ ప్రాంతాన్ని జల్లెడ పట్టింది. ఒకప్పుడు భారీ భవంతులు, వాణిజ్య సముదా యాలతో కళకళలాడిన ఈ నగరం.. ఇజ్రాయెల్ దాడులతో నామరూపాల్లేకుండా పోయింది. ఖాన్‌యూనిస్ ప్రాంతం నుంచి తమ సైన్యాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ఇజ్రాయెల్ దళాలు ఈ యేడాది ఏప్రిల్‌లో ప్రకటించాయి. దీంతో కొన్ని నెలలుగా తమ నివాసాలకు దూరంగా తలదాచుకున్న వేలకుటుంబాలు సొంతగూటికి తిరిగి చేరుకున్నాయి. ఈ తరుణంలో ఇజ్రాయెల్ మరోసారి దాడులకు దిగడంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు.



# విమానంలో కుదుపులు.. ఓవర్‌హెడ్ బిన్‌లో ఇరుక్కుపోయిన ప్రయాణికుడు

**మాడ్రిడ్, జులై 2:** ప్రయాణిస్తోన్న విమానంలో ఒక్కసారిగా కుదుపులు రావడంతో ప్రయాణికులంతా భయభ్రాంతులకు గురయ్యారు. ఆ కుదుపుల తీవ్రతకు కొందరు సీట్లలో నుంచి ఎగిరిపడ్డారు. ఒక వ్యక్తి ఏకంగా ఓవర్‌హెడ్ బిన్ వద్ద ఇరుక్కుపోయాడు. మిగతా ప్రయాణికులు అతడిని కిందికి దించుతున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటనలో 30 మందికి పైగా గాయపడ్డారు. విమానయాన సంస్థ ఎయిర్ యురోపాకు చెందిన బోయింగ్ విమానం 325 మంది ప్రయాణికులతో స్పెయిన్ నుంచి ఉరుగ్వేకు బయల్దేరింది. ఆ సమయంలో ఒక్కసారిగా కుదుపులకు లోనయింది. ప్రయాణికులు ఎగిరపడడమే కాకుండా సీలింగ్ ప్యానెల్, సీట్లు దెబ్బతిన్నాయి. చిన్నారులు భయంతో ఏడుపు లంకించుకున్నారు. ఈ ఘటనతో విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. బ్రెజిల్‌లోని నాటల్ ఎయిర్‌పోర్టులో దింపారు. దీనిపై ఎయిర్ యురోపా సంస్థ స్పందించింది. విమానం సురక్షితంగా ల్యాండ్ అయిందని, గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నామని తెలిపింది. ఈ ఘటనపై ఓ ప్రయాణికుడు మాట్లాడుతూ ఐరోపా టూర్ ముగించుకుని తాను స్వదేశానికి తిరిగి వస్తున్నప్పుడు ఇలా జరిగిందని చెప్పారు. మార్గ మధ్యంలో ఉండగా కుదుపుల గురించి కెప్టెన్ వార్నింగ్ ఇచ్చారు. సీట్‌బెల్ట్ బిగించి పెట్టుకోవాలని సూచించారు. సీట్‌బెల్ట్ సరిగా పెట్టుకోనివారు గాల్లోకి ఎగిరిపడ్డారు. ఆ అనుభవం భయానకంగా అనిపించిందని మరో ప్రయాణికుడు వెల్లడించారు. ఇదిలా ఉంటే ప్రయాణికులను తరలించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు విమానయాన సంస్థ వెల్లడించింది.



# టాఫే మోటార్స్‌తో సహకారానికి డాయిట్స్ ఒప్పందం

విశాఖపట్నం, జూలై 2, ప్రభాతవార్త



భారతీయ వ్యవసాయక గ్రూప్ టాఫే మోటార్స్ అండ్ ట్రాక్టర్స్ లిమిటెడ్‌తో సహకారాన్ని ప్రకటించడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్దగా ప్రగతి సాధిస్తున్న మార్కెట్లలో ఒకటైన భారతదేశంలో డాయిట్స్ తన ప్రణాళికలను విస్తరించనున్నట్లు తెలిపింది. టాఫే అనుబంధ సంస్థ అయిన టాఫేమోటార్స్ ప్రపంచం లోనే అతిపెద్ద ట్రాక్టరుదారులలో ఒక టి 2023 లో భారత ఆర్థికరంగం 6నుంచి 7 శాతం మేరకు ప్రగతి సాధించింది. 2050నాటికి భారతదేశపు జిడిపి నాలుగింతలవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ బలమైన ప్రగతి సాధించడంలో వ్యవసాయం నిర్మాణ రంగాలు పెద్ద పాత్ర పోషించనున్నాయి. దీర్ఘకాల సహకారానికి ప్రారంభంగా అన్ని ఉద్గార ప్రమాణాల్లోనూ ఈభూపు తయారు చేసే విస్తృత స్థాయి ఇంజన్లను మరింత పెంచడం పరిపుష్టం చేయడానికి కాను టాఫే మోటార్స్ వారు డాయిట్స్ తో 2.2బి. 2.2బి విభాగాల్లో 30వేల వరకుఈ తయారు చేస్తారు. భారతీయ మార్కెట్ లో కొత్త అవ సరాలకు సరిపోయేలా అలాగే డాయిట్స్ కోసం టాఫేమోటార్స్ కొత్త ఇంజన్లను తయారు చేస్తుంది. భారతదేశంలోని రాజస్థాన్ రాష్ట్రంలో అల్వార్‌లో వున్న ప్రపంచ స్థాయి ఉత్పత్తి కేంద్రంలో టాఫే మోటార్స్ వారు ఈ ఇంజన్లను తయారు చేస్తారు. టాఫే మోటార్స్‌తో ఈ వ్యూహాత్మక సహకారం వల్ల చిన్న కంబస్టన్ ఇంజన్లకి పెరుగుతున్న మార్కెట్లలో డాయిట్స్ దీర్ఘకాల ప్రయోజనాలు లభిస్తాయి అని డాయిట్స్ సిఇఒ డా సెబాస్టియన్ సి మట్లేటన్నారు.

# రైతులు, చేనేత కళాకారులకు చేయూత నివ్వాలన్న సంకల్పం

## -న్యూ హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో



విశాఖపట్నం, జూలై 2, ప్రభాతవార్త

రైతులు...చేనేత కళాకారులకు చేయూత నివ్వాలన్న సంకల్పంతో న్యూ హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిస్ అండ్ మిస్సెస్ ఉత్తరాంధ్ర 2024 పోటీలు త్వరలో నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ మందా నాగమల్లేశ్వరి తెలిపారు ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో మిస్ అండ్ మిస్సెస్ ఉత్తరాంధ్ర 2024పోస్టర్ ను ఆమె ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ మన దేశ సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ జరిగే ఈ పోటీలకు ఆసక్తి ఉన్న ఉత్తరాంధ్ర జిల్లాలోని మహిళలు వారి పేర్లను 7337097256 ఫోన్ నెంబర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. పేర్ల రిజిస్ట్రేషన్ చేయించుకొనవారికి ఆడిషన్స్ ఉంటాయని చెప్పారు. ఈకార్యక్రమం ద్వారా చేనేత కార్మికులకు, రైతు కుటుంబాలకు ఆర్థికంగా అండగా ఉంటామని తెలియజేశారు. అలాగే ప్రతి సంవత్సరం చేస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న ఉత్తరాంధ్ర ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపా రు. మిస్ ఉత్తరాంధ్ర విన్నర్ లక్ష్మి, న్యూ హోప్ ఫౌండేషన్ డైరెక్టర్ సిద్దు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆక్రమిత స్థలాలను పరిశీలించిన తహశీల్దార్

ఆనందపురం, జూలై 2, ప్రభాతవార్త



ఆనందపురం జట్టుమ్మ కొండపై గల ఆక్రమణలను మంగళవారం రెవెన్యూ అధికారులు పరిశీలించారు. వార్త దినప త్రికలో మంగళవారం జట్టుమ్మ కొండపై ఆక్రమణలను నిరోధించాలి అనే శీర్షికతో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ఈ మేరకు తహశీల్దార్ హేమంత్ కుమార్, ఆర్ ఐ మహేశంత, కొండ ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ నిర్మించిన రేకుల షెడ్డు, పశువుల పాకలను పరిశీలించారు. ఈసందర్భంగా తహశీల్దార్ హేమంత్‌కుమార్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆక్రమణలను పరిశీలించామని ఈమేరకు ఆక్రమణకు గురైన స్థలాలను స్వాధీనం చేసుకుని చర్యలు చేపడతామని చెప్పారు.

# ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న రోగికి పింఛన్ అందజేత

ఆనందపురం, జూలై 2, ప్రభాతవార్త



నగరంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగి వద్దకు వెళ్లి సచివాలయం సిబ్బంది ఎన్టీఆర్ భరోసా పింఛన్ మొత్తాన్ని అందజేశారు. మండలంలోని గంభీరం పంచాయితీ కళ్ళివానిపాలెం గ్రామానికి చెందిన సీరపు సన్యాసి రెడ్డి అనారోగ్యానికి గురై గత కొంతకాలంగా సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈమేరకు మంగళవారం సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ కోట జోషి దిలీప్ కుమార్, ఆసుపత్రికి వెళ్లి సన్యాసిరెడ్డికి రూ.7వేలు పింఛన్ మొత్తాన్ని అందజేశారు.

# పదవి విరమణ ఉద్యోగికి సన్మానం

ఆనందపురం, జూలై 2, ప్రభాతవార్త



ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పర్యవేక్షకురాలుగా పనిచేసి పదవీ విరమణ చేసిన రాఘవకుమారిని ఆరోగ్య సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద య ఆరోగ్య అధికారి జగదీశ్వరరావు మాట్లాడుతూ రాఘవ కుమారి తన విధులను సక్రమంగా నిర్వహజంచి అందరి మన్ననలను అందుకున్నారని చెప్పారు. పదవీవిరమణ చేసిన వారు తమ ఉద్యోగం అనుభవాలను తోటి ఉద్యోగులకు అందించి వారి ఉన్నతకి తోడ్పడాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రాదమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ఎం గంగునాయుడు, రంగసల్థం సినీ నటి లక్ష్మి సామాజిక ఆరోగ్య అదికారి పి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వైజాగ్ వారియర్స్ చేతిలో రాయలసీమ కింగ్స్ ఓటమి

ఆరిలోవ, జూలై 2, ప్రభాతవార్త

ఆంధ్రా ప్రీమియర్ లీగ్‌లో రాయలసీమ కింగ్స్ తమ రెండో మ్యాచ్‌లో వైజాగ్ వారియర్స్ చేతిలో ఓడిపోయింది. వైజాగ్‌లోని వై ఎస్ రాజశేఖర్‌రెడ్డి ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో వైజాగ్ వారియర్స్ 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. టాస్ ఓడి మొదటి బ్యాటింగ్‌కు దిగిన రాయలసీమ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 139 పరుగులు మాత్రమే చేసింది. వైజాగ్ వారియర్స్ బౌలర్ గవ్వల మల్లికార్జున మిడిల్ ఓవర్లలో మెరుగ్గా బౌలింగ్ చేసి 3 వికెట్లు పడగొట్టాడు. కింగ్స్ తరపున గుత్తా రోహిత్ ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చి 11 బంతుల్లోనే 21 పరుగులతో ఆకట్టుకున్నాడు. షేక్ కమరుద్దీన్ కూడా వేగంగా ఆడి 12 బంతుల్లో 19 రాబట్టడంతో కింగ్స్130 పరుగుల మార్కు దాటింది. అనంతరం వైజాగ్ వారయర్స్ 14.5 ఓవర్లలోనే 131/2 స్కోరు చేసి లక్ష్యాన్ని సులువుగా చేదించింది. అశ్విన్ హెబ్బర్(56), శ్రీకర్‌భరత్(47 నాటౌట్)గా నిలిచి మ్యాచ్‌ను ముందుకు తీసుకెళ్ళారు. చివర్లో మువ్వల యువన్ (6 18నాటౌట్)తో కలిసి భరత్ జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఇదే వేదికపై రేపు సాయంత్రం 6:30 గంటలకు గోదావరి టైటాన్స్‌తో రాయలసీమ కింగ్స్ తలపడనుంది.

# స్కూట్‌తో విమాన ప్రయాణంలో రాయితీలు

ఆరిలోవ, జూలై 2, ప్రభాతవార్త

సింగపూర్ ఎయిర్ లైన్స్ యొక్క తక్కువ ధర అనుబంధ సంస్థ అయిన స్కూట్ తన జూలై ధీమాటిక్ సేల్ను ప్రారంభించింది. పన్నులతో సహా వన్-వే ఎకానమీ ఛార్జీలపై అసాధారణమైన ఆఫర్లను అందిస్తోంది. ఈ పరిమిత కాల ప్రమోషన్ జూలై 2 మంగళవారం నుంచి ప్రారంభమైంది. జూలై 7 ఆదివారం వరకు అందుబాటులో ఉంటుంది. ప్రమాణికులు చెన్నై నుండి సింగపూర్కు స్వల్ప-దూర మార్గాలకు రూ.5900, విశాఖ నుండి మెల్బోర్న్ వరకు సుదూర మార్గాలకు రూ. 15,900 నుండి తక్కువ ధరలతో విమానాలలో అద్భుతమైన పొదుపు ప్రయోజనాన్ని పొందవచ్చు. ఈ విమాన ఛార్జీలే కోయంబత్తూర్, తిరువనంతపురం, విశాఖపట్నం వంటి ప్రధాన భారతీయ నగరాలకు కూడా విస్తరిస్తాయి. ప్రయాణీకులు రాయితీ ధరలతో మరిన్ని సుందరమైన ప్రదేశాలను వీక్షించడానికి వీలు కల్పిస్తుంది. మరిన్ని వివరాలు, విమాన ప్రయాణ ప్రదేశాలు, రాయితీల గురించి స్కూట్ అధికారిక వెబ్సైట్ సందర్శించ వచ్చునని స్కూట్ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు.

# ఘనంగా పైడిమాంబ, విజయదుర్గాదేవి వార్షికోత్సవ వేడుకలు



ఆరిలోవ, జూలై 2, ప్రభాతవార్త

స్థానిక 13వ వార్డు దీనదయాల్‌పురం గ్రామ ప్రజల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ పైడిమాంబ, విజయ దుర్గాదేవి అమ్మవారి వార్షికోత్సవ వేడు కలు మంగళవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తూర్పు శాసనసభ్యులు వెలగ పూడి రామ కృష్ణబాబు తనయుడు ప్రతాప్‌రుద్ర విచ్చేశారు. అనం తరం ఆయన చేతులు మీదుగా ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాదం విత రణ చేశారు. తెదేపా వార్డు ప్రధాన కార్యదర్శి యల్లమల్లి సురేష్, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, ఉపాధ్యక్షులు ఎస్.కె. షరీఫ్, యూత్ కమిటీ సఖినేటి రఘురాజు, సఖినేటి శ్రీనివాసరావు హాజరయ్యారు.

# పింఛన్ల పంపిణీ పూర్తి : యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, జూలై 2, ప్రభాతవార్త

మండలంలో 6,522 మందికి పింఛన్ల సొమ్ములు అందించాల్సి ఉండగా మంగళవారం మద్యాహ్నాంకు 6,433 మందికి ఇచ్చారని ఎంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు తెలిపారు, మిగతా 89 మంది పించనుదారుల్లో చనిపోయిన, తాత్కాలికంగా గ్రామాల్లో కొంత మంది లేరన్నారు. 98.61 శాతం పంపిణీ పూర్తి అయ్యిందన్నారు. 6433 మంది రూ.4,35,87,500లు నగదుని లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు.

# యార్డ్ వద్ద భద్రత --సీఐ అంబటివిజయ్‌కుమార్

నక్కపల్లి, జూలై 2, ప్రభాతవార్త

ఇసుక యార్డు నుంచి అక్రమంగా ఇసుక తరలించేందుకు ప్రయత్నించిన కొంతమంది ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న ఇసుక యాడ్ వద్ద నుంచి అక్రమంగా కొంతమంది కన్ను వేసి ఇసుక తరలించేందుకు ప్రయత్నాలు మంగళవారం రాత్రి ముమ్మరం చేశారు. దీన్ని గమనించిన కొంతమంది ట్రాక్టర్ డ్రైవర్లు అడ్డుకున్నారు. ఈవిషయం తెలుసుకున్న సీఐ అంబటి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై సన్నీబాబు ఇసుక ర్యాంపు వద్దకు సిబ్బందిని పంపించారు. ప్రభుత్వ అనుమతులు వచే ్చంతవరకు ఏ క్కొరు ఇసుకను తరలించేందుకు వీలులేదని సిఐ అంబటి విజయ్‌కుమార్ అక్కడున్న కొ ంతమంది డాక్ట ర్లు, డ్రైవర్లకు సూచించారు నూతన పాలసీ విధానం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసేంతవరకు ఎదురు చూడాలే తప్ప ఇటువంటి ప్రయత్నాలు చేయడానికి వీలులేదని చెప్పడంతో ఇసుక అక్రమంగా తరలించే ప్రయత్నం దారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. భవిష్యత్తులో ఎటువంటి సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశామని సీఐ తెలిపారు నింబందనలను అతిక్రమించి ఎవరైనా వివరిస్తే కఠిన చర్యలు తప్పని హెచ్చరించారు.

# ఆందోళనలో గురువులు..అయోమయంలో విద్యార్థులు

## సమస్యల పరిష్కారానికై గురుకుల ఉపాధ్యాయులు విధులబహిష్కరణ

గూడెంకొత్తవీధి, జూలై2, ప్రభాతవార్త



తమ న్యాయమైన కోర్కెలను సాధించుకునేందుకు గురువులు ఆందోళనబాట పట్టడంతో విద్యాభ్యాసానికి నోచక విద్యార్థులు అయోమయంగా ఎదురుచూస్తున్న పరిస్తితి ప్రస్తుతం గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో నెలకొంది. గతకొన్నిరోజులుగా గురుకులపాఠశాలలు, కళాశాలలకు చెందిన ఉపాధ్యాయు లు, అధ్యాపకులు విధులను బహిష్కరించినట్టు తెలుస్తోంది, దీనితో గూడెం కొత్తవీధి, సీలేరు, చింతపల్లి, కొయ్యూరు తదితర మండలాల్లోని గురుకులపాఠశాలలు, కళాశాలలు ఉపాధ్యాయులులేక వెలవెలబోతున్నాయి. ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులంతా విధులను బహిష్కరించి, ఆందోళనబాట పట్టడంతో పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న ఒకరిద్దరు ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించాల్సిన పరిస్థితి నెలకొంది. 2006, 2008, 2014 సంవత్స రాల నుండి విధుల్లో చేరిన ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు తక్కువ జీతాలకు విధులను నిర్వర్తిస్తూ వస్తున్నారు. అయితే అప్పటినుండి విధులను నిర్వహిస్తున్న తమను ఏమాత్రం గుర్తించకుండా ప్రస్తుతం ప్రభుత్వం విడుదలచేసిన డిఎస్సీ నోటిఫికేషన్‌లో తాము చేస్తున్న ఉద్యోగాలను చేర్చడంపై ఔట్‌సోర్సింగ్ టీచర్సు, లెక్చరర్సు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నట్టు కనబడుతోంది. డిఎస్సీ నుండి తమ పోస్టులను మినహాయించాలని ఈ గురుకులాల్లోని ఔట్‌సోర్సింగ్ టీచర్సు,లెక్చరర్సు కోరుతు న్నారు. అలాగే తమను ఔట్‌సోర్సింగ్ నుండి 'కాంట్రాక్టు బేసిస్'గా మార్చాలని, జీతాలు పెంచాలని కోరుతున్నారు. మొత్తంమీద గురుకులాల్లోని ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆందోళనబాటలో ఉండటంతో విద్యార్థులు మాత్రం ప్రస్తుతం విద్యాభ్యాసానికినోచుకోక గురువులకోసం ఎదురుచూపులు చూస్తున్నారు. మరి ఈ ఔట్‌సోర్సింగ్ టీచర్సు,లెక్చరర్సు సమస్యలను ప్రభుత్వం ఏ మేరకు, ఏ రీతిలో పరిష్కరిస్తుందో? ఎదురుచూడాల్సిందే.

# అంగన్వాడికేంద్రాల పనితీరుపై నిరంతరతనిఖీ



## కొయ్యూరు సిడిపిఒ విజయకుమారి వెల్లడి

కొయ్యూరు, జూలై2, ప్రభాతవార్త

కొయ్యూరు ప్రాజెక్టుపరిధిలోని అంగన్వాడి,మినీఅంగన్వాడి కేంద్రాల పరితీరుపై నిరంతరతనిఖీలు నిర్వహించి, ఎప్పటికప్పుడు పలుసూచనలు, సలహాలు అందించనున్నట్టు సిడిపిఒ విజయకుమారి తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం ప్రాజెక్టుపరిధిలోని కన్నంపేట, బొర్రంపేట, కర్నికపాలెం, కంఠారం అంగన్వాడికేంద్రాలను సందర్శించారు. పోషణవాటిక పెంప కాలను తనిఖీచేసారు. అలాగే ప్రీస్కూలు పిల్లలకు టివి ద్వారా రైమ్స్ నేర్పించేవిధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక అంగన్వాడికార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

# స్నేహశీలి, సౌమ్యుడు..విఆర్వో 'భూపతిరాజు'

## 'పదవీవిరమణ' సన్మానంలో కొనియాడిన పలువురు వక్తలు

కొయ్యూరు, జూలై2, ప్రభాతవార్త



విధినిర్వహణలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండటంతోపాటు తోటిఉద్యోగులతో స్నేహభావంతో మెలిగి, సౌమ్యుడుగా గుర్తింపుపొందిన విఆర్వో భూపతిరాజు సేవలు ఎనలేనివని తహశీల్దార్ రాజేశ్వర్రావు, కొయ్యూరు,మంప ఎస్ఐలు రామకృష్ణ, లోకేష్ కుమార్ తదితర వక్తలు అభివర్ణించారు. జూన్30తో ఉద్యోగవిరమణ పొందిన విఆర్వో భూపతిరాజు దంపతులను మంగళవారం తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దుశ్శాలువాలుకప్పి ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ-భూపతిరాజు విధినిర్వహణాతీరును కొనియాడారు. అతని శేషజీవితం కుటుంబంతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. డిటి సీతారాం, ఆర్ఐ దొర, సీ.అ.దుమంతిసత్యనారాయణ, ఎఎస్ఒ చైతన్య, విఆర్వోలు సత్యనారాయణ, పండయ్య, సుజాత, లక్ష్మి, కుమారి, రత్నం, శ్యామల, సిబ్బంది లోవరాజు తదితరులు, భూపతిరాజు కుటుంబీకులు పాల్గొన్నారు.

# యు.చీడిపాలెం 'ఆశ్రమ'లో మెడికల్‌క్యాంపు



## డౌనూరులో పరిసరాలపరిశుభ్రతపై ఇంటింటితనిఖీ

కొయ్యూరు, జూలై2, ప్రభాతవార్త

మండలంలోని యు.చీడిపాలెం పిహెచ్‌సిపరిధిలోని యు.చీడిపాలెం ఆశ్రమ పాఠశాలలో మంగళవారం వైద్యాధికారులు డా.జయప్రకాష్, హేమంత్ తమ సిబ్బందితో కలిసి మెడికల్‌క్యాంపు నిర్వహించారు. విద్యార్థులకు హెచ్‌బి పరీక్షలు నిర్వహించారు. రక్తహీనతగల ముగ్గురువిద్యార్థులకు తీసుకో వాల్సిన మందులు వివరించారు. జ్వరలక్షణాలుగల విద్యార్థులకు మలేరియా పరీక్షలు నిర్వహించగా, ఎటువంటి మలేరియాకేసులు నమోదుకాలేదు. జూన్29న స్ప్రేయింగ్‌చేసిన గదులను పరిశీలించారు. కడుపు నొప్పి, వాంతులు, విరోచనాలకు సంభంధించి ప్రతివిద్యార్థిని అడిగితెలుసుకున్నారు. చర్మం,చెవి వ్యాధులకు సంభంధించి పరీక్ష లునిర్వహించి మందులు అందించారు. అలాగే పాఠశాలలో పరిశుభ్రత, తీసుకోవాల్సిన పౌష్టికాహారం గూర్చి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తగుసూచనలు అందించడం జరిగింది. వ్యక్తిగత, పరిసరాలశుభ్రతపై అవగాహన కల్పించారు. అలాగే ఒఆర్ఎస్ ప్యాకెట్లను పాఠశాలకు పంపిణీచేసారు. కార్యక్రమంలో పలువురు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

**డౌనూరులో పరిసరాలశుభ్రతపై ఇంటింటితనిఖీలు :**

కాగా మండలంలోని డౌనూరు పిహెచ్‌సి వైద్యాధికారి డా.వరప్రసాద్ మంగళవారం పిహెచ్‌సిపరిధిలోని గోపవరం గ్రామంలో ఇంటింటికివెళ్లి తనిఖీలు నిర్వహించి, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల దృష్ట్యా వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రతీఒక్కరూ అప్రమత్తమంగా ఉండాలని, ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు వైద్యసిబ్బంది,ఆశావర్కరు, స్థానిక గ్రామపెద్ద పెట్లగాంధీ పాల్గొన్నారు.



# స్టాక్‌బోర్డుల్లో వివరాలను నమోదు చెయ్యండి

## తహశీల్దారు డి.వి.సత్యనారాయణ

రాజవొమ్మంగి, జూలై 2, ప్రభాతవార్త

మండలంలో గల రాజవొమ్మంగి.1, దూసరపాము గ్రామాల్లో గల జీసిసి డిపోలను మంగళవారం మండల తహశీల్దారు డి.వి.సత్యనారాయణఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. స్టాక్ బోర్డులో వివరాలను నమోదు చేయాలని ఆయన కాంట్రాక్ట్ సేల్స్ ఉమెన్, డీలరుకి సూచించారు. యండియు వాహనాలను కూడా తహశీల్దారు పరిశీలించారు. నిత్యావసర వస్తువులు నిల్వలు, రికార్డులను చూసారు. రెండు డిపోల్లో ఏవిధమైన లోపాలు లేవని తహశీల్దారు అన్నారు. కింద్రలో జిసిసి డిపోను మండల డిప్యూటీ తహశీల్దారు అల్లి సత్యనారాయణ తనిఖీలను చేసారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు డి.వి.సత్యనారాయణ, డిప్యూటీ తహశీల్దారు అల్లి సత్యనారాయణ, విఆర్వోలు మహాలక్ష్మి, గొర్లె సూర్యాకాంతం, కనిగిరి ద్రాక్షాయణీరావు, జూనియర్ అసిస్టెంట్ కె.సచిన్‌కుమార్, కాంట్రాక్ట్ సేల్స్ మెన్ లక్ష్మి, డీలర్లు కె.రాజ్యలక్ష్మి, జి.రాజకుమారి పాల్గొన్నారు.

# బస్సుకు తృటిలో తప్పిన ప్రమాదం



రాజవొమ్మంగి, జూలై 2, ప్రభాతవార్త

దాకరాయి గ్రామం వద్ద మద్యాహ్నం ఆర్టీసీ బస్సుకు ప్రమాదం తృటిలో తప్పింది. జాతీయ రహదారి పనుల్లో భాగంగా కల్వర్టు నిర్మాణ పనుల వద్దప్రక్క రోడ్డు వెంబడి వెళ్తున్న రాజమండ్రి.. నర్సీపట్నం బస్సు వెనుక చక్రం బోల్టులు ఒక్కసారిగా ఊడిపోయి టైరులో పలబాగం రాడ్ విరిగి పోవడంతో డ్రైవర్ చాకచక్యంగా బస్సును నిలుపుదల చేసారని స్థానికులు తెలి పారు. ఆసమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నారన్నారు. వేరొక బస్సులో ప్రయాణికులు తరలించారు. ఐదు గంటలు వరకూ బస్సు అక్కడే ఉంది.

# రెండు గ్రామాల్లో 65 మందికి వైద్యసేవలు



రాజవొమ్మంగి, జూలై 2, ప్రభాతవార్త

శరభవరం, శరభవరం కాలనీ గ్రామాల్లో మంగళవారం ప్యామిలీ డాక్టరు కార్యక్రమాన్ని నిర్వహించారు. 65 మందికి రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.సుష్మ వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ పద్మావతి, హెచ్‌వి లక్ష్మమ్మ, యం.యల్.హెచ్.పి దేవి, హెల్త్‌అసిస్టెంట్‌నాని బాబు, 104 డిఇఓ శ్రీనివాస్. పైలెట్ శివకనకరాజు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

# ఘనంగా బంగారమ్మ పండుగ

సింహాచలం జూలై 2 ప్రభాతవార్త



అడవివరం గ్రామదేవత బంగారమ్మ వార్షిక పండుగ మంగళవారము ఘనంగా ప్రారంభిమైంది. పాతఅడవివరం శతరకం పట్టు తో పాటు పైడితల్లిమ్మ వారి ఆలయంలో సమీపంలో ఉన్న బంగారమ్మ వారి సన్నిధికి భక్తులు భారీగా తరలివచ్చారు. దేవస్థానం ఇవో శ్రీనివాసమూర్తి సతీసమేతంగా హాజరై అమ్మవారికి నూతన వస్త్రాలు ,పుసుపు కుంకుమ సమర్పించి, పూజలు నిర్వహించారు.అమ్మవారి అనుపు మహోత్సవం పాత అడవివరం శతకంపట్టు నుండి ఘనంగా ప్రారంబిమైంది. దారి పొడవున భక్తులు అమ్మవారికి నీరాజనాలు పలికారు. విద్యుత్ దీపాలులో సర్వంగా సుందరంగా ఉంది.


వార్త CLASSIFIEDS వార్త
VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, **Joshna Chappa,** W/o Srinivasarao Chappa, previously called as Joshna Vasireddy, Resident of 1-107, Kota Veedhi, Kotaseetharam puram, Parvathipuram Manyam, Andhra Pradesh, 535558, Now changed my name from Joshna Vasireddy to Joshna Chappa. Hence forth I will be called as **Joshna Chappa** for all purpose.

(Ro.No.13513)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
**Gr & 1st Floor, Sri Narayana Bhavan,**
**Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.**

**O.A. NO. 757/ 2022**

**Between:**
**State Bank of India, Stressed Assets Recovery Branch (SARB), Balaji Nagar, Siripuram Junction, Administrative Unit Campus, Visakhapatnam, Rep. by its Chief Manager ... Applicant**
**And:**
**1. M/s. Satyadeva Traders, Rep.by its Prop: Sri Gompa Sairam Durga Rao, 2. Sri Gompa Sairam Durga Rao, 3. Smt. Prasangi Laxmi (Legal heir of Sri Prasangi Chinna Appa Rao), 4. Smt. Prasangi Appalanarasamma (Legal heir of Sri prasangi Chinna Appa Rao), 5. Ms. Prasangi Vara (Legal Heir of Sri Prasangi Chinna Appa Rao), 6. Ms. Prasangi Venkata Gowri (Legal heir of Sri Prasangi Chinna Appa Rao) ....Defendants**

**SUMMONS BY PAPER PUBLICATION**

**1. M/s. Satyadeva Traders, Rep.by it's Prop: Sri Gompa Sairam Durga Rao,** having it's Regd. Office at Ananda Rao Nilayam, VUDA, D.No.2-9-18, Ground Floor, Reddypalli, Beside SBI ATM Mindi, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh - 530012.
**2. Sri Gompa Sairam Durga Rao, S/o. Appa Rao,** D.No.2-9-18, Ground Floor, Reddypalli Anandarao Nilayam, Beside SBI ATM Mindi, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh - 530012.
**3. Smt. Prasangi Laxmi (Legal Heir of Sri Prasangi Chinna Appa Rao), W/o. Sri Prasangi Chinna Appa Rao,** D.No.20-28-34, Ward No.51, R H Colony, Seethanagaram, Pedagantyada, Visakhapatnam, Andhra Pradesh - 530044.
**4. Smt. Prasangi Appalanarasamma (Legal Heir of Sri Prasangi Chinna Appa Rao), M/o. Sri Prasangi Chinna Appa Rao,** D.No.20-28-34, Ward No.51, R H Colony, Seethanagaram, Pedagantyada, Visakhapatnam, Andhra Pradesh - 530044.
**5. Ms. Prasangi Vara (Legal Heir of Sri Prasangi Chinna Appa Rao), D/o. Sri Prasangi Chinna Appa Rao,** D.No.20-28-34, Ward No.51, R H Colony, Seethanagaram, Pedagantyada, Visakhapatnam, Andhra Pradesh - 530044.
**6. Ms. Prasangi Venkata Gowri (Legal Heir of Sri Prasangi Chinna Appa Rao), D/o. Sri Prasangi Chinna Appa Rao,** D.No.20-28-34, Ward No.51, R H Colony, Seethanagaram, Pedagantyada, Visakhapatnam, Andhra Pradesh - 530044.

WHEREAS, **O.A. No. 757 of 2022** was listed before Hon'ble Presiding Officer/Registrar on **12/08/2024.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.77,19,765.92/-** (Application along with copies of documents etc.annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclosed particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on **12-08-2024** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this 22nd April, 2024**

**Sd/- Signature of the Officer**
**Authorized to issue summons**



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
ఆర్ఎసిపిసి-1, పరిపాలన కార్యాలయం, బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003. Email : sbi.05251@sbi.co.in

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువుకోవలసిన రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.**

టు, ఋణగ్రహీతల పేరు & చిరునామా: **1. శ్రీ తమ్మినేని రాజా వేణు గోపాల కృష్ణ,** తండ్రి: గోవిందరావు, ఫ్లాట్ నెం.402, శ్రీ సాయి కృష్ణ ఎన్‌క్లేవ్, సాకేతపురం ఎన్ఎడి, విశాఖపట్నం - 530009. **2. శ్రీమతి తమ్మినేని ప్రమీలా దేవి,** భర్త: తమ్మినేని రాజా వేణుగోపాల కృష్ణ, ఫ్లాట్ నెం.402, శ్రీ సాయి కృష్ణ ఎన్‌క్లేవ్, సాకేతపురం ఎన్ఎడి, విశాఖపట్నం - 530009. **3. శ్రీ తమ్మినేని రాజా వేణుగోపాల కృష్ణ,** తండ్రి : గోవిందరావు, ఫ్లాట్ నెం.4, 1వ ఫ్లోర్, దేవస్థల్, బ్లాక్-1, చిన ముషిడివాడ గ్రామం, విశాఖపట్నం. **4. శ్రీమతి తమ్మినేని ప్రమీలా దేవి,** భర్త: తమ్మినేని రాజా వేణు గోపాలకృష్ణ, ఫ్లాట్ నెం.4, 1వ ఫ్లోర్, దేవస్థల్, బ్లాక్-1, చిన ముషిడివాడ గ్రామం, విశాఖపట్నం.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.11-09-2023న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.07-09-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.29,14,479/-** (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల పద్నాలుగు వేల నాలుగు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.14.11.2023న** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.16-11-2023న (సాక్షి : విశాఖపట్నం సిటీ ఎడిషన్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్: విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.11-09-2023న** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

1. ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, పెందుర్తి సబ్-డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, పెందుర్తి మండలం, చిన ముషిడివాడ, సర్వే నెం.190/4 లోని ఎ.3.62 సెంట్లు మరియు చిన ముషిడివాడ సర్వే నెం.190/3 లోని ఎ.3.19 సెంట్లు, మొత్తం కలిపి ఎకరా 6.81 సెంట్ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : ఎకరా 3.19 సెంట్లు : (సర్వే నెం.190/3): తూర్పు :** మా యొక్క భూమి (సర్వే నెం.190/4), **పడమర:** ప్రభుత్వ & ఇతరుల భూమి, **ఉత్తరం :** గడ్డ (కాలువ), **దక్షిణం :** ప్రభుత్వ & ఇతరుల భూమి. **ఎకరా 3.62 సెంట్లు : (సర్వే నెం.190/4): తూర్పు:** ఇతరుల భూమి (సర్వే నెం.189), **పడమర:** మా యొక్క భూమి (సర్వే నెం.190/3), **ఉత్తరం :** గడ్డ (కాలువ), **దక్షిణం :** ప్రభుత్వ భూమి.

**2. షెడ్యూలు "ఎ1" ఆస్తి/ప్రాజెక్ట్ భూమి:** ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, పెందుర్తి మండలం, చిన ముషిడివాడ గ్రామ సర్వే నెం.190/3 & 190/4 లోని ఎకరా 1.81 సెంట్ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** ఇతరుల భూమి (సర్వే నెం.189), **పడమర :** 60' వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** గడ్డ (కాలువ), **దక్షిణం :** 80' అ॥ల వెడల్పు రోడ్డు.

**3. షెడ్యూలు 'ఎ1' ఆస్తి యొక్క ఏరియా "ఎ1":** ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, పెందుర్తి మండలం, చిన ముషిడివాడ గ్రామ సర్వే నెం.190/4 లోని 1861.61 చ॥గ॥ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** షెడ్యూలు 'ఎ1' ఆస్తి యొక్క మిగిలిన భూమి, **పడమర :** షెడ్యూలు 'ఎ1' ఆస్తి యొక్క మిగిలిన భూమి, **ఉత్తరం :** షెడ్యూలు 'ఎ1' ఆస్తి యొక్క మిగిలిన భూమి, **దక్షిణం :** 80' అ॥ల వెడల్పు రోడ్డు.

**4. షెడ్యూలు 'బి' ఆస్తి - ఫ్లాట్ నెం.4 :** షెడ్యూలు 'ఎ1' ఆస్తి యొక్క ఏరియా 'ఎ1' ఆస్తిలో నియమాల ప్రకారం కాంపిటెంట్ అథారిటీ బదిలీ చేయగల ప్రాంతాన్ని మినహాయించి సమీప డి.నెం.5-5-152/3, బ్లాక్ నెం.1 వద్ద 37.51 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో దేవస్థల్, బ్లాక్ -1 మొదటి అంతస్తు నందు 1148 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో (దీనిలో కామన్ ఏరియాలోని దామాషా వాటా మరియు/లేదా షెడ్యూలు 'ఎ1' ఆస్తి యొక్క ఏరియా 'ఎ1' లో నిర్మించిన ఇతర కొనుగోలుదారులతో సహా ఉపయోగించు సాధారణ ఏరియా మరియు 80 చ॥అ॥ల ఏరియాతో, నెంబర్ 20లో గల స్వంత మరియు ఒక కార్ పార్కింగ్ ప్రదేశం) గల నివాస ఫ్లాట్ నెం.4 (రెండు బెడ్ రూమ్‌లు) రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.2536/2020, తేది.29.09.2020 ప్రకారం శ్రీ తమ్మినేని రాజా వేణుగోపాల కృష్ణ, తండ్రి : గోవిందరావు మరియు శ్రీమతి తమ్మినేని ప్రమీలా దేవి, భర్త: తమ్మినేని రాజా వేణుగోపాల కృష్ణ గార్ల పేరున కలదు. **హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై.

తేది: 02-07-2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



## ఢిల్లీలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి ఎంపీల పాలాభిషేకం



9లో

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజ



9లో

### విశాఖ కలెక్టర్‌గా
## హరేంద్ర ప్రసాద్ నియామకం



విశాఖపట్నం, జూలై 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో భారీగా ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖపట్నం కలెక్టర్‌గా హరేంద్రప్రసాద్ నియమిసున్నట్లు ప్రకటన విడుదల చేశారు. గతంలో విశాఖ కలెక్టర్‌గా పనిచేసిన డా.ఏ. మల్లికార్జున పనిచేశారు ఆయన బదిలీ కావడంతో జేసీగా పనిచేస్తున్న మయూర అశోక్‌ను ఇన్‌చార్జీ కలెక్టర్‌గా నియమించారు. అయితే మంగళవారం పూర్తిస్థాయిలో హరేంద్ర ప్రసాద్‌ను నియమించారు.

## ఐదేళ్ళలో వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టించారు..



గంజాయి కేసుల్లో అసలైన దోషులకు శిక్ష తప్పదు -జైల్లోనే గంజాయి డి-అడిక్షన్ సెంటర్ పెట్టేందుకు యోచన -ఖైదీల ఆరోగ్యపరిరక్షణ నిమిత్తం ఎనీ టైం క్లినిక్ (ఎటిసి) ప్రారంభం -శ్రామిక వనంలో తయారుచేస్తున్న వస్తువులకు మార్కెటింగ్ సదుపాయం -సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకు న్యాయనిపుణులతో చర్చిస్తామని వెల్లడి : హోంమంత్రి వంగలపూడి అనిత

9లో

### అనకాపల్లి కలెక్టర్‌గా
## కె.విజయ నియామకం



అనకాపల్లి, జూలై 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో భారీగా ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అనకాపల్లి కలెక్టర్‌గా కె.విజయ నియమిస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు.

## హోంమంత్రి అనితను కలిసిన విశాఖ సీపీ



విశాఖపట్నం, జూలై 2, ప్రభాతవార్త

ఏపీ హోంమంత్రి అనితను విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చీ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. వివిధ కార్యక్రమాల నిమిత్తం మంగళవారం విశాఖ విచ్చేసిన అనిత ఇక్కడి సర్క్యూట్ హౌస్‌లో అధికార యంత్రాంగంతో కొద్దిసేపు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీ బగ్చీ ఆమెను కలిసి పుష్పగుచ్ఛమిచ్చి అభినందించారు. తొలుత హోంమంత్రి అనిత ఇక్కడి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.

### మొబైల్ యాప్, వెబ్‌సైట్‌ల ద్వారా మాత్రమే
## విద్యుత్ బిల్లులు చెల్లించాలి
### ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృధ్వీతేజ్



విశాఖపట్నం, జూలై 2, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) వినియోగదారులు విద్యుత్ వినియోగదారులు తమ బిల్లులను ఏపీఈపీడీసీఎల్ వెబ్‌సైట్ మొబైల్ యాప్‌లు ద్వారా మాత్రమే చెల్లిం చాలనిసంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వి తేజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్‌బిఐ మార్గ దర్శకాలను అనుసరించి ఇక మీదట వినియోగదారులు ఫోన్ పే, జిపే, పేటియం ఇతర యాపీఐ యాప్‌లలో విద్యుత్ బిల్లులు చెల్లించేటప్పుడు ఏపీ ఏపీడీసీఎల్ పేరు కనిపించదు కనుక వినియోగ దారులు సంస్థ మొబైల్ యాప్ ఈస్ట్రరన్‌పొవర్ ని గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్ లోడ్ చేసుకున్న యాప్ నందుగాని సంస్థ వెబ్సైట్ నుంచి గాని బిల్లులు చెల్లించవచ్చని అప్పుడు వినియోగదారులు తమ ఫోన్ పే, జిపే, పేటీఎం ఇతర యాపీఐ యాప్స్‌తో పాటు డెబిట్, క్రెడిట్ కార్డులు, నెట్ బ్యాంకింగ్ వాల్ వెట్స్, క్యాష్ కార్డులు వినియోగించవచ్చని మేనేజింగ్ డైరెక్టర్ పృధ్వి తేజ్ ఈ సందర్భంగా తెలిపారు.

## కోస్టల్ రైడర్స్‌పై ఉత్తరాంధ్ర లయిన్స్ విజయం





విశాఖపట్నం, జూలై 2, ప్రభాతవార్త

విశాఖ వైయస్ రాజశేఖర్‌రెడ్డి పీఎం పాలెం స్టేడియంలో జరుగుతున్న ఆంధ్రా ప్రీమీయర్‌లీగ్ సోమవారం రాత్రి 6.30నిమిషాలకు కోస్టల్ రైడర్స్, ఉత్తరాంధ్ర లయిన్స్ తలపడ్డాయి. తొమ్మిది వికెట్ల తేడాతో కోస్టల్ రైడర్స్‌పై ఉత్తరాంధ్ర లయిన్స అద్భుతమయిన ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన ఉత్తరాంధ్ర లయిన్స్ బౌలింగ్ తీసుకోగా బ్యాటింగ్ చేసిన కోస్టల్ రైడర్సను 4ఓవర్స్‌లో లయిన్స్ బౌలర్ అజేయకుమార్ 25 రన్స్ ఇచ్చి 3 వికెట్లు, 4 ఓవర్స్‌లో లయిన్స బౌలర్ అయ్యప్ప 21 రన్స్ ఇచ్చి4 వికెట్లుకు కోస్టల్ రైడర్స కుప్పకూలింది మొత్తానికి 20ఓవర్స్‌కు 131 పరుగులకు కోస్టల్ రైడర్స్ అలౌట్ అయ్యింది. ఉత్తరాంధ్ర లయిన్స్ మిగతా 9లో

### ఆరిలోవ బీఆర్టీఎస్ రోడ్డులో
## రోడ్డు ప్రమాదం
### క్షతగాత్రులను ఆదుకున్న సీపీ



9లో

### శ్రీ తలుపులమ్మ అమ్మవారి సేవలో
## ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు



9లో

### ప్రజా ఫిర్యాదుల
## బాక్సులు సిద్ధం



9లో

## ఎందుకు కట్టారో తెలియదు..
### ఆసుపత్రి నిర్మాణంపై ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ విమర్శ



9లో

### విశాఖపోర్టు ఆథారిటీలో
## ఈస్ట్‌కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ పర్యటన



9లో

## సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట
### కార్యాలయ ఆవరణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి -పోలీసు కార్యాలయాలను సందర్శించిన సీపీ శంఖబ్రత బాగ్చి



9లో

## అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించాం..
### లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందాన్ని నింపాం -కూటమి ప్రభుత్వ సంకల్పాన్ని ఎవరు అడ్డుకోలేరు -ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలుచేస్తాం : రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా



9లో

## ప్రజలతో సీపీ శంఖబ్రత బాగ్చి ముఖాముఖి




9లో

### ముంచంగిపుట్టు, పెదబయలు మండలాల్లో
## అల్లూరి కలెక్టర్ సుడిగాలి పర్యటన



9లో

## జగనన్న లేఅవుట్‌కు సంబంధించి పూర్తి సమాచారం ఇవ్వండి : ఎమ్మెల్యే విజయ్‌కుమార్



ఎలమంచిలి,జులై 02, ప్రభాతవార్త

తులసి నగర్ లో జగనన్న లేఔట్ సంబంధించిన పూర్తి సమాచారం నాకు ఇవ్వవలసిందిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారిని గతంలో ప్రభుత్వం జారీ చేసిన జగనన్న లేఔట్ పట్టణంలోనూ మర్రిబంద పరిసర ప్రాంతాల్లో గల సమాచారాన్ని తనకు ఇవ్వవలసిందిగా ఆదేశించారు పట్టణంలో గల తులసినారు వద్ద ఉన్న జగనన్న కాలనీలో లబ్ధిదారులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని తక్షణమే తనకు ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ టౌన్ ప్లానింగ్ అధికారిని ఎలమంచిలి డ్రైనేజీ తాలూకా పూర్తి సమాచారాన్ని అడిగారు ఎన్ని గృహాలను ఉంటే డ్రైనేజీ ఎంతవరకు ఉండాలి అది ఎంతవరకు ఉంటుంది అన్న సమాచారాన్ని అడిగారు దీని సమాచారాన్ని టౌన్ ప్లానింగ్ అధికారి ఇవ్వకపోవడంతో పూర్తి సమాచారాన్ని తనకు ఇవ్వాలని డ్రైనేజీ ఎక్కడ నుంచి ఎంతవరకు ఏ పొడవునా ఏ వెడల్పున ఉన్నదని పూర్తి సమాచారాన్ని తనకు తెలియజేయాలని పవన్ ప్లానింగ్ అధికారి మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

## సీతంపాలెం బీచ్ ను సందర్శించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..



ఎలమంచిలి,జులై 02, ప్రభాతవార్త

రాంబిల్లి మండలం సీతంపాలెం బీచ్ ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ తెలిపారు. మంగళవారం సీతమ్మపాలెం బీచ్ ను సందర్శించారు అక్కడ ఉన్న రోడ్డు పరిస్థితిని చూసి వెంటనే ఇక్కడ తారు రోడ్డు నిర్మించాలని ఉన్నత అధికారులను ఆదేశించారు. సీతంపాలెం గ్రామ పర్యాటక ప్రాంతం కింద అభివృద్ధి చెందితే గ్రామ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. సీతంపాలెం గ్రామం బీచ్ ఆనుకునే ఉండటంతో పర్యాటకులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని ఇక్కడ పర్యాటకల కోసం మౌలిక వసతులు కల్పిస్తే ఇంకా అభివృద్ధి చెందుతుందని తద్వారా గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు, జనపరెడ్డి శ్రీనివాస్ ద్వారపూడి బాబ్జి దింబాబు బుజ్జి ప్రవీణ్ జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు

## పాత కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు

ఎలమంచిలి,జులై 02, ప్రభాతవార్త





ఎలమంచిలి పట్టణంలో గల పాత కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా పాత కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కనీసం శానిటేషన్ కూడా చేయకుండా ఇలా ఎందుకు వదిలేసారు అంటూ ప్రభుత్వ వైద్యాధికారులను నిరదీశారు. కనీసం శానిటేషన్ కూడా చేయకపోతే ఎలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు పాత భవనాన్ని వదిలేస్తారా మీకు అవసరం లేకపోతే మున్సిపల్ అధికారులకు ఈ భవనాన్ని అప్ప చెప్పాలంటూ వైద్యులకు సూచించారు. కొందరు ఈ భవనంలోకి వస్తున్నారంటూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్థానిక ఎస్సై పాపినాయుడిని దీనిపై దృష్టి సారించాలని ఆదేశించారు.అనంతరం పాత కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పూర్తిగా పరిశీలించారు. హెల్త్ సెంటర్ ను పూర్తిగా వదిలేసారని ఎవరు పట్టించుకోవడంలేదని ఇంత దారుణంగా ఉందంటూ అధికారులను నిలదీశారు. కనీసం చేయడానికి కూడా మీకు ఖాళీ లేద అంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు . మున్సిపల్ శానిటేషన్ అధికారులను వెంటనే ఈ భవనాన్ని పూర్తిగా శానిటేషన్ చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ సి వైద్య అధికారులు, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ప్రభాకర్ రావు, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండచిలువును పట్టుకున్న స్నేక్ సేవర్ సొసైటీ



నక్కపల్లి, ప్రభాతవార్త

(నక్కపల్లి: ప్రభాతవార్త) మా గ్రామంలో ఇంటి చుట్టూ ఉన్న వలలో కొండ సిలువ చిక్కుకుంది అని చెప్పి స్నేక్ సేవర్ సొసైటీకి కబురుంది దీనిపై సొసైటీ సభ్యులు ఆరా తీశారు. మండలంలోని బంగారమ్మ పేటలో ఒక ఇంటి వద్ద ఉందని గుర్తించారు. ఆ మేరకు స్నేక్ సేవర్ సొసైటీ విశాఖకు చెందిన నిర్వాహకులు ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో బృందం సభ్యులు గ్రామానికి చేరుకొని ఆ కొండ శిలువను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ రొక్కం కిరణ్ కుమార్ స్థానికులు విలేకరులతో మాట్లాడుతూ ఎటువంటి పామునైన చంపే ప్రయత్నం చేయవద్దని ఫోన్ నెంబర్ 8866 368899 నెంబర్ కు సంప్రదించాలని కోరారు. పాము ఎక్కడైనా కనిపించిన తక్షణమే సంప్రదించాలని కొండ శిలువను విశాఖపట్నం ఫారెస్ట్ అధికారులకు అప్పచెప్పడం జరుగుతుందని చెప్పారు.

## అతిసారపై అప్రమత్తం అవసరం

### పెదవలసలో అవగాహన ర్యాలీ



గూడెం కొత్తవీధి, జులై 02, ప్రభాతవార్త

మండలంలో పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డయేరియాను ఆపండి కార్యక్రమం చేపటారు.ర్యాలీగా గ్రామంలో పెరుగుతూ అవగాహన కల్పించారు. జులై 1 నుంచి ఆగస్టు 31 వరకు రెండు నెలల పాటు కార్యక్రమం నిర్వహించబడుతుందని ప్రతి పిల్లవాని తల్లికి అతిసారపై అవగాహన అవసరమని ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని వైద్యులు సూచించారు. దీనిలో భాగంగా ఆశాలు గృహ సందర్శనలు చేస్తూ ప్రతి ఒక్కరికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందించాలని అతిసార లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలన్నారు. పాఠశాల పరిధిలో శుభ్రత పాటించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామాలలో అతిసార నిలువడులే లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు ప్రచారాలు ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందని ఆరోగ్య సిబ్బంది అందరూ బాధ్యతగా సమన్వయంతో పనిచేయాలని పీహెచ్సీ ల పరిధిలో ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తప్పనిసరిగా కార్యక్రమాలకు హాజరుకావాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి కోమలి, ప్రత్యూష , హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస రావు, ఈవో బాలరాజు, హెచ్ వి దేవామణి, ఏఎన్ఎంలు ఆశా అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని రక్షిద్దాం



### భాజపా మండల నాయకులు

గూడెం కొత్తవీధి, జులై 02, ప్రభాతవార్త

దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ కోసం మొక్కలు నాటే కార్యక్రమం ఎంతో ప్రాముఖ్యమైనదని బీజేపీ మండల భారతీయ జనతా పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం మండల పరిధిలో పలు ప్రాంతాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి పర్యావరణ అభివృద్ధితోనే లభిస్తుందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే బాధ్యతను తీసుకోవాలన్నారు. పర్యావరణాన్ని కాపాడటం వల్ల స్వచ్ఛమైన గాలి ద్వారా మరింత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశముంటుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెగ్మెంట్ 1 ఎంపీటీసీ రీమల రాజేశ్వరి, భాజపా మండల అధ్యక్షుడు వనపల జోగిరాజు, బిజెపి జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కాకూరి శేఖర్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి లక్కే రాము, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి ఆలయ వార్షికోత్సవం..

నక్కపల్లి, జులై 02,, ప్రభాతవార్త



నక్కపల్లి కొత్తపేటలో గణపతి ఆలయ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది పండితులు దంపతులతో పూజలు చేయించి పలువురు దంపతులచే హోమం జరిపించారు.నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

## కారుణ్య నియామకం కింద హెూంగార్డ్ భార్యకు ఉద్యోగం

### నియామక పత్రంతో పాటు ఆర్థిక సాయం అందజేసిన సీపీ శంఖబ్రత బాగ్చి



విశాఖ క్రైమ్, జులై 02, ప్రభాతవార్త

అకాల మరణం చెందిన హోం గార్డ్ బి.రామకృష్ణ(హెచ్.జి -278) కుటుంబాన్నీ విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదుకున్నారు.మంగళవారం నగర పోలీసు కమిషనర్ కార్యాలయంలో హోంగార్డ్ భార్య బి. రామ లక్ష్మికి కారుణ్య నియామకం కింద సీపీ శంఖబ్రత బాగ్చి హోం గార్డ్ ఉద్యోగ నియామక పత్రం అందజేసారు. .అలాగే కాంట్రిబ్యూషన్ ఫండ్ నుండి రూ. 6,80,180 లు చెక్ రూపంలో అందజేశారు. ఈ కార్యక్రంలో జాయింట్ సీపీ ఫకీరప్ప ఇతర అధికారులు పాల్గొన్నారు

## రెండో రోజు కొనసాగిన పింఛన్ల పంపిణీ..





నక్కపల్లి, జులై 02,, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పెంచిన ?1000 పింఛనుతో కలిపి పూర్తిస్థాయిలో అందజేసిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ రెండో రోజు మంగళవారం కొనసాగింది. ఈ మేరకు మండలంలోని ఎండిఓ వి. శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజు ,సత్యనారాయణ తదితరుల ఆధ్వర్యంలో ఆయా ప్రజాప్రతితులు చేతుల మీదుగా గ్రామాల్లో నూటికి నూరు శాతం పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపమాక గ్రామంలో మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, సర్పంచ్ ప్రగడ వీరబాబు , తోలేటి శ్రీను, వాసు, జగదీష్, దొరబాబు లు కలిసి అందజేశారు. ఇది ఇలా ఉండగా బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు, టిడిపి నాయకులు అజీమ్, నల్లల నరేష్ తదితరులు కలసి దివ్యాంగులకు పింఛన్ అందజేశారు. గ్రామాల్లో పింఛన్లు పంపిణీ సక్రమంగా సాగింది. పివిపి రాజశేఖర్, మజ్జి శ్రీను, నర్సింగరావు తదితరులు ఉన్నారు.

## ఆశ్రమ హెల్త్ అసిస్టెంట్ల నియామకాలు:

### జనసేన పార్టీ ఇంచార్జి డా.గంగులయ్యకు ఆశ్రమ హెల్త్ అసిస్టెంట్లు వినతి:

పాడేరు, జులై 02, ప్రభాతవార్త



గతంలో ఆశ్రమ పాఠశాలల్లో పని చేసి సుమారు 15 సంవత్సరాలు అనుభవమున్నా అభ్యర్థులకు వైసీపీ ప్రభుత్వం తొలగించిందనీ దీంతో సుమారు రాష్ట్ర వ్యాప్తంగా 1200 మంది ఉద్యోగాలను కోల్పోయామని మళ్ళీ విధుల్లోకి తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆశ్రమ హెల్త్ అసిస్టెంట్లు జనసేన పార్టీ ఇంచార్జి డా.గంగులయ్యను పాడేరు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.హెల్త్ అసిస్టెంట్ల నియామకాలకు ముందుగా గత ప్రభుత్వం తొలగించిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వానికి మా వినతి తెలియజేయాలని జనసేనపార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇన్ఛార్జ్ డా..గంగులయ్య తో తమ సమస్యను తెలియజేసారు. తప్పకుండా ఈ సమస్య ప్రభుత్వ పెద్దలు దృష్టికి తీసుకెళ్తామని న్యాయం జరిగేలా చూస్తామని వంపూరు గంగులయ్య హామీ ఇచ్చారు.

## జివిఎంసి 8వ జోన్ లో వేలంపాట నిర్వహణ

విశాఖపట్నం, జులై 02, ప్రభాతవార్త

బీ మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 8వ జోన్ పరిధిలో పెందుర్తి నుండి డి.ఎస్.ఎస్ (కొత్త) వాణిజ్య సముదాయాము నందలి 2 షాపు రూములకు బహిరంగ వేలంపాట నిర్వహించ బడునని జోనల్ కమిషనర్ హైమావతి పత్రికా ప్రకటన ద్వారా మంగళవారం తెలిపారు. వాణిజ్య సముదాయాలలో గల షాపు రూములకు 3 సంవత్సరములు కాలపరిమితికి గుత్తకిచ్చుటకు గాను ఈ నెల 9వ తేదీ ఉ.గం.11 లకు జీవీఎంసీ 8వ జోనల్ కార్యాలయం వేపగుంట నందు బహిరంగ వేలం నిర్వహించబడునని, కావున ఆసక్తి గల వ్యక్తులు , సంస్థలు గాని వేలంపాటలో నిబంధనలకు లోబడి పాల్గొనవలసిందిగా తెలియ జేయడమైనదని జోనల్ కమిషనర్ తెలిపారు.మరిన్ని వివరాలకు సంబంధిత జోనల్ కార్యాలయం నందు పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని ఆమె తెలిపారు.

## ఆరోగ్య కేంద్ర విస్తరణ అధికారికి ఘనంగా వీడ్కోలు

కసింకోట జులై 02, ప్రభాతవార్త



మండల కేంద్రమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య విస్తానాధికారిగా పనిచేసిన పోతుల పరమానందరావు మంగళవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి తిరుపతరావు, డాక్టర్ యశోద, విస్తరణ అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో పరమానందరావుకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పరమానందరావు దంపతులకు పూలమాలలు వేసి సాల్వా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం పరమానందరావు విధులు అంకిత భావంతో నిర్వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా తుంపాలమ్మ పండగ మహెూత్సవం

కసింకోట జులై 02, ప్రభాతవార్త

మండలంలోని అచ్చర్ల గ్రామంలో మంగళవారం తుంపాలమ్మ అమ్మవారి పండగ మహోత్సవం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయం వద్ద భక్తులు గ్రామ ప్రజలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## పార్లమెంట్ సమావేశాల్లో గిరి సమస్యలపై ఎంపీ తనూజరాణి ప్రస్తావన

### జీవో నెంబర్-3 పై ప్రత్యేకంగా ప్రసంగం



అరకులోయ, జులై 02, ప్రభాతవార్త

భారత పార్లమెంటు సమావేశంలో అరకు ఎంపీ డాక్టర్ గుమ్మ తనూజ రాణీ గిరి సమస్యలు, ప్రత్యేక హోదా పైన ప్రస్తావించారు. ముఖ్యంగా జీవో నెంబర్ 3 పై ప్రసంగించి ఆదివాసీల మన్ననలు అందుకున్నారు. రాష్ట్ర పతి ప్రసంగానికి సభలో ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో భాగంగా రాజకీయాలలో కొత్తగా వచ్చినప్పటికీ కీలకమైన అంశాలు ప్రస్తావించి విమర్శకుల ప్రశంసలు సైతం అందుకొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఫోన్లో విలేకరులతో ఎంపీ తనూజరాణి మాట్లాడుతూ ముందుగా చిన్న వయసులోనే ఎంపీ గా పోటీ చేసే అద్భుత అవకాశం కల్పించిన వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి, ఎంపీగా కూర్చోబెట్టిన అరకు పార్లమెంట్ గిరిజన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేసారు. తనకు సమస్యల ప్రస్తావించడానికి అదనపు సమయం కావాలని సభ అధ్యక్షులను కోరినట్లు తెలిపారు. కాగా దేశం లోనే అతిపెద్ద రాజ్యాంగ పదవిలో ఒక గిరిజన మహిళ ను రాష్ట్రపతిగా కూర్చోబెట్టడం లో చొరవ చూపిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ఎంపీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్న ప్రధాన మంత్రి మరియు రాష్ట్ర పతి ఇకముందు కూడా గిరిజనుల అభ్యున్నతి కి కృషి చెయ్యాలి కోరామన్నారు. ఇదిలా ఉండగా పార్లమెంట్ సమావేశాల్లో గిరిజన ప్రాంతంలో ప్రస్తుతం నలుగుతున్న జీవో నెంబర్ 3 పై ఎం పి చేసిన సుదీర్ఘ వివరణాత్మక ప్రసంగం అందరిని ఆలోచింపజేసింది.

## మానవత్వం చాటుకున్న పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు:

పాడేరు, జులై 02, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఘాట్ అమ్మవారి పాదాలు వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. అదే ఘాట్ రోడ్డు మార్గమధ్యంలో వెళుతున్న పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆటో ప్రమాధం చూసి తన వాహనాన్ని ఆపి హుటాహుటిన వెళ్లి గాయాలపాలైన క్షత గాత్రులను అలాగే ఆటో లో ఇరుక్కు పోయిన క్షత గాత్రులను ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు తన సహాయక సిబ్బందితో కలిసి బయటకు తీసి గాయాలు పాలైన క్షతగాత్రులను హుటాహుటిన పాడేరు జిల్లా ఆస్పత్రిలో దగ్గ రుండి చేర్పించి ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు మానవత్వం చాటుకున్నారు.బిప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు సూచించారు.ఈ ప్రమాదంలో అరుగురు కి గాయాలు తగలగా జిల్లా ఆస్పత్రిలో చికిత్స లు పొందుతున్నారు.

## మత్స్యకార భరోసా అందజేయాలి హెూం మంత్రి అనితకు వినతి



నక్కపల్లి, ప్రభాతవార్త

అర్హత కలిగిన ప్రతి మత్స్యకారుడికు మత్స్యకార భరోసా అందించాలని హోం మంత్రి వంగలపూడి అనితమ్మకు కు రాజయ్యపేట బంగారమ్మపేట గ్రామాలకు చెందిన మత్స్యకార నాయకులు కొవిరి వెంకటేష్,పిక్కి కోదండరావు లు వినతి పత్రం అందజేశారు.డీజిల్ సబ్సిడి సాకు చూపి గత ప్రభుత్వంలో మత్స్యకారులలో కొంతమందిని అనర్హులుగా చూపించారని వారి అందరికి భరోసా వచ్చేలా చూడాలని మంత్రిని కోరారు.

## రక్త దాతలకు వందనం

గాజువాక, జులై 02, ప్రభాతవార్త



గాజువాక రోటరీ క్లబ్,గాజువాక విశాఖ డిఫెన్స్ అకాడమీ కాలేజ్ లో మంగళవారం నిర్వహించిన రక్తదాన శిభిరం లో రక్తదాతలు పాల్గొని 95 యూనిట్ల రక్తదానం చేయడం జరిగింది. గాజువాక స్టీల్ సిటీ రోటరీ క్లబ్ నూతన ప్రెసిడెంట్ బాసంగి తిరుపతి రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో వక్తలు కె. వై. దాస్, తెంటు సత్యనారాయణ, కొల్లి సత్యంబాబు, చెల్లి రిషికేష్, బండి శ్రీనివాస్, డి. ఎస్. ఎస్. క్రిష్ణకుమార్,ముమ్మన మురళి లు మాట్లాడుతూ రక్తదానం చేయవలసిన ఆవశ్యకత గురించి, రోటరీ క్లబ్ చేస్తున్న సేవలను గురించి తెలియజేసారు. రక్తదాతలైన సి. ఐ. ఎస్. ఎఫ్. సిబ్బందికి, విశాఖ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులకు గాజువాక స్టీల్ సిటీ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్, సెక్రటరీ బాసంగి తిరుపతి రావు, గొర్లె రామునాయుడులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి. చంద్రశేఖర్, భీమరెడ్డి శ్రీనివాస్(గిరీష్), బలివాడ సత్యారావు,సీతమహాలక్ష్మి, కె. గౌరీప్రసాద్, పి. శ్రీనివాస్, ఎమ్. సత్యనారాయణ, డి. హరికుమార్, వసంత పటేల్,కె. సింహాచలం, కె. సత్యారావు, కె. శ్రీహరి, ఎమ్. ఎస్. ప్రసాద్, ఎల్. ఉమ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మపేరు మీద ఓక మొక్క నాటండి : గాజువాక బీజేపీ కన్వీనర్ కె ఎన్ ఆర్



గాజువాక, జులై 02, ప్రభాతవార్త

దేశ పర్యావరణ పరిరక్షణలో బాగంగా ప్రధాని మోదీ ప్రారంభించిన "అమ్మ పేరుతో ఒక మొక్క నాటండి "అనే కార్యక్రమాన్ని నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాతకర్నవానిపాలెం గవర్నమెంటు ప్రాధమిక పాఠశాల ఆవరణలో మంగళవారం తన అమ్మ అప్పలనరసమ్మ పేరు మీద ఆమె పోటో పట్టుకొని మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ వాతావరణ సమతూల్యాన్ని పాటించవచ్చని అన్నారు. ఈ సంవత్సరం దేశంలో వేసవి కాలంలో 56 డిగ్రీలకు పైబడి ఎండలు కాయడం వలన వందలాది ప్రజలు వడదెబ్బతో ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాటా శ్రీను, గూటూరు శంకరరావు, స్కూలు ప్రధానోపాధ్యాయురాలు రాంబాయి, జ్యోతి , సాహితి, చిరు పాల్గొన్నారు.

## చంద్రబాబు కోసం శబరిమల పాదయాత్ర : చీపురుపల్లి నుంచి ముగ్గురు భక్తుల యాత్ర

నక్కపల్లి, ప్రభాతవార్త



ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే శబరిమల పాదయాత్ర చేస్తామని మొక్కుకున్న చీపురుపల్లి వాసులు తమ మొక్కు చెల్లించుకోవడానికి పాదయాత్ర చేస్తున్నారు. మంగళవారం నక్కపల్లి వచ్చిన ఈ భక్త బృం దానికి ఉపమాక గురుభవానీ పీఠం తరపున పలువురు స్వాగతం పలికారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం పీకే పాలవలసకు చెందిన గురుస్వామి వి.శ్రీరాములు నాయుడు, మీసాల మోహన్, జీ కృష్ణ, గత నెల 26న అయ్యప్పదీక్ష స్వీకరించి, అదే రోజూ శబరిమల పాదయాత్ర ప్రారంభించారు. మంగళవారం గురుభవానీ దేవరసింగి రాంబాబు. గురుస్వామి మత్తుర్తి మణికం ర వారికి స్వాగతం పలికారు. పాదయాత్రకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఉపమాక గురుభవానీ పీఠం తరపున ఇచ్చిన ఆతిథ్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదివాసీ మాతృ బాషా విద్యా వాలంటీర్లు ను రెన్యూవల్ చేయాలి: ప్రాజెక్టు అధికారికి వినతి:



పాడేరు, జులై 02, ప్రభాతవార్త

ఆదివాసీ మాతృ బాషా విద్యా వాలంటీర్లు ను రెన్యూవల్ చేయాలని ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ ఆదివాసీ విద్యా వాలంటీర్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి. శ్రీను, జిల్లా నాయకులు పి.కుమారి వి.చంద్రయ్య, కే. విర్రయ్య,ఎస్.జగన్ తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు.పాడేరు ఐ టీ డి ఏ కార్యాలయం లో పీ ఓ నీ కలిసిన నాయకులు వినతి పత్రం సమర్పిస్తూ జూన్ 12 నా స్కూల్స్ రీ ఓపినింగ్ అయిందని కానీ నేటికీ బాషా వాలంటీర్లు ను రెన్యూవల్ చేయక పోడం వలన రాష్ట్రము లో టీచర్స్ లేని పాఠశాల లకు విద్యా వాలంటీర్లు లే దిక్కు అని టీచర్స్ లేక స్కూల్ లో విద్యార్థులు డ్రాప్ అవుట్ అవుతున్నారని పేర్కొన్నారు అల్లూరి జిల్లా లో సుమారుగా 721 పాఠశాల లకు విధులు నిర్వహిస్తున్నారని వివరించారు ఇప్పటికి గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యరాణి కి డైరెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది అని తెలిపారు

**నేటి నుంచి విధులు లోకి బాషా వాలంటీర్లు:-**

ఐ టీ డి ఏ పి.ఓ స్పందిస్తూ ఈ నెల 3 వ తేదీ నుండి ఆదివాసీ మాతృ బాషా విద్యా వాలంటీర్లు విధులు లోకి చేరాలని గిరిజన సంక్షేమ శాఖ నుండి ఉత్తర్వులు వచ్చిందని తెలిపారు. తక్షణమే విధులు లోకి తీసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారికీ, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కీ,మండల విద్యా శాఖ కీ ఐటీ డిఏ పిఓ ఆదేశాలు జారీ చేసి నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డైరెక్టర్ ఐ.కొండలరావు కూడా పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ను మర్యాదపూర్వకంగా కలిసిన అరకు ఎంపి డా. గుమ్మ తనూజ రాణీ



అరకులోయ, జులై 02, ప్రభాతవార్త

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ను మంగళవారం అరకు ఎంపి డాక్టర్ గుమ్మ తనూజరాణి తన కుటుంబంతో కలిసి దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు గిరిజన, రాష్ట్ర సమస్యలు ను రాష్ట్రపతి ముందు ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేయాలని ఎంపి తనూజరాని కోరారు. ముఖ్యంగా జీవో నెంబర్ 3 పునరుద్ధరణ లేదా ప్రత్యామ్నాయంగా మరో ప్రత్యేక చట్టం ద్వారా అయిన గిరిజన ప్రాంతం లో ప్రభుత్వ ఉద్యోగాలు అన్ని స్థానిక గిరిజనులకే కేటాయించాలని విజ్ఞప్తి చేసినట్లు ఎంపి విలేకరులకు తెలిపారు. కర్ణుడికి కవచ కుండలు ఎంత ముఖ్యమో గిరిజన ప్రాంతానికి జీవోనంబర్ 3 అత్యంత అవసరం అని వివరించమన్నారు.అంతర్జాతీయ ప్రఖ్యాతి గాంచిన అరకు కాఫీ పండించే గిరిజన రైతులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని, గిరిజన కాఫీ సొసైటీ స్థాపించి ఉద్యోగ నియామకాలు గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయించి, సొసైటీ ద్వారా కాఫీ కొనుగులు చేపడితే రైతులకు గిట్టుబాటు ధర వచ్చే అవకాశం ఉంటుందని తెలియజేసినట్లు ఎంపి చెప్పారు. కాగా గిరిజన సమస్యల పై రాష్ట్రపతి సానుకూలంగా స్పందించారని ఎంపి చెప్పారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అప్పటికప్పుడు భారత ప్రభుత్వానికి నివేదికలు తక్షణమే సిద్ధం చేయమని రాష్ట్ర పతి భవన్ సిబ్బందిని ఆదేశించారన్నారు. రాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో ఎంపీ కుటుంబ సభ్యులు అరకు మాజీ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్ తదితరులు ఉన్నారు.

## రైతులకు ఉచితంగా వరి విత్తనాలు పంపిణీ..

ఎటపాక, జులై 02, ప్రభాతవార్త



మండల పరిధిలోని చోడవరం గ్రామంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మాచినేని రాజేష్ ఆధ్వర్యం లో రైతులకు ఉచితంగా వరి విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. జగదాంబ త్రిశక్తి పీఠాధిపతి బెనారస్ బాబు అలాగే సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. రామారావు చేతుల మీదుగా మంగళవారం చోడవరం సచివాలయంలో నలభై మంది రైతులకు విత్తనాలు ఉచితంగా పంపిణీ చేయడం చేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... రైతులకు కష్ట సమయంలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా మంచిది అని, రైతులకు నా ద్వారా విత్తనాలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని, రైతులకు ఉచితంగా విత్తనాలు పంపిణీ చేయడం పట్ల బెనారస్ బాబు మాచినేని రాజేష్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొడియం మణి,ఎంపీటీసీ పెనుబల్లి కృష్ణ కుమారి,మాచినేని శ్రీనివాసరావు, కర్రీ శంకర్రావు, ఏపూరి మంగపతిరావు, గడేసుల నరేష్, బండారుపల్లి నరేష్, పేరాల మోహన్ రావు, పేరాల లక్ష్మణరావు, నలజాల శ్రీనివాసరావు, ఏలూరు వెంకన్న, కంగాల సత్తిబాబు, పెనుబల్లి గణేష్, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన వారిని ఓటరు గా చేర్పించండి : అధికారులకు వినతి..



నక్కపల్లి, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు ఆధ్వర్యంలో సచివాలయంలో మత్స్యకార సొసైటీ గత ఓటర్ల జాబితాను పరిశీలించడంతోపాటు నూతనంగా చేరే వారి వివరాలు ఆన్లైన్ పరిశీలన సక్రమంగా చేయాలని సొసైటీ సభ్యులు కోరారు. ఇదిలా ఉండగాలిసొసైటీలి లో "పాత ఓటర్లు ఒక పాస్ ఫోటో ఆధార్ కార్డు జిరాక్స్ ఆధార్ లింక్ అయినా ఫోనులి పట్టుకొని సచివాలయం కి వెళ్లి స్థానిక %ఖీణఉ% త్రినాధ్ ను సంప్రదించి మీ ఓటును ఆన్లైన్ చేయించుకోవాల్సిందిగా కోదండరావ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిక్కి సత్తియ, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, బొంది బాబురావు, మద్దు జోగిరాజు, వాసపల్లి అప్పారావు, జనసేన నాయకులు పిక్కి కోదండరావు, (బుజ్జి) బొంది గుర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## కంటి సేవల్లో ప్రగతి సాధించిన శంకర్ ఫౌండేషన్

మధురవాడ, జులై 02, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల్లో నాణ్య మై న కంటి వైద్య సేవల్లో పేరుగాంచిన శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్, నాయుడుతోట విశాఖపట్నం ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రై మాసికములో (ఏప్రిల్ – జూన్ 2024 అత్యధికముగా కంటి శస్త్ర చికిత్సలు మరియు ఔట్ పేషెంట్లు కు సేవలు అందించడములో గణనీయ ప్రగతి సాధించింది. ఈ మూడునెలల కాలములో అత్యధికముగా 8,839 కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి ప్రజల కళ్ళల్లో వెలుగులు నింపింది. అలాగే 50,555 ఔట్ పేషెంట్లు కు కంటి సేవలు అందించారు. అన్నిరకాల శస్త్ర చికిత్సలు : రెటీనా , రెటినాఇంజెక్షన్లు , గ్లకోమా , కార్నియా , పీడియాట్రిక్ కంటి వైద్యం , ఆర్బిట్ అక్యూలోప్లాస్టీ విభాగాలలో మంచిప్రగతిని సాధించినది అని శంకర్ ఫౌండేషన్ డి జి ఎం (పిఆర్ ) కే బంగారు రాజు ఒక ప్రకటనలో తెలిపారు. సామజిక కంటివైద్య సేవలలో భాగముగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో ని అనేక గ్రామాల్లో 130 ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించి, 3,265 మందికి కంటి శస్త్రచికిత్సలు నిర్వహించి వారి వారి గమ్య స్థానాలకు ఉచితముగా పంపించడము జరిగింది. శంకర్ ఫౌండేషన్ చేస్తున్న ఉచిత సేవలను కంటి రోగులు ఎంతగానో కొనియాడారు. హాస్పిటల్ స్థాపించిన (1997)నాటినుండి నేటివరకు 4,48,869 కంటి శస్త్ర చికిత్సలు , 26 ,14 ,402 ఔట్ పేషెంట్లు కు కంటి పరీక్షలు నిర్వహించి శంకర్ ఫౌండేషన్ నూతన మైలు రాయిని సాధించినది .ఇంత అద్భుత పని తీరును సాధించిన డాక్టర్లకు , సిబ్బందికి శంకర్ ఫౌండేషన్ ట్రస్టీస్ ఆత్మకూరు కృష్ణ కుమార్ , ఆత్మకూరు విజయ్ కుమార్ అభినందనలు తెలియచేసారు. కే రాధాకృష్ణన్, జనరల్ మేనేజర్ ఉద్యోగులను ఉద్దేశించి ఈరోజు నిర్వహించిన ఒక సమావేశము లో మాట్లాడుతూ ఆసుపత్రి అన్నివిభాగాలలో నాణ్యమైన కంటి సేవలను అందించడము ద్వారా ప్రజలకు మరింత చేరువైనదని పేర్కొన్నారు.

## ప్రజా ఫిర్యాదులు బాక్సులు సిద్ధం...






నక్కపల్లి, ప్రభాతవార్త

ప్రజా ఫిర్యాదులు బాక్సులు సిద్ధం...(నక్కపల్లి: ప్రభాతవార్త) రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకునేటట్లు వాటిని నేరుగా అధికారులతో చర్చించి పరిష్కరించేటట్లు చేపట్టే ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు సంబంధించి ఫిర్యాదుల బాక్సులు అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి ఆయా మండల స్థాయిలో అధికారులతో పార్టీ ముఖ్యులతో రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత చర్చించి ఉన్నారు. ప్రతిష్టాత్మంగా ఈ కార్యక్రమం కొనసాగాలని ప్రజలు ఏ ఒక్క సమస్యతో కూడా ఇబ్బందులు పడకూడదని ఏ నమ్మకంతో నైతే గెలిపించారు.. ఆ నమ్మకంతో నేరుగా మంత్రి దృష్టికి సమస్య చేరేటట్లు ఈ ఫిర్యాదులు విభాగం పని చేస్తుందని చెప్పినట్లు తెలిసింది ..!మూడు రోజులకు ఓసారి ఈ బాక్సును తెరిచి మంత్రి కార్యానికి చేర్చి విభాగాల వారీగా సరిచేసి మంత్రి పరిశీలన అనంతరం సంబంధిత విభాగాలకు పంపించే ఏర్పాట్లు చేయనున్నారు. రెండు మూడు రోజుల్లో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర హెూం మంత్రి లాంఛనంగా ప్రారంభించనున్నారు. ప్రజలు నేరుగా మంత్రికి సమస్య చెప్పుకోవడానికి అవకాశం ఉండొచ్చు ఉండకపోవచ్చు అందువలన ప్రతిష్టాత్మంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి ప్రధానమైన సెంటర్ల వద్ద ఈ ఫిర్యాదులు బాక్సులను ఏర్పాటు చేస్తున్నారు. ప్రజలకు అన్ని విధాలుగా వారి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కార దిశగా పనిచేయడమే ఏకైక లక్ష్యంగా ముందడుగులు వేస్తున్నామని అది పాయకరావుపేట నియోజకవర్గంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో కొనసాగుతుందని మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ప్రభాతవార్తకు తెలిపారు. ఆయా మండల స్థాయిలో అధికారులను సమయపరుస్తూ ఈ కార్యక్రమం కొనసాగుతుందని పాయకరావుపేట నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మంత్రి అనిత ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. నక్కపల్లి తో పాటు ఆయా కార్యాలయాల్లో ఫిర్యాదుల బాక్సులను అధికారులు సిద్ధం చేస్తున్నారు.

## ఢిల్లీలో సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం

విశాఖపట్నం, జూలై 2, ప్రభాతవార్త

పెంచిన పెంఛినీలు పథకం అమలుతో రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొందన్నా ఏపీ ఎంపీలు, వృద్ధులు, వికలాంగులు ఒంటరి మహిళలకు ఆసరాగా ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టు కుందన్నారు. ఈసందర్భంగా ఏపీ టీడీపీ ఎంపీలు ఢిల్లీలో ఎంపీల నివాసం వద్ద చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

## కోస్టల్ రైడర్స్‌పై ఉత్తరాంధ్ర లయిన్స్ విజయం

7వ పేజీ తరువాయి..

కేవలం ఒక వికెట్ కోల్పోయి 8.3ఓవర్లలోనే ఘనవిజయం సాదించింది. ఓపెనర్‌గా కెప్టెన్ గుల్ఫాం (24)బంతుల్లో, వికెట్ కీపర్ తరుణ్(50)24బంతుల్లోనే 5ఫూర్ల్, 4 సిక్సర్లలతో అర్ధసెంచరీ పూర్తి చేయగా, తపస్వి (56) 23బంతుల్లోనే 7ఫోర్ల్, 3 సిక్సర్లతో ఉత్తరాంధ్ర లయిన్స్ విజయం సాదించింది. ఏపీల్ గేం చేంజర్‌గా లయిన్స్ అజయ్‌కుమార్, ఏసిఏ ప్లేయిర్ ఆఫ్ ది మ్యాచ్‌గా లయిన్స్ అయ్యప్ప ఆర్‌వివిఆర్ సూపర్ స్ట్రీకర్‌గా లయిన్స్ తపస్వీ విజయం సాదించడం జరిగింది.

## ఎన్నికల వాగ్ధానాలు నిలెట్టుకున్న చంద్రబాబు



పాడేరు, జులై 02, ప్రభాతవార్త

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛను పంపిణీ చేసి ఎన్నికల వాగ్ధానం నిలబెట్టుకున్న చంద్రబాబు ,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కు ప్రజలు ఋుణపడి ఉన్నారంటూ బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక అన్నారు.పాడేరు ఐటీడీఏ రేకుల కాలనీ లో పాడేరు సచివాలయ సర్వేర్ లకే బాలయ్య ఇంటిఇంటి పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో మాజీమంత్రి మత్సరాస మణి కుమారి,,బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ,రవికుమార్ పెనుమాక, టీడీపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రవికుమార్ పెనుమాక మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వం లో రాష్ట్రానికి అమరావతి రాజధాని,పోలవరం నిర్మాణం తో పాటు సామాజిక పింఛన్లు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు భవాని రాము,స్థానిక ఎంపీటీసీ, బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పాపిటి రాజు,వి హెచ్ పి నేత వీర్రాజు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.12 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు పరిశీలన

**గిన్నెలకోట, జామి గూడ - వంతెనలు పూర్తి చేయడానికి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు :**


**మారుమూల ప్రాంతంలో సుడిగాలి పర్యటన**



పాడేరు, జులై 02, ప్రభాతవార్త

: జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పెదబయలు మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. రూ. 12 కోట్లతో నిర్మిస్తున్న రహదారి పనులను తనిఖీ చేశారు. బుసుపుట్టు జంక్షన్ నుండి పిట్టల బొర్ర జలపాతం వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రహదారి పనులను పరిశీలించారు. పిట్టల బొర్ర జంక్షన్ నుండి గిన్నెలకోట వరకు కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రహదారి పనులను తనిఖీ చేశారు. రు. 1 కోటి 40 లక్షల వ్యయంతో చేపట్టిన గిన్నెలకోట వంతెన పనులు నిధులు లేకపోవడంతో ఆగిపోయిన పనులకు వేరే గ్రాంట్ నుండి నిధులు మంజూరు చేస్తామని అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ ఆదేశించారు. అదేవిధంగా జామిగూడ వంతెన నిర్మాణానికి నిధులు లేకపోవడం వలన పనులు ప్రారంభించలేదని, ఆ వంతెన నిర్మాణానికి వేరే గ్రాండ్ నుండి నిధ్ర మంజూరు చేస్తామని ప్రతిపాదనలు సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రెండు మూడు నెలలు పనులు ప్రారంభించి తరతగినతున్న పూర్తి చేస్తామని గ్రామస్తులకు చెప్పారు. రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్మాణాలలో పటిష్టమైన నాణ్యతల పాటించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గిన్నెలకోట గ్రామంలో చాలా మందికి ఆధార్ కార్డు లేవని గ్రామస్తులు చెప్పడంతో మొబైల్ లో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. వికలాంగులకు సదరం సర్టిఫికెట్ జారీ చేయడానికి అవసరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. అంతకుముందు రోడకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆసుపత్రి రికార్డులు సక్రమంగా నిర్వహించలేదని వైద్యాధికారి, ఫార్మసిస్ట్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న బర్త్ వెయిటింగ్ హాల్ ను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. దిగువ కుమ్మడ గ్రామంలో పాఠశాల భవనం శిథిలమైందని కొత్త భవనాన్ని మంజూరు చేయాలని గ్రామస్తులు కోరగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. పక్కనే పాకలో నిర్వహిస్తున్న పాఠశాలను పరిశీలించారు. అక్కడ విద్యార్థులకు ఆధార్ కార్డులు లేవని గ్రామస్తులు చెప్పడంతో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అందరికీ ఆధార్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. తిరుగు ప్రయాణంలో బూసిపుట్టు గ్రామస్తులు ఆశ్రమ పాఠశాలకు తాగునీటి సదుపాయం కల్పించాలని కోరగా తగిన ఏర్పాట్లు చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ కె. వేణుగోపాల్, పంచాయితీరాజ్ డిఇ రవికుమార్, పెదబయలు ఎంపీడీవో విగ్నేష్, ముంచంగిపుట్టు ఎంపీడీవో కిరణ్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ ఏఈలు రాము ధ్రువ కుమార్, జబ్బర్ పంచాయితీరాజ్ ఏఈ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ డయేరియా పై అవగాహన ర్యాలీ



గొలుగొండ జులై 02, ప్రభాతవార్త

గ్రామాల్లో వ్యాప్తి చెందుతున్న డెంగు మరియు డయేరియా వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ అన్నారు. గొలుగొండ, చీడిగుమ్మల పిహెచ్సి ల పరిధిలో గ్రామాల వెంట అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రజలు అవగాహనతో మెలిగి వ్యాధులకు గురికాకుండా చూసుకోవాలన్నారు. ఇప్పటికే పలు రకాలుగా ర్యాలీలు సదస్సులు నిర్వహిస్తూ వస్తున్నామని సిబ్బందితో ఇంటింటా ప్రచారం అవగాహన కల్పిస్తున్నామని డాక్టర్ మధుసూదన్ తెలిపారు. పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని డాక్టర్ ధనుంజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కీర్తి, సిహెచ్ఓ ప్రసాదు సూపర్వైజర్,ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

## జర్సింగి బాలనాయుడు ఎత్తుకున్న జిల్లా కలెక్టర్

పాడేరు, జులై 02, ప్రభాతవార్త



జామి గుడ వంతెన నిర్మాణం పనులు ప్రారంభించాలని పెదబయలు మాజీ ఎంపీపీ జర్సింగి బాలం కోరగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కారులో తిరుగు ప్రయాణమైన ఆయన బాలం నాయుడు గురించి తెలుసుకొని వెనుక వచ్చి ఆయనతో మాట్లాడి ఎత్తుకొని అభినందించారు. నీ వయసు ఎంత అని తెలుసుకున్నారు. రు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నవని చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు.

## ముంచంగిపుట్టు, పెదబయలు మండలాల్లో మారుమూల ప్రాంతంలో అల్లూరి జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన......

**రూ.12 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్......**



ముంచంగిపుట్టు, జులై 02, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ముంచంగి పుట్టు, పెదబయలు మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. రూ. 12 కోట్లతో నిర్మిస్తున్న రహదారి పనులను తనిఖీ చేశారు. బుసుపుట్టు జంక్షన్ నుండి పిట్టల బొర్ర జలపాతం వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రహదారి పనులను పరిశీలించారు. పిట్టల బొర్ర జంక్షన్ నుండి గిన్నెలకోట వరకు కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రహదారి పనులను తనిఖీ చేశారు. రు. 1 కోటి 40 లక్షల వ్యయంతో చేపట్టిన గిన్నెలకోట వంతెన పనులు నిధులు లేకపోవడంతో ఆగిపోయిన పనులకు వేరే గ్రాంట్ నుండి నిధులు మంజూరు చేస్తామని అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ ఆదేశించారు. గిన్నెలకోట గ్రామంలో చాలా మందికి ఆధార్ కార్డు లేవని గ్రామస్తులు చెప్పడంతో మొబైల్ లో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. వికలాంగులకు సదరం సర్టిఫికెట్ జారీ చేయడానికి అవసరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. అంతకుముందు రోడకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆసుపత్రి రికార్డులు సక్రమంగా నిర్వహించలేదని వైద్యాధికారి, ఫార్మసిస్ట్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న బర్త్ వెయిటింగ్ హాల్ ను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. దిగువ కుమడ గ్రామంలో పాఠశాల భవనం శిథిలమైందని కొత్త భవనాన్ని మంజూరు చేయాలని గ్రామస్తులు కోరగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. పక్కనే పాకలో నిర్వహిస్తున్న పాఠశాలను పరిశీలించారు. అక్కడ విద్యార్థులకు ఆధార్ కార్డులు లేవని గ్రామస్తులు చెప్పడంతో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అందరికీ ఆధార్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. తిరుగు ప్రయాణంలో బూసిపుట్టు గ్రామస్తులు ఆశ్రమ పాఠశాలకు తాగునీటి సదుపాయం కల్పించాలని కోరగా తగిన ఏర్పాట్లు చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు.

## అమ్మవారిని దర్శించుకున్న ట్రైనీ కలెక్టర్లు:



పాడేరు, జులై 02, ప్రభాతవార్త

పాడేరు శ్రీమోద కొండమ్మ అమ్మవారిని ట్రైనీ కలెక్టర్లు మంగళవారం అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు,సభ్యులు స్వాగతం పలికారు.ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ వారి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం అలా కమిటీ ప్రధాన కార్యదర్శి కోటి బాబునాయుడు అమ్మవారి చిత్రపటాలను అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పద్మావతి,సభ్యులు కొట్టగుల్లి రామారావు,ప్రసాద్ నాయుడు,సురేష్,రమణ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ తలుపులమ్మ అమ్మవారి సేవలో ...

విశాఖపట్నం, జూలై 2, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ తలుపులమ్మ అమ్మవారిని జనసేన విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయ సిబ్బంది, అర్చకులు, పూర్ణకుంభంతో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులకు స్వాగతం పలికారు. అమ్మవారి గర్భాలయంలో అర్చకులు కుంకుమ పూజ నిర్వహించారు. పిమ్మట ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ తలంపులు తీర్చే తల్లి తలుపులమ్మ తల్లి అని, చినన నాటి నుంచి ప్రతి ముఖ్యమైన పనిలో అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీ అని అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## క్షతగాత్రుడ్ని ఆదుకున్న పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ

విశాఖ క్రైమ్, జూలై 2, ప్రభాతవార్త

విశాఖనగర పోలీసు కమిషనర్ క్షతగాత్రుడిని ఆదుకొని ఆసుపత్రికి తరలించారు మంగళవారం రాత్రి ఆరిలోవ క్యూ వన్ ఆసుపత్రి దరి ఓ వ్యక్తి బీర్రా టీఎస్ రోడ్డు దాటుతుండగా ఓ బైకిస్ట్ అతనిని ఢీకొట్టాడు.. దీంతో ఆ వ్యక్తి తీవ్రంగా గాయపడి రోడ్డుపై పడిఉన్నారు. పెందుర్తి స్టేషన్ పరిధిలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని ముగించుకొని సింహాచలం మీదుగా హనుమంతువాక వైపు వెళుతున్న సీపీ శంఖబ్రత బాగ్చీ అతనిని గమనించారు. వెంటనే కాన్వాయ్ ఆపి వివరాలు తెలుసుకున్నారు. స్పందించిన సీపీ క్షతగాత్రుడిని తన కాన్వాయ్ లో చికిత్స నిమిత్తం కేజీహెచ్ తరలించారు. దీంతో క్షతగాత్రుని బంధువులు సీపీకి కృతజ్ఞతలు తెలిపారు.

## 98వార్డులో 99.22 శాతం పింఛన్లు



సింహాచలం జూలై 2 ప్రభాతవార్త

98వార్డులో 99.22 శాతం ఫించన్లు పూర్తి ,చేసినట్లు వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం తెలిపారు. సోమవారం ప్రారంభం అయిన ఫించన్లు మంగళవారం అయిన ఫించన్లు మంగళవారము పూర్తి అయింది. 4000 రూపాయలు ఫించన్లు 3నెలలు భాకితో 7000రూపాయలు అందడంతో ఆనంద పడ్డారు. వార్డులో 1940 ఫించన్లు గాను కోటి 33 లక్షలు14 వేల రూపాయలు అందజేసినట్లు సి.ఓ మురళీ కుమారి తెలియపరిచారు.

## ఎందుకు కట్టారో తెలియదు..

యలమంచిలి, జూలై 2, ప్రభాతవార్త

ఆసుపత్రి నిర్మాణం చేసేటప్పుడు ప్రజలకు ఎంతవరకు ఉపయోగపడుతుందో కూడా తెలియకుండా నిర్మించారంటు ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ విమర్శించారు. ఎలమంచిలి పట్టణం లో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ని సందర్శించిన సుందరపు విజయ్‌కుమార్ సిహెచ్‌సిలోని ప్రతి వార్డును పరిశీలించారు. ఈసందర్భంగా స్థానిక వైద్యాధికారులను పూర్తి సమాచారాన్ని తెలుస కునేందు కు విలువ వైద్య అధికారులు సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ హాస్పిటల్ కట్టాలంటే ఇక్కడ ఉన్న పాపులేషన్ ఆధారంగా హాస్పిటల్ నిర్మించాలని గత ప్రభుత్వం ఎందుకు కట్టారో తెలియటం లేదని ఎమ్మెల్యే అన్నారు. ఇక్కడ కట్టిన నూతన ఆసుపత్రి ఫుల్ ఫ్లేజర్ ఆసుపత్రి కాదని 30శాతం పూర్తిచేసి గత ప్రభుత్వం ఇక్కడికి మార్చారని అన్నారు. హాస్పిటల్ ఎంట్రన్స్ మాత్రమే కట్టారని గత ప్రభుత్వం శిలాఫలకాలు మాత్రమే ఈ హాస్పిటల్ ఉపయోగపడిందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలకి సౌకర్యం కల్పించే విధంగా డాక్టర్స్‌తో చర్చించి మెరుగైన సౌకరా ్యలతో హాస్పటల్ తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే తెలిపారు. ఆసుపత్రి ఎలా నిర్మించారని తెలియకుండా నిర్మిం చారని గత ప్రభుత్వం చేసిన తప్పులను పనులు మా ప్రభుత్వంలో చేయమని హాస్పిటల్ అభివృద్ధికి మా వంతు కృషి చేస్తామని అన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం అన్ని వసతులు కల్పించడంతోపాటు ప్రజలు ఆరోగ్యం మెరుగుపరిచే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య అధికారులు సిబ్బంది మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ కూటమి నాయకులు కొట్టారు. సాంబ కొట్టారు నరేష్ పెట్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపోర్టు ఆధారిటీలో...

విశాఖపట్నం, జూలై 2, ప్రభాతవార్త

ఈస్ట్‌కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ ప్రమేశ్వర్ ఫంక్వాల్, ఐఆర్సీఈ ముఖ్య ఆపరేషన్స్ మేనేజర్ వై నాగేంద్ర బాబు ఐఆర్టిఎస్, వాల్టేర్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ వారి బృందం విశాఖ పోర్టులో మంగళవారం పర్యటించింది పోర్టు చైర్‌మెన్ డా.ఎం.అంగముత్తు రైల్వేబృందానికి సదరు స్వాగతం పలికారు. పాట్నాలో భాగంగా తూర్పుకొస్తా రైల్వే జనరల్ మేనేజర్ పోర్టులో రైల్వే సైడింగ్స్‌ను తనిఖీ చేశారు. ట్రాక్ నిర్వ హణ సిగ్నలింగ్ ఇతర నిర్వహణ అంశాలను విచారించారు. పర్యటనలో భాగంగా విశాఖ క్రైంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్‌ను సందర్శించారు. పోర్టు ఛైర్మన్ రైల్వే జనరల్ మేనేజర్‌లు పలు ఉపయుక్తమైన అంశాలను చర్చించారు. రైల్వే లైన్‌ల ఎలక్ట్రిఫికేషన్ నవీకరణ ఎక్కువ బోగీలు వినియోగం, రైల్వే ద్వారా తరలింపు వంటి వివిధ రైల్వే సమస్యలు వారి చర్చల్లో భాగమయ్యాయి అల్యూమినియం వ్యవసాయ ఉత్పత్తులు బొగ్గు, ఇతర ముఖ్యమైన వస్తువుల రవాణాలో పెరుగుదలపై రైల్వేలు పోర్టు అభివృద్ధికి పరస్పర సహకారం ప్రాము ఖ్య తను గుర్తించారు. సమాచారాన్ని వీపీఏ కార్యదర్శి టి.వేణుగోపాల్ మీడియాకు విడుదల చేశారు.

## అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించాం..

గాజువాక, జూలై 2, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ సంకల్పాన్ని ఎవరు అడ్డుకోలేరని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలు చేస్తామని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు గాజువాక తెదేపా కార్యాలయంలో నిర్వహించిన కూటమి ఆత్మీయ సమావే శంలో పల్లా పాల్గొని మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా ఒక్క రోజులోనే పూర్తిచేసి అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించామన్నారు. దీనిని సాదించడంలో భాగస్వాము లు అయిన రాష్ట్ర ప్రభుత్వం అదికారులకు సచివాలయ సిబ్బందికి కూటమి నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. వాలంటీర్లు లేకపోతే పింఛన్లు ఇవ్వలేమని ఎన్నికల ముందు అనేక డ్రామాలాడి ప్రతిపక్షాలపై కుట్రలు చేసిన గత ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డికి కనువిప్పు కల్గించామని అన్నారు. ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సహకారంతో ప్రధాని మోడీ ఆశీస్సులతో ఈ రాష్ట్రం సర్వతో ముఖో భివృద్ధి వైపు దూసుకుపోతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు పరుస్తుందని ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడైనటువంటి పోలవరం రాజధాని అమరావతిలో నిర్మాణానికి అధిక ప్రాధ్యాన్యత ఇస్తామని అన్నారు.జీవీఎంసీ పై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, 79వ కార్పొరేటర్ బొండా జగన్, 67వ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, 88వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, 66వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు, గాజువాక తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, 75వ ఇంచార్జి పులి వెంకటరమణారెడ్డి జనసేన రాష్ట్ర నాయకులు గంధం వెంకట్రావు పాల్గొన్నారు.

## సమష్టికృషితో వరదలను సమర్ధవంతంగా ఎదుర్కొందాం...!

**- కూనవరం వరద సమీక్షా సమావేశంలో : తహసీల్దార్ మురళీకృష్ణ**



కూనవరం, జూలై 2, ప్రభాతవార్త

సమష్టికృషితో వరదలను ఎదుర్కొందామని, ఇందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని, ప్రజా ప్రతినిధులు, అన్ని రాజకీయ పక్షాలు సహకరించి తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని స్థానిక తహసీల్దార్ మురళీకృష్ణ అన్నారు. అల్లూరి జిల్లా కూనవరం తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం రోజున వరద సమీక్షా సమా వేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరదలలో ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టం సంభవించకూడదన్నారు. డిజార్డర్ మేనేజ్‌మెంట్ రావడం వారు శిక్షణలు పొందడం జరిగిందని అంటూ వరదలలో చిక్కుకున్న వారిని ఏ విధంగా రక్షించాలో వారు శిక్షణ పొందారన్నారు. అలాగే నాటు పడవలను ఉపయోగించడానికి మండలంలో నున్న పడవల యజమానుల లిస్టును కూడా సేకరించామన్నారు. టార్ఫలియన్స్ కూడా రానున్నాయన్నారు. బఫర్‌స్టాక్ కూడా రెండు మూడు రోజుల్లో రానున్నట్లు తెలిపారు. అధికారులతో మండల లెవెల్ టీంలు, విలేజ్ టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఐదేళ్ళలో వ్యవస్థలన్నీ...

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

ఐదేళ్ళలో వైసిపి పాలనలో వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టించారని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత గత ప్రభుత్వ పాలకులపై మండిపడ్డారు. ఈ మేరకు ఆమె మంగళవారం మధ్యాహ్నం విశాఖ సెంట్రల్ జైల్‌ను సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విశాఖ సెంట్రల్ జైల్లో సిబ్బందికి ఖైదీలకు కనీస వసతులు లేవని, పట్టుమని 12 ఏళ్ళు నిండని చిన్నారులు గంజాయికేసులో ఖైదీలుగా జైలులో ఉన్నారని తెలిపారు. చిన్నారులు రూ.5-10 వేలకు గంజాయి అమ్ముతూ గంజాయి కేసుల్లో ఇరుక్కొని జైల్లో మగ్గుతున్నారన్నారు. అసలు దొంగలు బయట దర్జాగా తిరుగుతున్నారని, అమాయకులు లోపల జైల్లో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. గంజాయి కేసుల్లో అసలైన దోషులకు శిక్ష తప్పదని పూర్తిస్థాయి విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు పనిచేయడానికి సరైన వసతులు లేవని, మహిళ పోలీసులు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. పోలీస్ క్వార్టర్స్ శిథిలావస్తలో ఉనా ్నయన్నారు. పోలీస్ వెహికల్ ముందు వెళ్తుంటే...వెనుక ఉన్న వారు ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. సెంట్రల్ జైల్లో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కేంద్ర కారాగారం 800 మంది కెపాసిటి ఉంటే 3 రెట్లు అధికంగా ఖైదీలు ఉన్నారని తెలిపారు. పెరిగిన నేరాలను బట్టి 2500 మంది ఖైదీలు జైలులో ఉన్నారన్నారు. ఇందులో 1200 మంది గంజాయి ఖైదీలు ఉన్నారని చెప్పారు. జైలు లోపల హృదయ విదారకరం దృశ్యాలు లు చూసి చలించిపోయానని తెలిపారు. త్వరలో సెంట్రల్ జైల్లో గంజాయి డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ఆమె ప్రకటించారు. దీనిపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి జైలుసిబ్బంది సంక్షేమం చూస్తామని హామీ ఇచ్చారు. అధేవిధంగా ఖైదీలకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి వారి ఆరోగ్యానికి పెద్దపీట వేస్తాం అని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించి ఉక్కుపాదంమోపుతాం అన్నారు. త్వరలో ఆరిలోవ నూతన పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుందని ఆమె వెల్లడించారు. అసలు దిశ చట్టం చేయలేదని, ఇక దిశ చట్టం ఎక్కడ ఉంటుందని, అందచేతనే దిశ పోలీస్‌స్టేషన్ పేరు మారుస్తున్నట్టు ప్రకటించారు. సిఎస్ఆర్ నిధులతో 76 టెస్తులు నిర్వహించే ఒక ల్యాబ్ ప్రారంభించామన్నారు. క్షమాభిక్షలకు కూడా ఐదేళ్ళ నుంచి నిలిపివేశారన్నారు. లోపల అనేక వస్తువులు తయారుచేస్తున్నారని, వాటిని అమ్మకాలు చేసేందుకు కూడా తాము ఆలోచన చేస్తామని చెప్పారు. గంజాయిని అరికట్టేందుకే మంత్రుల సబ్‌కమిటి కూడా ఏర్పాటు చేసామన్నారు. వాస్తవ పరిస్థితులు తెల్సుకునేందుకు జైల్లో పర్యటించామన్నారు. కనీసం బెయిల్ మంజూరు చేసుకోలేక అనేక మంది జైల్లో మగ్గుతున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. గంజాయి కేసుల్లో ఇరుక్కున్న రిమాండ్ ఖైదీలతో మాట్లాడారు. ఘటనలకు సంబంధించిన వివరాలను అడిగి తెల్సుకున్నారు. జైలు సందర్శనలో భాగంగా శ్రామికవనంలో ఖైదీలు తయారుచేస్తున్న వివిధ వస్తువులను పరిశీలించారు. ప్రింటింగ్ ప్రెస్, బుక్ బైండింగ్, చేనేత మగ్గం, శానిటైజర్, దర్రీ యూనిట్, స్టీల్ యూనిట్, పెయింటింగ్ కేంద్రాలను తనిఖీ చేసారు. అక్కడ తయారవుతున్న నోటు పుస్తకాలు, బైండింగ్ పుస్తకాలు, చేనేత వస్త్రాలు, కుర్చీలు, శానిటైజర్ కిట్లు, ఇతర వస్తువులను పరిశీలించారు. అక్కడ నైపుణ్యంతో పనిచేస్తున్న ఖైదీలతో ఆమె మాట్లాడారు.

### గంజాయి కేసు ఖైదీలతో మంత్రి మాటామంతీ

జైలు సందర్శనలో భాగంగా రాష్ట్ర హోం మంత్రి గంజాయికేసులోని రిమాండ్ ఖైదీలతో మాట్లాడారు. ఘటనలకు సంబంధించిన వివరాలను అడిగి తెల్సుకున్నారు. అతి చిన్న వయసులో అక్కడికి వచ్చిన ఓ యువకుడిని చూసిన ఆమె ఒకింత ఆశ్చరాన్నికిగురై విచారం వ్యక్తం చేసారు. ఈ క్రమంలో కొంత మంది ఖైదీలు వారికున్న సమస్యలపై మంత్రికి మొరపెట్టుకున్నారు. సత్ప్రవర్తన కలిగిన కేటగిరిలో అవకాశం పొందినప్పటికి ఉపశమనం కలగలేదని పలువురు మంత్రి దృష్టికి తీసుకురాగా..దానికి గల కారణాలను అక్కడున్న అధికారులను అడిగి తెల్సుకున్నారు. అనంతరం స్పందించిన ఆమె సుప్రీంకోర్టు నిబంధనల మేరకు న్యాయ నిపుణులతో చర్చించి చర్యలు తీసుకుంటామని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### పోలీసులకు అన్ని రకాల వసతులు కల్పించి...పనిచేయించుకుంటాం

జైలు సందర్శనం అనంతరం బయట మీడియాతో మంత్రి వివిధ అంశాలపై మాట్లాడారు. జైలు లోపల పరిశీలించిన అంశాలను ఆమె వెల్లడించారు. అమాయకులైన గిరిజన యువత గంజాయి కేసుల్లో ఇరుక్కుంటున్నారని,దీనికి ఉపశమనం కల్పించే మార్గంపై ఆలోచిస్తామని చెప్పారు. ఖైదీల సమస్యలను పరిష్కరించేందుకు ఎలాగైతే ముందుకు వెళతామో, జైళ్ళలో పనిచేసే అధికారులు, సిబ్బంది తాలుక సమస్యలను పరిష్కరించేందుకు కూడా అంతే ప్రత్యేకమైన దృష్టిసారిస్తామని పేర్కొన్నారు. సివిల్ పోలీస్‌లతో సమానంగా అన్ని రకాల వసతులు, హక్కులు కల్పించేందుకు అధ్యయనం చేసి చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులకు క్వార్టర్లు, వాహనాలు సమకూరుస్తామని తెలిపారు. కనీస వసతులు, హక్కులు కల్పించేందుకు అధ్యయనం చేసి చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులకు క్వార్టర్లు, వాహనాలు సమకూరుస్తామని తెలిపారు. కనీస వసతులు కూడా లేని పరిస్థితి అక్కడక్కడా కనిపిస్తోందని, పూర్తిస్థాయిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, అదే రీతిలో వారితో పనిచేయిస్తామని మంత్రి పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం అమలుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే శ్రామిక వనలంలో ఖైదీలు తయారుచేస్తున్న వస్తువులకు మంచి మార్కెటింగ సదుపాయం కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు. జైలు సందర్శనలో ఆమె వెంట సూపింటెండెం కిశోర్‌కుమార్, అదనపు సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ సూపరింటెండెంట్లు రామచంద్రరావు, కమలాకర్‌రావు, సివిల్ డిసిపిలు, ఇతర పోలీసు అధికారులు, డిప్యూటీ సివిల్ సరజన్ ఆర్‌విఎస్ కుమార్, సివిల్ సర్జన్లు పాల్గొన్నారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి..

విశాఖపట్నం, జూలై 2, ప్రభాతవార్త

శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్దానంలో మంగళవారం స్వర్ణ పుష్పార్చన (అష్టదళ పద్మారాధన) 108స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజ ఉదయం 7గంటల నుంచి 8గంటలవరకు నిర్వహించుట జరిగింది. ఈ పూజలో ఉభయదాతలు 12 పాల్గొన్నారు. ఈ పూజలో రుసుము రూ.116 ఈ పూజకు దంపతులు ను లేక ఇద్దరిని అనుమతించబడును శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి అక్షకుంకుమార్చన శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి లక్షకుంకుమార్చన ప్రత్యేక పూజ జరిగింది.

## ప్రజలతో సీపీ శంఖబ్రత బాగ్చి ముఖాముఖి

విశాఖక్రైం-ప్రభాతవార్త

పోలీసులతో ప్రజలకు సత్సంబందాలను మెరుగుపరచడానికి నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రాత బాగ్చి ప్రజలతో ముఖాముఖి అనే కార్యక్రమానికి రూపకల్పన చేసి ఆచరణలో పెట్టారు మంగళవారం రాత్రి పెందుర్తి స్టేషన్ పరిధిలో రాజులచెరువు వాంబే కోలనీలో నిర్వహించిన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో 5గురు స్ధానికులు తమ సమస్యలను సిపికి విన్నవించారు. వారి ప్రాంతంలో రాత్రి పూట లైటింగ్ సరిపడినంత లేదనీ లైట్లు సరిపడినన్ని అమర్చమని కోరారు. భద్రతతా ప్రమాణాలు పెరిగే విధంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయమని కోరారు. కోలనీ చుట్టుపక్కల ఉన్న పొదలను తొలగించమని గంజాయి సేవిస్తున్న వారికి అడ్డుకట్ట వేయమని రాత్రి వేళల్లో ఆకాతాయిల ఆగడాలను అరికట్టమని కోరారు. దీనికి సీపీ స్పందించి చర్యలు చేపడతామని ప్రజలకు తెలిపారు. ఈకార్యక్రమంలో డిసిపి-2 సత్తిబాబు మాట్లాడుతూ సిపి శంఖబ్రత బాగ్చి మొట్టమొదటగా ప్రజలతో ముఖాముఖి ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసినందునకు తాను ఈ ప్రాంతాన్ని భద్రతా పరంగా దత్తత తీసుకుంటున్నానని తెలిపారు. ఈ ప్రాంతంపై నిరంతరం ప్రత్యేక ద్రుష్టిసారిస్తానని తెలిపారు ఈకార్యక్రమంలో డిసిపి (క్రైమ్స్)వెంకటరత్నం ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట ..

విశాఖక్రైమ్, ప్రభాతవార్త

పోలీస్ సంక్షేమం కోసం పెద్ద పీట వేస్తున్నామని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. విశాఖ కమిషనరేట్ పరిధిలో పనిచేసే పోలీస్ సిబ్బంది క్రమశిక్షణకు మారుపేరుగా ఉండాలన్నారు. మంగళవారం నగర ఆర్మ్డ్ రిజర్వ్ ఆవరణలో గల పోలీసు కార్యాలయాలను ఇతర పోలీసు సంక్షేమ భవనాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ అదికారులను సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్యాలయ ఆవరణలను పరిశుభ్రంగా ఉంచుకోవాల న్నారు. పోలీసు కట్టడాల దరి ప్రాంతాలు అధ్వాన్నంగా వదిలేయకుండా ఉద్యానవనాలుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. కార్యాలయాలలో మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండాలన అదేశించారు. ఫైర్ సర్వీస్ సిబ్బంది మరింత మెరుగ్గా నిర్వహించడానికి వీలుగా తమకు అవసరమైన 11రకాల సేఫ్టీ సామాగ్రి కొనుగోలుగా మంజూరు కొరకు పై అధికారులకు దరఖాస్తు చేశామని వెల్లడించారు. వెల్ఫేర్ కొరకూ ఎటువంటి అవసరాలున్న నేరుగా గానీ తాను తెలిపిన నంబరు ద్వారా గానీ తెలియజేయమని తెలిపారు. పాపా హోం ను సందర్శించి అక్కడి బాలుర విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపరచాలని తెలిపారు. వారి వసతులను పరిశీలించి తగు మార్పులను సూచించఅరు ప్రస్తుతం నూతనంగా నిర్మించిన వెహికల్ షెడ్‌తో పాటు అన్ని వాహానాలకు షెల్టర్ ఉండేలా అదనముగా మరొక నిర్మాణానికి ప్రతిపాదించారు. క్లూస్ టీం కార్యాలయం సిబ్బందికి మరిన్ని నూతన సాంకేతికను ఉపయోగించి కేసులను త్వరితగతిన చేదించేలా సాక్ష్యాలు సేకరించాలని తెలిపారు. ఐ.టీ కోర్ సిబ్బందితో మాట్లాడి సాఫ్ట్‌వేర్‌లపై ఆరా తీసి తగు ఆదే శాలు జారీచేశారు. సిసి ఆర్‌బిలో వివిధ కేసుల ఫైళ్ళు భద్రపరుస్తున్న తీరును పరిశీలించారు. సిబ్బందికి పెరేడ్ నిర్వహిస్తున్న విధానం ఆరాతీశారు. తాను మళ్ళీ తనిఖీకు వచ్చే సమయానికి పరిసరాల శుభ్రత తో పాటుగా ఉద్యానవన పనులు ఇతర ఆదేశాలు పూర్తి కావాలని తెలియజేశారు. ఈసందర్శనలో నగర సిపితో పాటుగా జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె ఫక్కిరప్ప, ఏడిసిపిలు, ఏసిపిలు ఆర్‌ఐలు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

# స్వర్గీయ తాలాడ సన్నిబాబు చిరస్మరణీయుడు

## నగర పంచాయితీ వైస్ చైర్మన్ రామారావు



నెల్లిమర్ల, జూలై 2 ప్రభాతవార్త

సిపిఐ సీనియర్ నాయకుడు, ప్రముఖ కళాకారుడు స్వర్గీయ తాలాడ సన్నిబాబు చిరస్మరణీయుడు అని నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని జర జాపుపేటలో సన్నిబాబు సంస్మరణ సభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు సన్నిబాబు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎరుబోతు సన్యాసిరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో రామారావు మాట్లాడుతూ సన్నిబాబు ప్రజల సమస్యల పరిష్కారానికి ఐదు దశాబ్దాల కాలం పాటు పోరాట పంథా అనుసరించారని అన్నారు. వామపక్ష భావాలను పుణికిపుచ్చుకున్న సన్నిబాబు ప్రజలను చైతన్యం చేయడంలో ముందంజలో ఉండేవారని అన్నారు. కళాకారుడుగా రాష్ట్ర రాష్ట్రేతర ప్రాంతాల్లో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి తన నటనా నైపుణ్యంతో పౌరాణిక, సాంఘిక నాటక పోటీల్లో ఎన్నో అవార్డులు సాధించి జరజాపుపేట గ్రామానికి కీర్తి ప్రతిష్టలు పెంచారని అన్నారు. సన్నిబాబు విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిల సన్యాసిరావుతో పాటు టిడిపి నాయకులు అవనాపు సత్యనారాయణ, కాళ్ల రాజశేఖర్, జనసేన నాయకులు ఎం.ఎం. నాయుడు, నల్లి బంగారు చంద్రశేఖర్,పాండ్రంకి సత్యనారా యణ, వైసిపి నాయకులు నల్లి శ్రీను, మద్దిల వాసు,తుమ్ము నారాయణమూర్తి,సిపిఎం నాయకుడు కిల్లంపల్లి రామారావు, సిపిఐ మాజీ నాయకులు సుంకర సన్యాసిరావు, దుర్గారావు,కనకల రాము, మిమ్స్ హెచ్ఆర్ జిఎం ఆరిపాక శ్రీనివాసరావు, గరివిడి ఎంఇఓ పోలుబోతు రామారావు, రిటైర్డు ఎంఇఓ ఆరిపాక కృష్ణమాచారి, డైట్ లెక్చరర్ మాత రామకృష్ణ,న్యాయవాది ఫాల్గుణరావు,ఇఫ్టూ నాయకుడు నామాల తిరుపతిరావు,జూట్ మిల్లు శ్రామిక సంఘం నాయకుడు పతివాడ అప్పారావు, పలువురు ఉపాధ్యాయులు, రిటైర్డు ఉపాధ్యాయులు, సన్నిబాబు కుమారుడు తాలాడ గణేష్ ప్రసంగించారు.

# ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి

నెల్లిమర్ల,జూలై 2 ప్రబాతవార్త



ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని మండల విద్యాశాఖాధికారిలు ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, ఈపు విజయ్‌కుమార్ సూచించారు. స్థానిక ఎంఇఓ కార్యాలయంలో మండలంలోని ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు ప్రార్ధన కార్యక్రమాన్ని క్రమశిక్షణతో నిర్వహించాలని అన్నారు. నిరంతర ప్రక్రియలు సక్రమంగా నిర్వహించేలా చూడాలని అన్నారు. విద్యార్దుల హాజరు 10.30లోగా వేయించడం, టాయిలెట్స్ శుభ్రంగా ఉంచేలా చూడడం, నైపుణ్యంతో కూడిన విద్యను భోధించడం, మద్యాహ్న భోజనాన్ని నాణ్యత ఉండేలా చూడడం తదితర అంశాలపై తగిన దృష్టి పెట్టాలని అన్నారు. పాఠశాలను తమ స్వంతంగా భావించి పాఠశాల బాగోగులు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు చూడాలని అన్నారు. ఉపాధ్యాయులు ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్దుల ఆత్మాభిమానం దెబ్బతినేలా ప్రవర్తించరాదని తెలిపారు. స్టూడెంట్ కిట్ ఇప్పటికే అన్ని పాఠశాలలకు పంపిణీ చేయడం జరిగిందని, వాటిని విద్యార్దులకు పంపినీ చేయాలని ఆదేశించారు. ఫేజ్ 1,2 పాఠశాలల నాడు నేడు అన్ని రికార్డులు, రిజిస్టర్లు ఖచ్చితంగా నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ అశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ కర్రి సూర్యనారాయణ, హెచ్ఎంలు, సిఆర్‌పిలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీలో ప్రజాప్రతినిధులను విస్మరించడమా?



నెల్లిమర్ల, జూలై 2 ప్రభాతవార్త

సామాజిక పింఛన్లు పంపిణీలో ప్రజా ప్రతినిధులను విస్మరించడం దారుణమని నగర పంచాయతీకి చెందిన పలువురు కౌన్సిలర్లు వ్యాఖ్యానించారు. ఈ మేరకు వారు సచివాలయ సిబ్బంది తీరుపై వారు అసంతృప్తి వ్యక్తం చేస్తూ నగర పంచాయితీ మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావుకు మంగళవారం కలుసుకుని వినతి పత్రం అందజేశారు. తాము కౌన్సిలర్లం అయినప్పటికి తమకు ఎలాంటి ఆహ్వానం గాని, సమాచారం గాని లేకుండా పింఛను సొమ్ము పంపిణీ చేయడమేమిటని కౌన్సిలర్లు మైపాడ ప్రసాద్, మొయిద శ్రీనివాసరావు, చిక్కాల సంతోష్‌కుమార్,పైల మురళీ, బూర సత్తిబాబు తదితరులు మేనేజర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సంతోష్‌కుమార్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆరోపణలు సరికాదు : ఎంపిపి

శృంగవరపుకోట, జూలై 2 ప్రభాతవార్త



ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో మూల బొడ్డవర పంచాయతీ సర్పంచ్ దేవాపురపు మీన చేసిన ఆరోపణలు సరికాదని ఎంపిపి ఎస్.సోమేశ్వరరావు తెలిపారు. మంగళవారం బొడ్డవర సచివాలయం వద్ద ఎంపిపి సోమేశ్వరరావు విలేకర్లతో మాట్లాడుతూ ముందుగా పంచాయతీ పరిధిలో అమ్మపాలెం గ్రామంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని సచివాలయ సిబ్బంది సర్పంచ్ మీనకు ఉదయం ఆరు గంటలకు సమాచారం ఇవ్వడం జరిగిందని అయతే ఆమె పింఛన్లు కార క్రమంలో పాల్గనడానికి చాలా సమయం పట్టిందని ఆమె రాక ఆలస్యం కారణంగా సచివాలయ సిబ్బంది, పంచాయతీ వార్డు మెంబర్లు కలిసి పింఛన్లు పంపిణీ చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు ఉదయం ఆరు గంటల నుంచి పింఛన్లు పంపిణీ చేశామన్నారు. సర్పంచ్ మీన తప్పు చేసి టీడీపీ వ్యక్తులపై నిందలు మోపడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాగునీరు అందివ్వండి

కురుపాం, జూలై 2 ప్రభాతవార్త



గిరిసీమలలో తాగే నీటి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే పరిష్కరించాలని కోరుతూ సంఘం ఆధ్వర్యంలో దర్నా నిర్వహించారు. కురుపాంలో మండల పరషత్ కార్యాలయాల వద్ద పలు గిరిజన గ్రామాల గిరిజనులు సోమవారం దర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలో తోలుంగ్యాడ, బడ్డడగూడ, తయ్యాలగూడ మంచినీటి బోర్లు వేయాలని డిమాండ్ చేస్తూ కురుపాం ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయం ఎదుట గిరిజన సంఘం ఆధ్వర్యంలో దర్నా నిర్వహించి బైఠాయించారు. అనంతరం జెఈకి మెమోరాండం ఇచ్చారు. ఎనిమిది రోజుల్లో తోలుంగ్యాడకు బోరు వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు, గిరిజన సంఘ నాయకులు ఎం.శ్రీను, అడ్డమేశ్వరరావు, వెంకటరావు, బాస్కరరావు, రమేష్ పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల బకాయిలను వెంటనే చెల్లించాలి

మక్కువ, జూలై 2 ప్రభాతవార్త :



ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు ఉపాధి కూలీలు బకాయిలు చెల్లించాలని రెండు పూటలా పని రద్దు చేయాలని సంవత్సరానికి రెండువందల రోజులు పని కల్పించాలని 400 రూపాయలు కూలీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మక్కువ ఎంపిడివో కార్యాలయం వద్ద దర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు గిరిజన సంఘం జిల్లా నాయకులు టి.ప్రభాకర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేసిన 14 రోజుల్లో బిల్లులు చేయాలని చట్టంలో ఉన్నప్పటికీ గత ఐదు వారాల నుంచి బిల్లులు చేయలేదని గత ఏడు నెలల నుంచి వ్యవసాయ పనులు లేక, ఇటు ఉపాధి బిల్లులు కాక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఎన్నికల ముందు బిల్లులు చేసినట్లు ఎన్నికలు అయిన తరువాత బిల్లులు చేయడం లేదన్నారు. అలాగే వ్యవసాయంలో యంత్రీకరణ పెరుగుతున్న కొద్దీ వ్యవసాయ పనిదినాలు తగ్గిపోతున్నాయన్నారు. అందుకని ప్రభుత్వం 200 రోజుల పనిదినాలు పెంచి 400 రూపాయలు కూలీ ఇవ్వాలని ఎంపిడివోకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. మెడికల్ కిట్లు, టెంట్లు, మంచినీరు, మజ్జిగ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పార, పలుగు తట్టల నిర్వహణ కోసం డబ్బులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు అడ్డమేశ్వరరావు,, వెంకటరావు , రమేష్ బాస్కరరావు పాల్గొన్నారు.



# డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

గజపతినగరం, జూలై 2 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశాలకు మంగళవారం ఆన్‌లైన్ ద్వారా అడ్మిషన్లు ప్రక్రియ ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రావాడ సత్యనారాయణ తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలుగాను తమ కళాశాలలో బి.జెడ్.సి, ఎం.పి.సి, బి.ఎలో పొలిటికల్ సైన్స్, హిస్టరీ గ్రూప్ ఉన్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు తమ ఇంటర్మీడియట్ టిసి తసీఉకుని తమ కళాశాలకు వస్తే తామే ఫ్రీగా ఆన్‌లైన్ చేస్తామని తెలిపారు.

# అవినీతి కుంభకోణాలపై సమగ్ర విచారణ జరపాలి : గద్దేబాబూరావు



చీపురుపల్లి, జూలై 2 ప్రభాతవార్త :

గత ప్రభుత్వ పాలనలో జరిగిన కోట్లాది రూపాయల అవినీతి కుంభకోణాలపైన సమగ్ర విచారణ జరిపించి అందుకు కారుకులైన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ మాజీ విప్ గద్దేబాబూరావు అన్నారు. మంగళవారం తన నివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సివిల్ సప్లయి బియ్యం సరఫరాకి సంబందించి 31 వేల కోట్ల రూపాయలు అవినీతి కాకినాడ పోర్టు నుంచి జరిగిందని ఆయన అన్నారు. ద్వారపూడి చంద్రశేఖర్‌రెడ్డి సొంతంగా చెప్పుకుని కొనుగోలు చేసి సింగపూర్, మలేషియా, కెనడా రాష్ట్రాలకు సివిల్ సప్లయి బియ్యాన్ని తరలించి కుంభకోణానికి పాల్పడ్డారన్నారు. బోగాపురం ఎయిర్‌పోర్టు భూములలో 1300 కోట్లు రూపాయలు కుంభకోణానికి అప్పటి చీఫ్ సెక్రటరీ నేతృత్వంలో అవినీతి కుంభకోణం జరిగిందన్నారు. విజయసాయిరెడ్డి ఆద్వర్యంలో విశాఖపట్నంలో దసపల్ల రాణి గ్యాంగ్ పులే రాణ భూములు కుంభకోణం జరిగిందన్నారు. తాజాగా రాష్ట్రంలో డిడిఆర్ బాండ్లు కొనుగోలులో 1800 కోట్లు అవినీతి జరిగిందన్నారు. తాజాగా తణుకు మున్సిపాలిటీ పరిధిలో 50 ఎకరాల భూమి కొనుగోలు సంబందించి టిడిఆర్ బాండ్లు కొనుగోలు కుంభకోణం వెలుగు చూసిందన్నారు. మన మంచితనాన్ని చేతగాని తనంగా తీసుకోకుండా అవినీతికి పాల్పడిన ప్రతి ఒక్కరిపైన చట్టపరమైన చర్యలు తీసుకుని శిక్షించాలన్నారు. అసెంబీల్లో ప్రతిపక్ష హోదా కూడా లేని వైసిపి నాయకులు జగన్‌గాని వారి తాతలు దివచ్చిన రానున్న 15 ఏళ్లలో తెలుగుదేశం పార్టీ అధికారాన్ని అడ్డుకోలేరని గద్దే అన్నారు.

# అనధికార ఎరువులను పట్టుకున్న వ్యవసాయ అధికారి



పాచిపెంట, జూలై 2 ప్రభాతవార్త

అనధికారికంగా ఒడిసా రాష్ట్రానికి అక్రమంగా సరిహద్దు గ్రామాలకు తరలిస్తున్న సుమారుగా 11 వేల రూపాయల విలువ గల 28 బస్తాల ఎరువులను పట్టుకుని సీజ్ చేసినట్లుగా వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు తెలిపారు. 15 బస్తాలు ఎరువులు మన గ్రోమోర్ సాలూరు నుంచి తీసుకెళుతుండగా 13 బస్తాలు ఎరువులు మన గ్రోమోర్ సాలూరు నుంచి తీసుకెళుతుండగా, 14 బస్తాలు ఎరువులు పాచిపెంట మండలంలోని ఆత్మకు శ్రీనివాసరావు అనే వ్యక్తి నుంచి తీసుకెళుతున్నట్లు సమాచారం రావడంతో ఈ బస్తాలను రోడ్డవలస గ్రామం సరహద్దుల్లో వ్యవసాయ అధికారి సిబ్బంది మాటు వేసి పట్టుకున్నారు. వీటని పొట్టంగి మండలానికి చెందిన కుందిలి, పేటూరు గ్రామాలకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. వీరి వద్ద ఎలాంటి బిల్లులు లేని కారణంగా వాటిని పంచనామా చేసి పనుకువలస రైతు భరోసా కేంద్రంలో భద్రపరిచినట్లు తెలిపారు. ఈ విషయాన్ని పాచిపెంట మండల వర్తకుడు ఆత్మకూరు శ్రీనివాసరావు ప్రశ్నించగా అది నిజమేనని వారికి వ్యవసాయ నిమిత్తం డబ్బు పెట్టుబడి పెడతానని ఇకమీదట కేవలం డబ్బు మాత్రమే ఇస్తానని వ్యవసాయ ఎరువులు పురుగు మందులు ఇవ్వనని తెలియజేశారు. మన గ్రోమోర్ సాలూరు నుంచి ఒడిసా గ్రామాలకు తరలి వెళుతున్న కారణంగా మన గ్రోమోర్ సెంటర్లో ఎరువులను వ్యవసాయ అధికారి, సహయ వ్యవసయ సంచాలకులు నిలుపుదల చేశారు. ఈ విషయమై చట్టప్రకారం తీవ్ర చర్యలు తీసుకోబడతాయని లైసెన్స్‌లు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎ.లు మోహన్ కృష్ణ, వినోద్, కిరణ్ పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి పింఛన్ అందజేస్తున్న ఎంపిడిఒ

పాచిపెంట, జూలై 2 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన పాచిపెంట గ్రామానికి చెందిన సచివాలయం 1 పరిధిలోగల వృద్దులు విశాఖపట్నం జిల్లా అనిల్‌కొండ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఆయనకు మానవతా దృక్పదంతో పాచిపెంట మండల పరిషత్ కార్యాలయంలో పని చేస్తున్న ఎంపిపి డేవిడ్ శ్రీనివాస్ పించన్ డబ్బులు పట్టుకుని ఆసుపత్రిలో అందజేశారు. మానవత దృక్పధంతో ఎన్టీఆర్ భరోసా పింఛణ్ ప్రబుత్వం పెంచిన డబ్బులతో కలిసి ఏడు వేల రూపాయలు అందజేశారు.

# రైల్వే పట్టాలపై గుర్తు తెలియని మృతదేహం



చీపురుపల్లి, జూలై 2 ప్రభాతవార్త :

చీపురుపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తు తెలియని మృతదేహాన్ని మంగళవారం నాడు రైల్వేపోలీసులు సిబ్బంది కనుగొన్నారు. రైల్వే హెచ్‌సి చంద్రశేఖరరావు కథనం మేరకు సుమారు (35) యువకునిగా కనుగొన్నారు. మృతుని ఒంటిపైన నీలంరంగు ప్యాంట్‌తో పాటు తెలుపు రంగు గడుల ఫుల్ హ్యాండ్ షర్ట్, నలుపు రంగు డ్రాయర్ తెలుపు రంగు కలిగి ఉన్నారన్నారు. మృతుని ఒంటిపైన తలకు రెండు చేతులపైన నుడముపైన కాలు మనములుపైన గాఆలతో పాటు మృతుని నోటి నుంచి ముక్కు నుంచి రక్తస్రావం జరుగుతుందని రైల్వే పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోఎదు చేసి పోస్టుమార్టం నిమిత్తం చీపురుపల్లి ఆసుపత్రికి తరలించారు.

# గుర్లలో ముమ్మరంగా వాహన తనిఖీలు



గుర్ల, జూలై 2 ప్రభాతవార్త

విజయనగరం, పాలకొండ ప్రధాన రహదారిపై స్థానిక పోలీస్ కార్యాలయం ఎదుట ఎస్.ఐ బాస్కరరావు మంగళవారం ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. వాహన బోదకులు వద్ద రికార్డులు పరిశీలించారు. హెల్మెట్ వాడని వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని చెబుతూనే ఎటువంటి రికార్డులు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పని సరి హెచ్చరించారు. ముఖ్యమంగా మైనర్ డ్రైవింగ్ ప్రోత్సహించరాదని తల్లిదండ్రులకు సూచించారు.

# రెండు బైకులు ఢీ ఇద్దరు మృతి



బొండపల్లి, జూలై 2 ప్రభాతవార్త

మండలంలోని నెలివాడ -అంబటివలస గ్రామాల మధ్య మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా మరోక ఇద్దరికి తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానిక ఎస్.ఐ లక్ష్మణరావు అందించిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. విజయనగరం నుంచి సాలూరు బైకుపై వెళుతున్న ఆర్.హలాం (25) ఎదురుగా వస్తున్న బైకుని ఢీ కొనడటంతో గజపతినగరం వైపు నుంచి విజయనగరం వెళుతున్న గంట్యాడ నర్సింహమూర్తి (40) అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు నర్సింహమూర్తి అయ్యన్నపేట గ్రామానికి చెందిన వ్యక్తి వీరితో పాటు మృతుడు నర్సింహమూర్తి తల్లికి గాయాలైనట్లు తెఇపారు. గాయాలకు గురైన వారిని విజయనగరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఈ నెల 2 నుంచి గ్రామ సభలు ఎంపిడిఒ

లక్కవరపుకోట, జూలై 2 ప్రభాతవార్త :

ఈ నెల 2 తేదీ నుంచి ప్రతి పంచాయతీ పరిధిలోని సచివాలయాల వద్ద గ్రామ సభలు నిర్వహిస్తున్నామని ఎంపిడిఒ యాషేష్ తెలిపారు. అందుకు సంబందించి షెడ్యూల్‌ను ఎంపిడిఒ విడుదల చేశారు. 2 తేదీన ఆయా గ్రామ సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించినట్లు ఎంపిడిఒ తెలిపారు. ఈ నెల 6వ తేదీ వరకు ఈ గ్రామ సభలు ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు బాగస్వామ్యంతో నినర్వహించిన గ్రామాలలో ఉన్న సమస్యలపై చర్చించడం జరుగుతంఉదని ఎంపిడిఒ తెలిపారు. ఈ కార క్రమంలో ఇవోపిఆర్‌డి జ్ఞానేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రజల సంతోషమే లక్ష్యం...!. : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, జులై 2 ప్రభాతవార్త ప్రతినిధి



ప్రజల ముఖాల్లో చిరునవ్వు, వారి జీవితాల్లో సంతోషాన్ని చూడడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి లక్ష్యమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు ఎంతగానో పరితపిస్తు న్నారని ఆయనన్నారు. మంగళవారం గంట్యాడ మండలంలోని గొట్టిపాటి బుచ్చి అప్పారావు తాటిపూడి రిజర్వాయర్ నుంచి ఆయన సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాటిపూటి రిజర్వాయర్ శివారు భూములకు కూడా సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎస్.కోట మండలాల్లోని 35 గ్రామాల్లో సుమారు 15,365 ఎకరాలకు సాగునీరు అందించే తాటిపూడి రిజర్వాయర్ ఈ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేస్తుందన్నారు. అయితే, గత ప్రభుత్వం సాగునీటి రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని, కాలువలు పూడికలతో నిండిపోయా యని వ్యాఖ్యానించారు. వచ్చే ఏడాది నాటికి అన్ని కాలువల్లో పూడికలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఎం.ఎన్.ఛానల్ ఇప్పటికే ప్రారంభమయ్యాయని తెలిపారు. విశాఖ తాగునీటి అవసరాలను తీరుస్తున్న ఈ రిజర్వాయర్ అభివృద్ధికి అక్కడి నుంచి రావాల్సిన నిధుల కోసం ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. పూర్తి భద్రతా ప్రమాణాలతో బోటును పునరుద్ధరించి ఈ ప్రాంతాన్ని పర్యాటక పరంగా అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, కలెక్టర్ అంబేద్కర్, విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవలు మెరుగుపర్చాలి...!. : మంత్రి కొండపల్లి ఆదేశం

విజయనగరం, జులై 2 ప్రభాతవార్త ప్రతినిధి



జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా ఉన్న సర్వ జన ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు సమకూరుస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన ఎమ్మెల్యేలు కోళ్ళ లలిత కుమారి, అదితి గజపతి రాజు, కలెక్టర్ అంబేద్కర్‌తో కలిసి జిల్లా కేంద్ర ఆస్పత్రిలో వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రిలో సమస్యలను పరిష్కరించే విషయమై మరోసారి సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆస్పత్రిలో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపర్చాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలో రోగులకు అవసరమయ్యే రక్తం కొరత ఉందని వైద్యులు చెప్పిన దానిపై మంత్రి కొండపల్లి స్పందిస్తూ రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు త్వరలోనే ఏర్పాట్లు చేస్తామని, తద్వారా రక్త నిల్వల కొరత తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఆస్పత్రిలో మరుగుదొడ్లను ఏర్పాటు చెయ్యాలని ఆయన మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. వచ్చే సమావేశం నాటికి ఆస్పత్రిలో ఏ యే అవసరాలు తీర్చాల్సి ఉందో అందుకు సంబంధించి ప్రతిపాదనలు అందచేయాలని ఆయన సూచించారు.

# అశోక్‌ను కలిసిన అయ్యన్న...!.




విజయనగరం, జులై 2 ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్య న్న పాత్రుడు కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజును మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కొద్దిసేపు ఇరువురూ తాజా రాజకీయ పరిణామాలపై ముచ్చటించారు. విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కారుణ్య నియామక పత్రం అందచేసిన జెడ్పీ ఛైర్మన్...!.

విజయనగరం, జులై 2 ప్రభాతవార్త ప్రతినిధి



ఉమ్మడి విజయనగరం జిల్లా పరిధిలోని తోటపల్లి జెడ్పీ హైస్కూల్‌లో రికార్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ఆకస్మికంగా మృతి చెందిన డి.రాఘవేంద్రరావు కుమారుడు సూర్య ప్రభాకర రావుకి కార్యాలయపు సహాయకుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు కారుణ్య నియామక పత్రాన్ని సూర్య ప్రభాకరరావుకి జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) మంగళవారం అందచేశారు. సూర్య ప్రభాకరరావును గరుగుబిల్లి ఎమ్పీడీవో కార్యాలయంలో నియమించారు. దీనిపై సూర్య ప్రభాకరరావు జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలియచేశారు.

# పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌గా శ్యాంప్రసాద్

పార్వతీపురం, జూలై 2 ప్రభాతవార్త :



రాష్ట్రంలో పలువురు కలెక్టర్లు బదిలీల్లో భాగంగా పార్వతీపురం జిల్లా కలెక్టర్‌గా ఎ.శ్యామ్‌ప్రసాద్ నిమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శా య్ంప్రసాద్ పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడిన తరువాత రెండువ కలెక్టర్‌గా రావడం విశేషం. పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడిన తరువాత మొదటిసారి కలెక్టర్గఆ నిమితులైన నిశాంత్‌కుమార్ తన రెండేళ్ల పదవీ బాద్యతలను విజయవంతంగా నిర్వహించారు. తన హయాంలోనే రాష్ట్రంలో పది ఫలతాలలో వరుసుగా రెండుసార్లు రాష్ట్రస్థాయి ప్రథమ స్థానం రావడం గమనార్హం. అలాగే మరికొన్ని శాఖలో కూడా జాతీయ స్థాయి పురోగది సాధించి తన పాలనకు ప్రత్యేకతను చాటుకున్నారు. ముఖ్యంగా దిగుస్థాయి అధికారులతో సమన్వయంతో పని చేస్తూ ఎక్కడ లోటుపాట్లు తలెత్తకుండా ప్రశాంతంగా విధులు నిర్వహించే విధంగా ముందుకెళ్ళడంతో ఫల ప్రదం అయ్యారు. మరింత ముఖ్యంగా ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో జిల్లా ఎన్నికల అధికారిగా తన వంతు బాద్యతలను నిష్పక్షపాతంగా చేస్తూ ప్రశాంత ఎన్నికలకు దోహదపడ్డారనడంలో సందేహం లేదు.

## ఇంటింటి మంచినీటి కొళాయిలను ప్రారంభించిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, జూలై 2ప్రభాతవార్త

మండలంలోని మెంటాడ పంచాయతీ పరిధిలో గొల్లపేటలో రూ.34.10లక్షల వ్యయంతో నిర్మించిన ఇంటింటి మంచినీటి కొళాయిలను మంగళవారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 6నెలల్లో నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీలోని గ్రామాలన్నింటికి తాగునీరు అందించాలన్నదే తన లక్ష్యమన్నారు. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి పరిశ్రమల అభివృద్ధికి మనం సహకరిద్దామని అలాగే ఈ ఐదేళ్లలో అర్హత కలిగిన ప్రతీ నిరుద్యోగికి ఉపాధి కల్పించేలా తాను తగిన కృషి చేస్తానన్నారు. ప్రతీ కార్యక్రమంలో మీరు భాగస్వామ్యమై నాకు సహకరించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నారని అందులో భాగంగా మంగళవారం ఒక్కరోజులో రాష్ట్రంలో సుమారు 85లక్షల మందికి పెన్షన్లు అందజేశారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలా పథకాల మంజూరులో పక్షపాతం ఉండకుండా అర్హులైన ప్రతీఒక్కరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు పెన్షన్ అందజేశారని నిరుపేదల సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మనందరం కలిసికట్టుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని రాష్ట్రంలోని 175నియోజకవర్గాల్లో ఎచ్చెర్ల నియోజకవర్గాన్ని నెం:1గా తీర్చిదిద్దుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా, బీజేపీ సీనియర్ నాయకులు పిషిణి జగన్నాథంనాయుడు, డీజీఎం ఆనందరావు, రౌతు శ్రీనివాసరావు, లంక ప్రభాకరరావు, గొర్లె లక్ష్మణరావు, మండపాక కనకారావు, జీరు గురునాథ్‌రెడ్డి, సీరపు పైడియ్యరెడ్డి, సర్పంచ్ బాకి లక్ష్మీ, ఎంపిటీసీ సీరపు నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జామి లక్ష్మీనారాయణకు ఘన సత్కారం

వీరఘట్టం, జూలై 2 ప్రభాతవార్త



ఆధ్యాత్మిక సంఘ సంస్కర్త, ప్రజాసేవకులు, సీనియర్ నాయకులు, టీడీపీ వీరఘట్టం పట్టణశాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణను వీరఘట్టం పట్టణంలోని కురాకులవీధిలో సోమవారం ఆయనను ప్రజలు అత్యంత ఘనంగా సత్కరించారు. ప్రజలలో దైవత్వాన్ని నింపడమే కాకుండా ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ, టీడీపీ పార్టీని ఎంతో అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించినందుకు గాను ఎంతో కృషి చేసిన లక్ష్మీనారాయణను కూరాకులవీధి ప్రజలు దుశ్శాలువతో సత్కరించి, మెమెంటోను అందజేశారు. అంతకు ముందు పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ఎంతో ఉత్సాహంగా పెన్షన్లును పంపిణీ చేశారు.

## వ్యవసాయంలో 'నిశ్శబ్ద విప్లవం'

టెక్కలి, జూలై 2 ప్రభాతవార్త

వ్యవసాయంలో నిశ్శబ్ద విప్లవం చోటు చేసుకుంది. సంప్రదాయ వ్యవసాయంలోని సంక్లిష్టతలకు ఇది స్వస్తి పలికేలా చేసింది. ఆధునిక వ్యవసాయ పద్ధతుల వైపు వెళ్లేలా చేసింది. దీంతో రైతులు అధిక దిగుబడులు సాధించారు. అధిక లాభాలను చవి చూశారు. ఇదంతా రాశిమిత్ర సహకారంతో సాధ్యమైంది. ఇప్పుడు రాశిమిత్రతో అడుగులు వేసేందుకు రైతులు ముందుకు వస్తున్నారు. రాశిమిత్ర అర్ధ శతాబ్దపు వారసత్వం, విశిష్ట భారతీయ వ్యవసాయ సంస్థ రాశి సీడ్స్ చొరవ అధిక నాణ్యత గల హైబ్రిడ్ విత్తనాలను ఉత్పత్తి చేయడంలో ప్రత్యేకత కలిగి ఉంది. రాశిమిత్ర రైతులతో విజ్ఞానాన్ని పంచుకోవడం ద్వారా వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది.

## వేగన్ లెదర్ డిజైన్‌తో రియల్‌మీ సీ63 పరిచయం

గార, జూలై 2 ప్రభాతవార్త

రియల్‌మీ అనేది భారత యువతలో అత్యధిక పేరు గాంచిన బ్రాండ్ ఇది. రీరోజు రియల్‌మీ సి63 మొక్క లాంచ్‌ని ప్రకటించింది. ఇది వారి ఛాంపియన్ సిరీస్ యొక్క ఒక అత్యాధునిక బ్రాండ్, రియల్‌మీ సి 63 అనేది ఒక తక్కువ ధరకి లభించే స్మార్ట్‌ఫోన్. ఇది ఈ విభాగంలో వేగన్ లెదర్ డిజైన్‌తో వస్తుంది మరియు అది స్టైల్‌ని మరియు మన్నికను అందిస్తుంది. రియల్‌మీ సి 63 45 డబ్ల్యు వేగవంతమైన ఛార్జింగ్‌తో వస్తుంది. అది వేగవంతమైన పవర్ అప్‌లను మరియు తక్కువ డౌన్‌ని అందిస్తుంది. ఇది ధృడమైన 5000 ఎంఎహెచ్ బ్యాటరీని మరియు రోజంతా ఎక్కువ కాలం వాడేవారికి వాడటం ఎక్కువ కాలం మన్నికని అందిస్తుంది. రియల్‌మీ సి 63 ఫ్లాగ్‌షిప్ స్థాయి అనుభవంతో పాటు ఆధునిక ఫీచర్‌లను అనగా ఎయిర్ గెస్చర్స్, రెయిన్ వాటర్ స్మార్ట్ టచ్‌ని మరియు అత్యంత ప్రశంసలు పొందిన మినీ క్యాప్సూల్ 2.0ని అందిస్తుంది.

## వర్షాకాలంలో శిశువు చర్మాన్ని కాపాడుకోవాలి

అరసవిల్లి, జూలై 2 ప్రభాతవార్త

వర్షాకాలంలో వేడి నుంచి చాలా అవసరమైన విరామం పొందినప్పటికీ, ఇది మీ బిడ్డకు సవాలుగా మారుతుంది. పెరిగిన తేమ, తడిదనం మీ చిన్నపిల్లల రోగ నిరోధక శక్తిని తగ్గించడమే కాకుండా దద్దుర్లు, చర్మం ఎరుపెక్కడం, ఇన్ఫెక్షన్లు వంటి వివిధ చర్మ సమస్యలను కూడా కలిగిస్తాయి. డాక్టర్ శిల్పావోరా, చీఫ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మారికో లిమిటెడ్ మాట్లాడుతూ శిశువు చర్మం చాలా సున్నితంగా పెద్ద వారి కంటే 30 శాతం సన్నగా ఉంటుంది. తక్కువ లిపిడ్లతో, పెళుసుగా, పొడిగా ఉండేలా చేస్తుంది. దానితో వారి చర్మాన్ని మరింత జాగ్రత్తగా పోషించడం చాలా అవసరం. వర్జిన్ కొబ్బరినూనె మీ శిశువు మృదువైన చర్మానికి సున్నితంగా ఉంటుంది. వర్జిన్ కొబ్బరినూనెతో సుసంపన్నమైన పారాచూట్ అడ్వాన్స్‌డ్ బేబీ మీ నవజాత శిశువు మాయిశ్చరైజింగ్ అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన బేబీ కేర్ ఉత్పత్తుల యొక్క సంపూర్ణ శ్రేణిని అందిస్తుందని అన్నారు.

## విజయనగరం ఆసుపత్రికి వెళ్లి పింఛన్ ఇచ్చిన సచివాలయ ఉద్యోగి

వీరఘట్టం, జూలై 2 ప్రభాతవార్త



విజయనగరంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగికి వీరఘట్టం 1వ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ సింహాచలం మంగళవారం పెన్షన్ అందించి తన సేవా నిరతిని నిరూపించుకున్నారు. ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకుని విజయనగరంలోని వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఉన్న వీరఘట్టంకు చెందిన కోట దుర్గారావుకు పెన్షన్ అందజేశారు. వాలంటీర్లే కాదు తాము కూడా సేవ చేయగలమని నిరూపించాడు సింహాచలం. ఈయన్ని పలువురు అభినందించారు.


## సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

### జనసేన నాయకులు బాల మురళి



ఆముదాలవలస, జూలై 2 ప్రభాతవార్త

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మండల జనసేన పాయకులు వీరగొట్టపు బాలమురళి అన్నారు. మంగళవారం ఇంటింటికి వెళ్లి కూటమి నాయకులతో కలిసి రెండవ రోజు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలమురళి మాట్లాడుతూ కూటమి నాయకులు రూపొందించిన ఉమ్మడి మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పింఛన్లు మొత్తాలను పెంచి అనుకున్న విధంగా జూలై 1న లబ్ధిదారులకు అందించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. సంక్షేమ పథకాలను అందించడానికి అర్హులైన వారిని త్వరలోనే గుర్తించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



**జలుమూరు మండలంలోని అల్లాడ గ్రామానికి చెందిన సింహాద్రి ఫణీంద్ర ఎస్‌బిఐ క్లర్క్‌గా ఎంపికయ్యారు. అతను గ్రామీణ ప్రాంతంలో తిమడాం గీతాంజలి పాఠశాలలో విద్యనభ్యసించారు. అతనికి విద్యా సంస్థ ప్రిన్సిపాల్ వెలమల రామచంద్రరావు అభినందించారు.**

**ప్రభాతవార్త-జలుమూరు**

## నేడు అధికారులతో ఎమ్మెల్యే జయకృష్ణ సమీక్ష

వీరఘట్టం, జూలై 2 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 3వ తేదీ ఉదయం 10.30 గంటలకు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎం.వి.బాల సుబ్రహ్మణ్యం మంగళవారం విలేకరులతో తెలిపారు. మండలంలోని అధికారులంతా పూర్తి సమాచారంతో ఈ సమీక్ష సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

## పదో తరగతి విద్యార్థులకు ప్రోత్సాహకాలు

ఇచ్ఛాపురం, జూలై 2 ప్రభాతవార్త

కాళీమాత సేవా సమితి ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు సూరు గంగరాజు మరియు సోదరులు వారి తల్లి సూరు లేఖమ్మ 5వ వర్ధంతి సందర్భంగా కేశుపురం గ్రామ పంచాయతీలో ఉన్న కేశుపురం గ్రామ పంచాయతీలో ఉన్న కేశుపురం, సన్యాసిపుట్టుగ, నీలాపుపుట్టుగ గ్రామాల్లో 2024 సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన గ్రామానికి మొదటి ముగ్గురు చొప్పున మొత్తం 10 మంది విద్యార్థులకు సన్మానం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు శాలువతో సత్కరించి, విద్యార్థులకు మెమెంటోతో పాటుగా వెయ్యి రూపాయలు చొప్పున నగదు బహుమానంగా ఇచ్చి సత్కరించారు. అలాగే విద్యార్థులకు ఉన్నత చదువులకు అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, పురుషోత్తం, కామేశ్వరరావు, నరేంద్ర, భీమరాజు, చిరంజీవి, కామరాజు, లోకనాథం, కూర్మారావు, హేమసుందర్, తదితరులు పాల్గొన్నారు.

## పాలపోలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రవికుమార్



ఆముదాలవలస, జూలై 2 ప్రభాతవార్త

ఆముదాలవలస గ్రామదేవత పాలపోలమ్మ తల్లి అమ్మవారిని ఎమ్మెల్యే కూన రవికుమార్ కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. ఎమ్మెల్యే నామినేషన్ వేసిన అనంతరం అమ్మవారికి ఎమ్మెల్యేగా విజయం సాధించిన మరుక్షణమే మొక్కులు చెల్లించుకుంటామని మొక్కుకోవడంతో ఎమ్మెల్యేగా విజయం సాధించిన రవికుమార్ గ్రామదేవతకు మొక్కులు చెల్లించుకున్నారు. ఆముదాలవలస తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి అమ్మవారి దేవాలయం వరకు సతీసమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి ఘటాలతో వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సహజ కుంకుమార్చన, అమ్మవారికి వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే రవికుమార్‌ను మర్యాదపూర్వకంగా ఆలయంలోకి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండపంలో ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో నేను విజయం సాధించానని అమ్మవారు ఆలయ అభివృద్ధికి అన్ని వేళలా కృషి చేస్తానని తెలిపారు. ఆలయ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధికి అందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీమణి ప్రమీలతో పాటు కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అలాగే మొదలవలస రమేష్, కూన బానోజీరావు, జీడి ప్రసాద్, వైశ్యరాజు రాజేంద్ర, శివ, కూన అప్పలనాయుడు, సీపాన రాంబాబు, సనపల ఢిల్లీశ్వరరావు, గొందు రవి, రమణమూర్తి, అన్నెపు భాస్కరరావు, టీడీపీ కార్యకర్తలు, కూన అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలి

కోటబొమ్మాళి, జూలై 2 ప్రభాతవార్త

ఖరీఫ్ పనులు ప్రారంభం కావడంతో రైతులకు కొంత తోడ్పాటునిచ్చే రైతు భరోసా డబ్బులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, దీనిపై రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు రైతులు కోరుతున్నారు. ఈ సమయంలో రైతు భరోసా డబ్బులు విడుదల చేస్తే రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఈ డబ్బుల కోసం రైతులు ఎదురు చూస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

## మండల పరిషత్ ఈఓపిఆర్‌డి కృష్ణారావు సేవలు భేష్

కొత్తూరు, జూలై 1 ప్రభాతవార్త



కొత్తూరు మండల పరిషత్ ఈఓపీఆర్‌డి కొరికాన కృష్ణారావు సేవలు భేష్ అని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈఓపిఆర్‌డి కొరికాన కృష్ణారావు పదవీ విరమణ మహోత్సవాన్ని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.త్రివిక్రమరావు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. పదవీ విరమణ మహోత్సవంలో ఎంపిపి వైస్ ఎంపీపీ ఎస్.సావిత్రి, ఎల్.తులసీ వరప్రసాదరావులతో పాటు పలువురు సర్పంచ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ వైస్ ఎంపీపీ, ఎంపీడీఓ ఎస్.సావిత్రి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు, పి.త్రివిక్రమరావులు మాట్లాడుతూ చిత్తశుద్ధితో పని చేసిన అధికారిని కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. అయినా ఉద్యోగ నిర్వహణలో పదవీ విరమణ సాధారణమని తెలుపుతూ విశ్రాంత జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని వారంతా ఆకాంక్షించారు. ఈఓపిఆర్‌డి కొరికాన కృష్ణారావు సేవలు ఎన్నటికి మరువరానివని కొనియాడారు. విధి నిర్వహణలో అన్ని రకాలుగా సహాయసహకారాలు అందించే వారని పలువురు సర్పంచ్‌లు మండల పరిషత్ సిబ్బంది అన్నారు. అనంతరం ఆయన సేవలకు గుర్తుగా పుష్ప గుచ్ఛం అందించి దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్, సర్పంచ్ నాగళ్ల అప్పన్న, సర్పంచ్ ప్రతినిధులు కొప్పల రామకృష్ణ, ఎద్దు సంతోష్‌లతో పాటు బి.వి.వి.ప్రసాదరావు, భవానీ శ్రీను బాబూరావు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాం ప్రభుత్వ ఐటిఐలో మెగా అప్రెంటీస్ మేళా

రాజాం, జూలై 2 ప్రభాతవార్త




రాజాం ప్రభుత్వ ఐటిఐలో జూలై 5న మేధో సర్వో హైదరాబాద్ వారిచే మెగా అప్రెంటీస్ మేళా నిర్వహిస్తున్నట్లు స్థానిక ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ బండారు భాస్కరరావు తెలిపారు. ఈ అప్రెంటీస్ మేళాకు హాజరయ్యే పురుష అభ్యర్థులు 25 సంవత్సరాలు లోపు వయసు కలిగి, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, వెల్డర్, ఎలక్ట్రానిక్ మెకానికల్ ట్రేడ్‌లో ఉత్తీర్ణులతో పాటు పదవ తరగతిలో 58 శాతం మార్కులు వచ్చి ఉండాలని తెలిపారు. ఎంపికైన వారికి అప్రెంటీస్ కాలంలో నెలకు 14,215 స్టైఫండ్ ఇవ్వబడుతుందని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ ఒరిజినల్ ధృవపత్రాలతో పాటు ఒక జత జిరాక్స్ కాపీలు, ఫోటోలతో హాజరు కావాలని తెలిపారు. పూర్తి వివరాలకు 8304938446, 9000096048 నెంబర్లుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

## సకాలంలో రైతులకు సాగునీరు అందించాలి

ఆముదాలవలస, జూలై 2 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న సందర్భంగా సాగునీరు నారాయణపురం ఆనకట్ట ద్వారా అందించాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. 2015లో జైకా నిధులు నారాయణపురం ఆధునీకరణ పనులకు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ నిధుల ద్వారా ఇప్పటి వరకు ఎంత పనులు జరిగాయో ఎగువ దిగువ కాలువల గట్ల ద్వారా తిరిగి పరిశీలించారు. రైతులకు సకాలంలో సాగునీరు అందించకుంటే అధికారులపై చర్యలు తప్పవని ఆదేశించారు. సకాలంలో సాగునీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కార్యక్రమంలో సనపల ఢిల్లీశ్వరరావు, తమ్మినేని అమర్నాథ్, కోరుకొండ రమణమూర్తి, ఏఈ కొత్తకోట రాంబాబు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

కంచిలి, జూలై 2 ప్రభాతవార్త



విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేసిన పుస్తకాలు, బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు అన్ని ఉచితంగా అందజేస్తున్నారని, అలాగే విద్యార్థులు కూడా కృతజ్ఞత భావంగా ప్రభుత్వం పేరు నిలబెట్టాలని, అన్ని రంగాల్లో ముందుండి రాష్ట్రానికి మంచిపేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు తమరాల శోభన్‌బాబు, కురయ్య, జగదీష్ పట్నాయక్, మద్దిల కేశవరావు, పైల పురుషోత్తంరెడ్డి, మురళీమోహన్ పట్నాయక్, రమేష్ మహంతి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## కౌలు రైతులు సీసీఆర్‌సి కార్డు కోసం ధరఖాస్తు చేసుకోవాలి : ఏడీఏ ఎల్.వి మధుబాబు

మెళియాపుట్టి, జూలై 2 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలం గొప్పిలి మరియు గోకర్ణపురం గ్రామాలలో రైతు సేవ కేంద్రంలో రైతులకు కౌలు రైతుల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్.వి.మధుబాబు హాజరయ్యారు. పలాస వ్యవసాయ సమాయ సంచాలకులు ఎల్.వి.మధుబాబు మాట్లాడుతూ కౌలుదారు కార్డులు తీసుకన్న ప్రతి కౌలుదారుకు ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. కౌలుదారు కార్డు తీసుకున్న రైతులు పంట నమోదు, పంటల బీమా, విత్తనాలు మరియు ఎరువులు తీసుకోవడానికి, ధాన్యం మద్దతు ధరకు విక్రయించుకోవడానికి ప్రకృతి వైపరీత్యాల వలన కలిగే పంట నష్టపరిహారం, అలాగే రుణ సదుపాయం పొందవచ్చునని తెలియజేశారు. కౌలుదారు కార్డు 11 నెలల కాలపరిమితి ఉంటుందన్నారు. కౌలు చేస్తున్న రైతులు రైతు సేవా కేంద్రంలో విఆర్వో లేదా వీఏఏకి ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కౌలు రైతులకి యజమానులు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం రైతులకు ప్రస్తుత పరిస్థితుల్లో కలుపు యాజమాన్యం అలాగే ఎరువుల యాజమాన్యం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దానకర్ణుడు, కెనరా బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్, గోకర్ణపురం, గొప్పిలి సర్పంచ్‌లు రవికుమార్, యోగి, టిడిపి నాయకులు మాలతి, ఢిల్లీరావు, వాసు, విజయ్‌కుమార్, రమేష్, లక్ష్మీనారాయణ, వీఆర్వో నరేష్, సింహాచలం వీఏఏలు పావని, వాసు పాల్గొన్నారు.

## రాజాంలో మూలకు చేరిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్

### -చోద్యం చూస్తున్న వ్యవసాయ అధికారులు

రాజాం, జూలై 2 ప్రభాతవార్త

రాజాం పురపాలక సంఘ పరిధిలో ఉన్న వ్యవసాయ మార్కెట్‌యార్డు సమీపంలో నాలుగు మండలాలకు చెందిన రైతులకు కొన్ని వేల రూపాయలతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నూతనంగా నిర్మించిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్ చుట్టూ పిచ్చి మొక్కలు, ముళ్లపొదలతో నిండి ఉండడంతో పాటు రైతులకు ఉపయోగకరంగా లేకుండా ఒక మూలకు చేరడంతో స్థానిక వ్యవసాయ అధికారుల తీరు అర్థం పడుతుంది. ఈ ల్యాబ్ వలన పురుగుల మందులు, విత్తనాలు, ఎరువుల ఖచ్చితత్వం తెలుసుకోవడం కోసం నిర్మించారు. అయితే ల్యాబ్‌లో ఇంత వరకు ఎటువంటి వాటిని కూడా తనిఖీ చేసేది లేదు. రైతులకు కూడా ఈ ల్యాబ్‌పై అవగాహన కల్పించకపోవడంతో ఏమి తెలియని పరిస్థితుల్లో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. గతంలో ఈ ల్యాబ్ ఉందని రైతులకు తెలియపోవడం వల్ల సంతకవిటి మండలానికి చెందిన కొందరు రైతులు మొక్కజొన్న, పత్తి విత్తనాలు కొనుగోలు విషయంలో మోసపోయారు. కొన్ని వేల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ఇలాంటి పరిస్థితికి రావడానికి ముఖ్య కారణమని వ్యవసాయ అధికారులు ముమ్మాటికీ కారణం అంటూ వ్యవసాయ అధికారులపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఈ ల్యాబ్ విషయంలో వార్తా పత్రికల్లో ప్రచురితమైనది కానీ అధికారులు దీనిపై స్పందన కనిపించలేదు. ఇది ముమ్మాటికీ అధికారుల నిర్లక్ష్యమే కారణం. తక్షణమే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ ల్యాబ్ చుట్టూ పెరిగిపోయిన గడ్డి, పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలు తొలగించి రైతులకు ఉపయోగపడే విధంగా చూడాలని కోరుతున్నారు. ఈ విషయంలో వ్యవసాయ అధికారులపై చర్యలు తీసుకోవల్సిందిగా స్థానికులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## బంద్‌కు విద్యార్థులు, విద్యాసంస్థలు సహకరించాలి

కోటబొమ్మాళి, జూలై 2 ప్రభాతవార్త



నెట్ ప్రశ్నాపత్రాలు లీకేజీని నిరసిస్తూ ఈ నెల నాలుగో తేదీన ఎల్‌కెజీ నుంచి పీజీ వరకు విద్య సంస్థల బంద్‌కు పిలుపునిచ్చామని దీనికి విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని ఎన్‌హెచ్‌ఆర్ఎస్‌జేసీ శ్రీకాకుళం జిల్లా ముఖ్య కార్యదర్శి తంగుడు మణికంత, జిల్లా ప్రెసిడెంట్ ధర్మాన షన్ముఖరావు, జిల్లా కార్యదర్శి జమ్ము చంద్రమౌళిలు కోరారు. ఈ సందర్భంగా మణికంత మాట్లాడుతూ నీట్ యుజిసి నెట్ ప్రశ్నాపత్రాలు లీకేజీని నిరసిస్తూ ఈ నెల నాలుగో తేదీన ఎల్‌కెజి నుంచి పీజీ వరకు విద్యా సంస్థల బంద్ చేపడుతున్నామని ఈ బంద్‌కు విద్యార్థులు, విద్యాసంస్థలు సహకరించి జయప్రదం చేయాలని కోరారు.

## జిల్లా కలెక్టర్‌గా స్వప్నిల్ దినకర్



శ్రీకాకుళం, జూలై 2 ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీకాకుళం జిల్లా నూతన కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌ను ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర వ్యాప్తంగా 12 ఐఎఎస్ అధికారులను బదిలీ చేయగా విజయవాడ మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్న దినకర్‌ను జిల్లా కలెక్టర్‌గా నియమించారు. ఇక్కడ పని చేస్తున్న కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్‌ను ఎక్కడా నియమించలేదు. కలెక్టర్ మనజీర్ జిలాని భార్య తమీమ్ అన్సారియా ఇటీవల శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్‌గా పని చేసి ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వెళ్లారు. అనంతరం కలెక్టర్‌కు కూడా బదిలీ కావడంతో నియమించారు.

## గొంతు కోసిన కసాయి..

### నిండు ప్రాణాన్ని బలి తీసుకున్న వివాహేతర సంబంధం -జేబులో చాకుతో గొంతు కోసిన సైకో -అదే ఆటోలో శవాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలింపు - కన్నీటి పర్యాంతమైన కుమార్తె -విషాదంలో బొడ్డేపల్లి

పొందూరు,జులై 2, ప్రభాతవార్త



మానవత్వం మంటకలిసి పోతున్న తరుణంలో కొంతమంది మాతృమూర్తుల అక్రమ సంబంధాల కారణంగా మహిళా జాతికే మచ్చ తెచ్చి చివరకు నిండు ప్రాణాలను సైతం గాలిలో కలిసి పోయే తరుణం ఏర్పడుతుంది. ఇటువంటి సంఘటనే మంగళవారం చిన్న బొడ్డేపల్లి గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళితే చిన్న బొడ్డేపల్లి గ్రామానికి చెందిన అమలాపురపు రాజేశ్వరి (32). గత కొంతకాలంగా తన కన్నవారి ఇంటివద్ద ఉంటుంది. రాజేశ్వరికి కొన్నేళ్ల క్రితం భర్త చనిపోవడంతో కిరాణా వ్యాపారం చేసుకుంటూ కాలం గడుపుతూ ఉంది. ఇలా గడుపుతున్న సమయంలో కిరాణా సామాన్లు కొనుగోలు చేసేందుకు శ్రీకాకుళం మార్కెట్‌కు వెళ్లి సామాన్లు నిరంతరం ఒకే ఆటోలో తెస్తుండడంతో ఉర్లాం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అమజూరి గోపాల్‌తో ఆమె పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త అక్రమ సంబంధానికి దారి తీసింది. ఇలా కొన్నాళ్లు జరుగు తున్న సమయంలో వీళ్ళ మధ్యన చిన్న చిన్న అనుమానాలు రావడం జరిగింది. మంగళవారం కిరాణా సామాన్లు కొనుగోలు కోసం ఆటోలో పొందూరుకు వస్తుండగా మార్గమధ్యంలో తోలాపి గ్రామం సమీపంలో ఇద్దరు గొడవ పడడంతో తన జోబులో వున్న చిన్న కత్తితో గొంతు కోయడం జరిగింది. రాజేశ్వరి మేడనుండి రక్తం కారుతూ ఆటోలోనే విగతాజీవిగా మారింది. మరణించిన మహిళని అదే ఆటోలో పొందూరు పోలీస్ స్టేషన్‌కు నేరుగా వచ్చి ఆటోలో వున్న శవాన్ని పోలీసులకి చూపించి పోలీస్‌లకు లొంగిపోయాడు. ఈ సంఘటన చూసిన పోలీసులకు సైతం దిగ్భ్రాంతి కలిగించింది. ఈ విషయం పోలీసులు తన కుటుంబానికి తెలియజేయడం జరిగింది. మృతురాలుకు హాసిని అనే 8సంవత్సరాల కుమార్తె వున్నది. తన తల్లి మరణించింది అనే వార్త తెలియడంతో కన్నీరు మున్నీరుగా విలపించింది. ఆ పాపను ఓదార్చడం ఎవరి తరం కావడం లేదు. అభం శుభం తెలియని ఆ పసిపాప జీవితం తల్లి తండ్రి లేని ఒంటరి జీవిగా మారింది. ఆ పాపను చూస్తు కుటింబీకులు గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. విషయం తెలుసుకున్న చిన్నబొడ్డేపల్లి గ్రామస్తులు పొందూరు పోలీస్ స్టేషన్ కు చేరుకోవడంతో గందర గోళం నెలకొంది. గ్రామస్థలను అదుపు చేసేందుకు పోలీస్‌లు నానా కష్టాలు పడ్డారు. ఇటువంటి అక్రమ సంబంధాలవలన సమాజానికి నష్టమే కాకుండా రెండు కుటుంబాలు నిండు జీవితాలు చిన్నభిన్నం అయ్యాయి. తమ పిల్లల జీవితాలను అగమ్య గోచరంలోకి నెట్టేసారు. అనంతరం సిఐ దివాకర్ యాదవ్ పొందూరు ఏఎస్ఐ రామచంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించారు.

# చెస్ చరిత్రలో చారిత్రక ఘట్టం

## ఇంటర్నేషనల్ చెస్ రేటింగ్‌లో భారత్ హవా



**ఢిల్లీ:** భారత్ చెస్ చరిత్రలో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. ఇంటర్నేషనల్ చెస్ ఫెడరేషన్ (ఫిడే) రేటింగ్ జాబితాలో (ర్యాంకింగ్స్) టాప్-14లో ఇద్దరు భారతీయ మహిళలు ఉన్నారు. ద్రోణవల్లి హారిక 2వ స్థానాన్ని తిరిగి కైవసం చేసుకుంది. ఇటీవలె బాలికల జూనియర్ వరల్డ్ టైటిల్‌ను గెలిచిన దివ్య దేశ్‌ముఖ్ 4 స్థానాలు మెరుగుపర్చుకుంది. దీంతో 24వ స్థానం నుండి 20వ స్థానానికి ఎగబాకింది. ఇక పురుషుల విషయానికి వస్తే ఫిడే రేటింగ్ జాబితాలో తొలి సారి ముగ్గురు భారత గ్రాండ్ మాస్టర్‌లు టాప్-10లో నిలిచారు. జూలై నెలకు సంబంధించిన ర్యాంకింగ్స్‌లో ఎరిగైసి అర్జున్ 4వ స్థానంలో, డి గుకేశ్ 7వ స్థానం, ఆర్ ప్రజ్ఞానంద 8వ స్థానంలో నిలిచారు. భారతీయ చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్11వ స్థానంలో నిలిచాడు. అరవింద్ చితంబరం ఏకంగా 18.5ఎలో రేటింగ్ పాయింట్లు మెరుగుపర్చుకుని 44వ స్థానం నుండి 29వ స్థానానికి ఎగబాకాడు. జూలై నెల పురుషుల రేటింగ్ లిస్ట్ టాప్ 100 జాబితాలో ఏకంగా 10 మంది భారతీయులు ఉండటం విశేషం. వీరిలో ఎరిగైసి అర్జున్, డి గుకేశ్, ప్రజ్ఞానంద, విశ్వనాథన్ ఆనంద్, విదిత్ సంతోష్ గుజరాతీ, అరవింద్ చితంబరం, పెంటల హరికృష్ణ, నిహాల్ నరిన్, ఎసనఎల్ నారాయణన్, సద్వాని రౌనక్ ఉన్నారు.

# దంబుల్లా సిక్సర్స్‌పై ఫాల్కన్స్ ఘన విజయం

**ఢిల్లీ:** లంక ప్రీమియర్ లీగ్-2024 ఎడిషన్ తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ క్యాండీ ఫాల్కన్స్ ఘన విజయం సాధించింది. పల్లెకెలె వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్‌లో దంబుల్లా సిక్సర్స్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సిక్సర్స్ మార్క్ ఛాప్‌మన్ 61 బంతుల్లో 91 పరుగులతో నాటౌట్‌గా 8 ఫోర్లు, 4 సిక్సర్లు, చమిందు విక్రమ సింఘే 42 బంతుల్లో 62 నాటౌట్‌గా 4 ఫోర్లు, 3 సిక్సర్లు మెరుపు ఇన్నింగ్స్‌లతో విరుచుకుపడటంతో నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది. వీరిద్దరూ మినహా సిక్సర్స్ ఇన్నింగ్స్‌లో ఎవరూ రాణించ లేదు. గుణతిలక 11 పరుగులు, కుశాల్ పెరీరా 0 పరుగులు, నువనిదు ఫెర్నాండో 4 పరుగులు, తౌహిద్ హ్రిదోయ్ 1 పరుగు చేసి ఔటయ్యారు. ఫాల్కన్స్ బౌలర్లలో షనక 3 వికెట్లు పడగొట్టగా, హస్నైన్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. అనంతరం 180 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఫాల్కన్స్, దినేశ్ చండీమల్ 40 బంతుల్లో 65 పరుగులు, 6 ఫోర్లు, 3 సిక్స్‌లు, ఏంజెలో మాథ్యూస్ 20 బంతుల్లో 37 పరుగులతో నాటౌట్‌గా, 5 ఫోర్లు, ఒక సిక్స్, షనక 15 బంతుల్లో 46 పరుగులతో నాటౌట్‌గా 23 ఫోర్లు, 5సిక్సులతో విజృంభించడంతో 17.2 ఓవర్లలోనే విజయతీరాలకు చేరింది. షనక సిక్సర్స్ బౌలర్లను ఊచకోత కోశాడు. ముస్తాఫిజుర్ వేసిన 16వ ఓవర్‌లో మూడు సిక్సర్లు, బౌండరీ సహా 23 పరుగులు పిండుకున్నాడు. సిక్సర్స్ బౌలర్లలో నువాస్ తుషార, ముస్తాఫీజుర్ రెహ్మాన్, అచల ధనంజయ, చమిందు విక్రమ సింఘే తలో వికెట్ పడగొట్టారు.

# వరల్డ్ కప్-2026 షెడ్యూల్ ఖరారు



**ఢిల్లీ:** ఇటీవలే ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9 ముగిసింది. ఇందులో విశ్వవిజేతగా భారత్ ట్రోఫీని కైవసం చేసుకుంది. తాజాగా ఐసీసీ-2026 వరల్డ్ కప్ షెడ్యూల్‌ను అంతర్జాతీయ క్రికెట్ మండలి ఖరారు చేసింది. దీనికి సబంధించిన ఫార్మాట్‌ను ప్రకటించింది. ఈ వరల్డ్ కప్ టోర్నీకి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఇటీవల జరిగిన వరల్డ్ కప్ తరహాలోనే ఈ టోర్నీ కూడా జరగనుంది. 2026 వరల్డ్ కప్‌లో 20 జట్లుతో టోర్నీ జరుగుతుందని క్రికెట్ కౌన్సిల్ వెల్లడించింది. వచ్చే ఈ ప్రపంచ కప్‌కు మొత్తం 12 జట్లు నేరుగా అర్హత సాధించనున్నాయి. ఆతిథ్య హోదాలో 2, గత టోర్నీలో ప్రదర్శన ఆధారంగా 7 జట్లకు అర్హత లభించనుంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ప్రస్తుత ర్యాంకుల ఆధారంగా మరో 3 జట్లు అర్హత సాధించనున్నాయి. ఆతిథ్య జట్ల హోదాలో ఇప్పటికే భారత్, శ్రీలంక అర్హత సాధించాయి. మెరుగైన ర్యాంకులతో న్యూజిలాండ్, ఐర్లాండ్, పాకిస్థాన్ జట్లు ఈ టోర్నీలో ఆడబోతున్నాయి. ఇక మరో 8 జట్లకు క్వాలిఫైయింగ్ టోర్నీని నిర్వహిస్తారు. ఇక ప్రస్తుత టోర్నీలో మాదిరిగా 20 జట్లును 4 గ్రూపులుగా విభజిస్తారు. ఆ తర్వాత గ్రూప్ దశలో టాప్-2లో నిలిచిన జట్లు సూపర్ 8కు అర్హత సాధిస్తాయి. ఈ సూపర్ 8లో అగ్రస్థానంలో నిలిచిన 2 జట్లు సెమీఫైనల్స్‌లో ఎంట్రీ ఇస్తాయి. సెమీఫనల్‌లో గెలుపొందిన జట్లు ఫైనల్‌లో ఆడతాయని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ పేర్కొంది.

# ప్లేయర్ల రిటెన్షన్ వార్

## నలుగురికే ఛాన్స్ అంటున్న బిసిసిఐ

## 8 మంది కావాలంటోన్న ఫ్రాంచైజీలు

## ఐపిఎల్ 2025 వేలంపై కొనసాగుతున్న ప్రతిష్టంభన



ఆట

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025, సీజన్ 18 కోసం నిర్వహించే మెగా వేలానికి సంబంధించిన కొత్త నిబంధనలపై భారత్ క్రికెట్ బోర్డు (బిసిసిఐ), ఫ్రాంచైజీల మధ్య వార్ నడుస్తోంది. ఈ వేలానికి ముందు ప్రతి ఫ్రాంచైజీ కొంత మంది ఆటగాళ్లను మాత్రమే ఉంచుకోవాలి. మిగిలిన వారందరినీ విడుదల చేయాల్సి ఉంటుంది. ఐపీఎల్ సీజన్ 2025కు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే బిసిసిఐ ప్రారంభించింది. ఈ నేపథ్యంలోఆటగాళ్ల రిటెన్షన్ అంశంపై బోర్డు తీసుకున్న నిర్ణయం వివాదాస్పదమైంది. ఈ మెగా వేలానికి ముందే ఆగటాళ్లను రిటైన్ చేసుకునే అవకాశం ఉంది. ఈ రిటెన్షన్ కోసం కొన్ని షరతులు కూడా విధించారు. ఈ షరతుల ప్రకారం ముగ్గురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకునే వీలుంది. రైట్ టు మ్యాచ్ (ఆర్‌టిఎం) కింద మరో ప్లేయర్‌ను అంటే 4 గురురికి మాత్రమే అవకాశం ఉంటుంది. ఈ లెక్కన ఫ్రాంచైజీలు తమ పాత ఆటగాళ్లలో 4గురు ప్లేయర్లను మాత్రమే అట్టిపెట్టుకునే వీలుంది. అంటే 42 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. ముగ్గురిని రిటైన్ చేసుకుంటే 33 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది. కేవలం ఇద్దరు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే 24 కోట్ల రూపాయలు చెల్లించాలి. అదే ఒక్క ఆటగాడిని రిటైన్ చేసుకుంటే 14 కోట్ల రూపాయలు ఇవాల్సి ఉంటుంది. 4గురు ఆటగాళ్లను రిటైన్ చేస్తే 1వ ఆటగాడు 16 కోట్ల రూపాయలు, 2వ ఆటగాడు 12 కోట్ల రూపాయలు, 3వ ఆటగాడు 8 కోట్ల రూపాయలు, 4వ ఆటగాడు 6 కోట్ల రూపాయల మేరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అంటే దీని ప్రకారం మొత్తం 42 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అదే ముగ్గురు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే మొదటి ప్లేయర్‌కు 15 కోట్ల రూపాయలు, 2వ ప్లేయర్‌కు 11 కోట్ల రూపాయలు, 3వ ప్లేయర్‌కు 7 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉంటుంది. దీని ప్రకారం మొత్తం 33 కోట్ల రూపాయలు ఖర్చు చేయాలి. ఇద్దరు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే మొదటి ప్లేయర్‌కు 14 కోట్ల రూపాయలు, 2వ ప్లేయర్‌కు 10 కోట్ల రూపాయలు ఇవ్వాలి. ఈ ప్రకారం మొత్తం 24 కోట్ల రూపాయలను ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే ఒకే ఆటగాడిని రిటైన్ చేసుకుంటే 4 కోట్ల రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది. ఈ పద్ధతి ద్వారా మొత్తం 4గురు ఆటగ్లాను రిటైన్ చేసుకునేందుకు బిసిసిఐ ఫ్రాంచైజీలకు అనుమతినిచ్చింది. అయితే ఇప్పుడు కొన్ని ఐపీఎల్ ఫ్రాంచైజీలు 8 మంది ఆటగాళ్లను రిటైన్ చేసేందుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇది జట్టు బ్రాండ్ వాల్యూను తగ్గించేలా చేస్తాయని ఫ్రాంచైజీలు వాదిస్తున్నాయి. ఐపీఎల్-2025 కు సంబంధించి నిర్వహించే వేలానికి ర కొన్నిన ఫ్రాంచైజీలు 8 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకోవడానికి అనుమతించాలని క్రికెట్ బోర్డును కోరుతున్నాయి. కొన్ని బలమైన జట్లు 8 మంది ఆటగాళ్లను నిలబెట్టుకోగా, ఇతర జట్లకు ఎంచుకునే అత్యుత్తమ ఆటగాళ్లు లేకపోవడమే దీనికి ప్రధాన కారణంగా ఉంది. ఉదాహరణకు ఐపీఎల్-2024కు సంబంధించి డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కత్తా నైట్ రైడర్స్ 8 మంది ఆటగాళ్లను రిటైన్ చేస్తే, ఫ్లేయింగ్ ఎలెవెన్‌లో కనిపించిన చాలా మంది ప్లేయర్లను రిటైన్ చేయాల్సి ఉంటుంది. మరోవైపు పేలవ ప్రదర్శన కనపర్చిన పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీలు మెగా వేలం ద్వారా కొత్త జట్లను సమకూర్చుకోవాలని యోచిస్తున్నాయి. అయితే కోల్‌కత్త నైట్ రైడర్స్, సన్ రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్ వంటి ఫ్రాంచైజీలు 8 మంది ముఖ్యమైన ఆటగాళ్లను అట్టిపెట్టుకుంటే మెగా వేలంలో స్టార్ ఆగటాళ్లు కనిపించే అవకాశం లేకపోలేదు. అందువల్ల ఫ్రాంచైజీలు మొదట్లో 8 మంది ఆటగాళ్లను ఉంచడానికి వ్యతిరేకించాయి. అయితే ఐపీఎల్ ఫ్రాంచైజీల అభ్యర్థనపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో మెగా వేలానికి ముందే ఆటగాళ్ల రిటెన్షన్‌కు క్రికెట్ బోర్డు కొత్త నిబంధనలు రూపొందించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# టీమిండియా సిరీస్‌కై జట్టును ప్రకటించిన జింబాబ్వే



## టూర్‌కు బయలు దేరిన శుభ్‌మన్ గిల్ టీమ్

**ఢిల్లీ:** స్వదేశంలో భారత్‌తో జరగనున్న 5 మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌కు జింబాబ్వే తన జట్టును ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను ఆ దేశ క్రికెట్ బోర్డు వెల్లడించింది. మరోవైపు ఇప్పటిప భారత్ తన జట్టును ప్రకటించింది. శుభమన్ గిల్ కెప్టెన్సీలోని టీమిండియా జింబాబ్వే టూరుకు బయలు దేరింది. ఇక జింబాబ్వే జట్టుకు సికిందర్ రజా సారథ్యం వహించనున్నారు. యువ బ్యాటర్ అంతుమ్ నఖ్వీకి తొలిసారి సెల్కట్లర్లు జాతీయ జట్టుకు ఎంపిక చేశారు. అయితే నఖ్వీ భారత్‌తో టీ 20 సిరీస్‌కు అందుబాటులో ఉంటాడా లేదా అనేదానిపై ఇంకా క్లారిటీ రాలేదు ఆస్ట్రేలియా పౌరసత్వం కలిగిన నఖ్వీ గత ఏడాది జింబాబ్వేకు మకాం మార్చాడు. ప్రస్తుతం జింబాబ్వే దేశీవాళీ క్రికెట్‌లో ఆడతున్నాడు. ఈ క్రమంలో జింబాబ్వేకు అత్యున్నత స్థాయిలో ప్రాతినిధ్యం వహించాలని నఖ్వీ గట్టిగా నిర్ణయించుకున్నాడు. దీంతో ఆ దేశ పౌరసత్వం కోసం నఖ్వీ దరఖాస్తు చేసుకున్నాడు. అయితే అతడి సిటిజన్‌షిప్‌ను ఇంకా అక్కడి ప్రభుత్వం అంగీకరించ లేదు. ఇదే సమయంలో దేశీవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తుండడంతో జింబాబ్వే సెలక్టరులన అతడిని ఎంపిక చేశారు. ఇక గత కొంతకాలంగా జట్టుకు దూరంగా ఉంటున్న వెస్లీ మాధవెరె, బ్రాండన్ మవుతా సెలక్టర్లు పిలుపునిచ్చారు. ఫైనల్‌గా జింబాబ్వే జట్టులో సికందర్ రజా (కెప్టెన్), ఫరాజ్ అక్రమ్, బ్రియాన్ బెన్నెట్, జోనాథన్ క్యాంప్‌బెల్, టెండై చటారా, ల్యూక్ జోంగ్వే, ఇన్నోసెంట్ కైయా, క్లైవ్ మదాండే, వెస్లీ మాధవెరె, తాడివానాష మారుమణి, వెల్లింగ్‌టన్ మసకద్జా, బ్రాండన్ మవుటా, బ్లెస్సింగ్ ముజరబానీ, ఆస్టుమ్‌డ్ మైకేర్ స్రాబానీ, డి మిల్టన్ శుంబాకు స్థానం కల్పించారు. ఈ సిరీస్ ఈ నెల 6 నుండి ప్రరంభం కానుంది. అన్ని మ్యాచ్‌లు హారారే వేదికగా జరగనున్నాయి.

# అదానీ-హిండెన్‌బర్గ్ వివాదంలో కొత్త మలుపు..

**న్యూఢిల్లీ, జులై 2:** అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్, భారత వ్యాపార సంస్థ అదానీ గ్రూప్‌ల మధ్య వివాదం మంగళవారం మరో కొత్త మలుపు తిరిగింది. భారత కేపిటల్ మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబి నుంచి తమకు షోకాజ్ నోటీసులు అందినట్లు హిండెన్‌బర్గ్ వెల్లడించింది. అదానీ స్టాక్స్‌పై పెట్టుబడుల్లో తాము నిబంధనల్ని ఉల్లంఘించినట్లు అందులో పేర్కొన్నట్లు తెలిపింది. తాజా పరిణామాల్లో భాగంగా కోటక్ బ్యాంకును కూడా ఈ వ్యవహారంలోకి లాగడం విశేషం. సెబి షోకాజ్ నోటీసులను హిండెన్‌బర్గ్ 'అర్థం లేనివి'గా కొట్టిపారేసింది. ఉద్దేశ పూర్వకంగా జారీచేసిందని ఆరోపించింది. భారత్‌లోని శక్తిమంతమైన వ్యాపారవేత్తల లోపాలను ఎత్తిచూపే వారిని బెదిరించే చర్యగా అభివర్ణించింది. అదానీ గ్రూప్ అవకతవకలను బయటపెట్టిన సమయంలోనే తాము ఆయా కంపెనీల స్టాక్స్‌పై షార్ట్ చేసినట్లు స్పష్టంగా వెల్లడించామని పేర్కొంది. అంటే అదానీ షేర్ల పతనాన్ని ముందే అంచనా వేసి వాటిపై ట్రేడ్ చేసినట్లు బహిర్గతం చేశామంది. కోటక్ బ్యాంకు విదేశీగడ్డపై ఓ ఫండ్‌ను ఏర్పాటు చేసినట్లు హిండెన్‌బర్గ్ వెల్లడించింది. దాన్ని ఉపయోగించుకొని ఓ పెట్టుబడి భాగస్వామి ద్వారా అదానీ స్టాక్స్‌ను షార్ట్ చేసినట్లు ఆరోపించింది. దీని వల్ల కోటాక్ బ్యాంకు పెద్దగా లాభాలు మాత్రం ఆర్జించలేక పోయిందని తెలిపింది. ఆ పెట్టుబడి భాగస్వామి ఎవరనేది మాత్రం వెల్లడించలేదు. సెబి అందించిన షోకాజ్ నోటీసుల్లో ఎక్కడా కోటక్ పేరు గానీ, ఆ సంస్థ బోర్డు సభ్యుల ప్రస్తావన గానీ లేదని హిండెన్‌బర్గ్ పేర్కొంది. మరోవైపు సదరు ఇన్వెస్టర్‌తో ఉన్న సంబంధాలతోనే తామూ అదానీ షేర్ల షార్టింగ్ చేశామని, తద్వారా 4.1 మిలియన్ డాలర్ల స్థూల ఆదాయం పొందినట్లు తెలిపింది. అదానీ అమెరికా బాండ్ల షార్ట్ ద్వారా 31వేల డాలర్లు లభించినట్లు వెల్లడించింది. ఖర్చులు, ఇతర వ్యయాలను పరిగణనలోకి తీసుకుంటే తమకు లభించింది ఏమీ లేదని తెలిపింది. పైగా తాము కేవలం ఒకే ఒక్క పెట్టుబడి భాగస్వామితో కలిసి షార్టింగ్ చేశామని తెలిపింది. దీన్ని బట్టి లాభాల కోసం తాము వివిధ సంస్థలతో కలిసి కుమ్మక్కై అదానీ గ్రూప్‌ను లక్ష్యంగా చేసుకున్నామని వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని పేర్కొంది.



# బ్యాంకింగ్ రంగంపై కేంద్రం నిఘా..

**న్యూఢిల్లీ, జులై 2:** బ్యాంకింగ్ రంగంలో సమూల మార్పులకు నరేంద్ర మోడీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మొదటిసారి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సంస్కరణలపై ఫోకస్ పెట్టింది. పలు బ్యాంకుల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటూ రెండు దఫాలుగా ముందుకు సాగింది. అయితే ఇదే రంగంలో త్వరలో మరో బిగ్ అప్‌డేట్ వస్తుందని పరిశ్రమ విశ్లేషకులు భావిస్తున్నారు. రెండోసారి ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. 4 చిన్న బ్యాంకుల విలీనానికి పనులు చకచకా జరిగిపోతున్నట్లు తెలిసింది. ఇందుకోసం బ్యాంకింగ్ రెగ్యులేషన్ సవరణ చట్టంలో మార్పులు చేసేందుకు కూడా కేంద్ర ప్రభుత్వం రెడీ అవుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. పలు నివేదికల ప్రకారం, విలీనం కోసం ప్రభుత్వం ముందు రెండు ప్లాన్స్ ఉన్నట్లు తెలిసింది. మొదటగా యుసిఒ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకు, సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియాలను విలీనం చేయాలని చూస్తోంది. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంకు లేదా ఇండియన్ బ్యాంకుతో వీటిని విలీనం చేయడం



అనేది రెండవ ప్లాన్‌గా సర్కారు భావిస్తున్నట్లు తెలుస్తోంది. గత రెండు, మూడేళ్లుగా పరిశీలిస్తే సదరు 4 బ్యాంకుల పనితీరు గణనీయంగా మెరుగుపడింది. పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకులో ప్రభుత్వానికి 98.25 శాతం వాటా ఉండగా, సెంట్రల్ బ్యాంకులో 93.08 శాతం, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్రలో 86.46 శాతం, యూకో బ్యాంకులో 95.39 శాతం వాటా ఉన్నాయి. 2019లో 10 ప్రభుత్వ రంగ బ్యాంకులను 4 సంస్థలుగా విలీనం చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

# డివైన్ పవర్ ఎనర్జీ లిస్టింగ్ ర్యాలీ

**ముంబై, జులై 2:** దేశీయ స్టాక్ మార్కెట్లో డివైన్ పవర్ ఎనర్జీ ఐపిఒ మంగళవారం ఎంట్రీ ఇచ్చింది. చిన్న కంపెనీ స్టాక్ మార్కెట్లోకి ప్రవేశించిన వెంటనే ఇన్వెస్టర్ల కళ్లు బైర్లుకమ్మే లాభాలను పంచింది. మంగళవారం మార్కెట్లో డివైన్ పవర్ ఎనర్జీ షేర్లు 287 శాతానికిపైగా లాభంతో రూ.155 వద్ద లిస్టయ్యాయి. అయితే వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయంలో ఒక్కో షేరును కేవలం రూ.40 ధరకు విక్రయించిన విషయం విదితమే. ఈ క్రమంలో దేశీయ మార్కెట్ల నుంచి మంగళవారం రూ.22.76 కోట్లను విజయవంతంగా సమీకరించింది. భారీ లాభకరమైన లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు ఇంట్రాడేలో 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరి రూ.162.75 స్థాయికి చేరుకున్నాయి. ఈ క్రమంలో ఐపిఒపై బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లు ఏకంగా తొలి రోజే కంపెనీ ఐపిఒ నుంచి 300శాతం కంటే ఎక్కువ లాభం పొందారు. ఐపిఒలో కంపెనీ షేరుధర రూ.40 కాగా ఇప్పుడు దాని షేర్లు రూ.160 దాటాయి. డివైన్ పవర్ ఎనర్జీ షేర్లు ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ ప్లాట్‌ఫారమ్ లో జాబితా అయ్యాయి. తాజా ఐపిఒ నుంచి విజయవంతంగా సమీకరించిన నిధులను కంపెనీ తన వర్కింగ్ కేపిటల్ అవసరాలతో పాటు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించాలని నిర్ణయించింది. వాస్తవానికి డివైన్ పవర్ ఎనర్జీ కంపెనీ 2001 లో స్థాపించబడింది. తాజా ఐపిఒలో కంపెనీ 56.90 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. తాజా ఐపిఒ కోసం కంపెనీ ప్రైస్ బ్యాండ్ రూ.36-40 గా నిర్ణయించింది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్లు కంపెనీ ఐపిఒలో పాల్గొనేందుకు కనీసం రూ.1.20 లక్షల పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. లాట్ పరిమాణాన్ని 3వేల షేర్లుగా నిర్ణయించింది.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, జులై 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాల్లోముగిసాయి. మార్కెట్లు ముగిసే సమయానికి నిఫ్టీ 18 పాయింట్లు నష్టపోయి 24,123 పాయింట్ల వద్ద నిలిచింది. బిఎస్ఇ సెన్సెక్స్ కూడా 34పాయింట్లు నష్టపోయి 79,441 పాయింట్ల వద్ద నిలిచింది. డెరివేటివ్ మార్కెట్‌లో సుమారు 3.3 లక్షల లాంగ్ కాంట్రాక్ట్‌లు నమోదయ్యాయి. ఎఫ్ఐఐ, ఇతర పెద్ద ఇన్వెస్టర్లు మార్కెట్లు మరింత పెరిగాక గరిష్టాల వద్ద అమ్మకాలకు సిద్ధమవుతారని చెబుతున్నారు. కాబట్టి ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచిస్తున్నారు. సెన్సెక్స్ 30 సూచీలో ఎల్‌అండ్‌టి, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్ ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొ రేషన్, టాటా స్టీల్, ఎన్‌టిపిసి వంటి కంపెనీల షేర్లు లాభాల్లోకి చేరుకున్నాయి. భారతీఎయిర్‌టెల్, కోటాక్‌మహీంద్రాబ్యాంకు, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, టైటాన్ కంపెనీ, నెస్లే ఇండియా, ఐటిసి, హిందుస్థాన్ యూని లీవర్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# వాణిజ్యం

# కృత్రిమ మేధపై ప్రైవేట్ పెట్టుబడిలో పదో స్థానంలో భారత్

**న్యూఢిల్లీ, జులై 2:** ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధస్సు వినియోగం పెరుగుతున్న నేపథ్యం లో ఈ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులు భారీ గా పెరుగుతున్నాయి. ముఖ్యంగా భారత్‌లో ఏఐ వాడకానికి ప్రాముఖ్యత పెరుగుతుంది. దీంతో ప్రభుత్వం కూడా దేశంలో కృత్రిమ మేధస్సుపై ఎక్కువ దృష్టిపెట్టింది. ఇదిలా ఉండగా, ఇటీవల విడుదలైన బాండ్ కేపిటల్ నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ఏఐలో రూ.11వేలకోట్లకు పైగా ప్రైవేట్ పెట్టుబడితో భారతదేశం 10వ స్థానంలో ఉంది. భారత్ ఢిల్లీలో గ్లోబల్‌ఇండియా ఏఐ సమ్మిట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సమయంలో ఈ డేటా వచ్చింది. ఈ జాబితాలో రూ.5.5 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులతో అమెరికా అగ్రస్థానంలో ఉందని నివేదిక వెల్లడించింది. ఆ తర్వాత 8 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో చైనా రెండవ స్థానం, తర్వాత యుకె, జర్మనీ, స్వీడన్, ఫ్రాన్స్, కెనడా, ఇజ్రాయెల్, దక్షిణ కొరియా గరిష్టంగా ఏఐలో ప్రైవేట్ పెట్టుబడులను అందుకున్న జాబితాలో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఏఐపై ఎక్కువ పెట్టుబడి పెడుతున్న దిగ్గజ 17 కంపెనీలు మైక్రోసాఫ్ట్, ఎన్విడియా, ఆపిల్, ఆల్ఫాబెట్, అమెజాన్ వంటివి ఎక్కువగా అమెరికాకు చెందినవిగా ఉన్నాయి. ఈ 17 కంపెనీలలో తొమ్మిది కంపెనీలు టెక్, ఏఐ రంగంలో ఉన్నాయి. నివేదిక ప్రకారం, 2వేల దశకం ప్రారంభంలో స్థాపించబడిన వాటి కంటే కొత్త తరం కంపెనీలు 100 మిలియన్‌ల వినియోగదారులను చాలా వేగంగా చేరుకుంటున్నాయని నివేదిక హైలైట్ చేస్తుంది. ఏఐ పెట్టుబడుల పరంగా అమెరికా ఆధిపత్యం చెలాయిస్తున్నప్పటికీ, దీనికి పోటీగా చైనా, భారత్ కూడా ఎక్కువ పెట్టుబడులను సాధించడానికి ప్రయత్నిస్తున్నాయి.




# హెచ్‌డిఎఫ్‌సి యుపిఐ సేవలు నిలిపివేత..

**ముంబై, జులై 2:** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన కోర్ బ్యాంకింగ్ సిస్టమ్(సిబిఎస్)ను కొత్త ఇంజినీరింగ్ ప్లాట్‌ఫారమ్‌కు మారుస్తున్న నేపథ్యంలో యుపిఐ సేవలను తాత్కాలికంగా కొన్ని గంటల పాటు నిలిపేస్తామని ప్రకటించింది. దాని కోసం జులై 13, 2024 శనివారం ఉదయం 3:00 నుంచి 3:45 వరకు, ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు యుపిఐ సేవలు పనిచేయవని తెలిపింది. బ్యాంకింగ్ పనితీరు, సామర్థ్యం, విశ్వసనీయతను మెరుగుపరిచేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నామని బ్యాంకు ప్రకటనలో చెప్పింది. కస్టమర్లకు మరింత వేగంగా సేవలందించేందుకు ఈ మైగ్రేషన్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపింది. బ్యాంక్ సర్వర్లను యాక్సెస్ చేసేటప్పుడు అధిక ట్రాఫిక్ వాల్యూమ్‌ను నిర్వహించడానికి ఇది తోడ్పడుతుందని స్పష్టం చేసింది. శనివారం బ్యాంకు సెలవు కావడంతో ఈ అప్‌డేషన్ కోసం జులై 13ను ఎంచుకున్నట్లు హెచ్‌డిఎఫ్‌సి పేర్కొంది. యుపిఐ వినియోగదారులు మాత్రం శనివారం బ్యాంకు ప్రకటించిన సమయాన్ని గమనించాలని కోరింది. కస్టమర్లు అంతకు ముందుగానే బ్యాంకింగ్ కార్యకలాపాలను ప్లాన్ చేసుకోవాలని ఖాతాదారులకు సూచించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.